ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కడప
: fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 207 పేజీలు: 10+4 వెల: 6.50

'ఓట్లచోరీ'పై ఇసి ప్రజాభిప్రాయం

ప్రధాని మోడీ, పుతిన్‌కు చైనా అధ్యక్షుని ఆహ్వానం

5లో



## శుభాకాంక్షలు

వినాయక చవితి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ &మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**
పండుగ సందర్భంగా బుధవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. గురువారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 29వ తేదీ శుక్రవారం

# సకాలంలో రైతు రుణాలు

## కౌలు రైతుల పట్ల మానవీయ కోణంలో ఆలోచించాలి

## అవసరం తీరిన తర్వాత అప్పు ఇస్తే ఉపయోగం లేదు..

## ఎస్ఎల్‌బిసి సమావేశంలో సిఎం చంద్రబాబు



మంగళవారం ఎస్ఎల్‌బిసి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే దిశలో బ్యాంకర్లు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వ్యవసాయరుణాల మంజూరు విషయంలో జాప్యంచేయడం మంచిది కాదన్నారు. కౌలు రైతుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించాలన్నారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఇ, ఎస్‌హెచ్‌జి రంగాలకు రుణ వితరణ లక్ష్యాలు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై 232వ సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో 231 ఎస్ఎల్‌బిసిలో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సిఎం ఆరాతీశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రపెన్యూర్ కార్యక్రమం, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చించారు. ఎస్ఎల్‌బిసి సమావేశాలు రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలనితెలిపారు. ఎస్ఎల్‌బిసి సమావేశాలు రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలన్నారు. రివాజు సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు, ఖరీఫ్ తరుణంలో ఇప్పటి వరకు బ్యాంకులు వ్యవసాయ రుణాలు ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాల్సి ఉంది. ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్ పుట్ ఇవ్వాల్సి ఉంది. పెట్టుబడిఅవసరాలకు రైతుకు అవసరమయ్యే బ్యాంకులను ఆశ్రయిస్తారన్నారు. అటువంటి >>2

# వచ్చే యేడాదికల్లా మరో 4 పోర్టులు

## రోడ్డు,రైలు మార్గాలతో అనుసంధానం

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ గేట్‌వే పోర్టుల పనులను వేగంగా పూర్తి చేసి 2026 నాటికి వాటిని వినియోగంలోకి తేవాలని అధికారులకు ప్రభుత్వం లక్ష్య నిర్దేశనం చేసింది. ఇందుకు సంబంధించి సిఎంఒసమగ్ర సమాచారం విడుదల చేసింది.. పోర్టులను అనుసంధానిస్తూ రోడ్డు, రైలు మార్గాల కనెక్టివిటీ ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. పొరుగు రాష్ట్రాలకు కూడా పోర్టు సేవలు విస్తరించేలా ప్రతిపాదనలు రెడీ చేసింది. దీనికోసం తెలంగాణ, ఒడిశాల్లో డ్రైపోర్టులు ఏర్పాటు చేసి, అక్కడి నుంచి పోర్టులను అనుసంధానించే ప్రతిపాదనలను రూపొందించింది. సముద్ర తీరం వెంట ప్రతి 50 కిలోమీటర్లలకు పోర్టు, ఆధారిత పరిశ్రమల ఏర్పాటు ద్వారా మొత్తంగా 20 పోర్టులను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

**రామాయపట్నం పోర్టు**

రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు 69 పూర్తయ్యాయి. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ పోర్టును వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. అయితే, భారీ సైజు నౌకల రాకపోకలకు వీలుగా ప్రస్తుతం ప్రతిపాదించిన డ్రెడ్జింగ్‌ను 16 నుంచి 18.5 మీటర్లకు పెంచాలంటూ నిర్మాణ సంస్థ ప్రతిపాదన చేసింది. ఈ >>2

## మరో రెండు రోజులు వర్షసూచన

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా తీరానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాబోయే 2 రోజుల్లో పశ్చిమవాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో రేపు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 40-60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం >>2



వరల్డ్‌బుక్ రికార్డు నిర్వహకులు అందించిన ధృవీకరణ పత్రం,మట్టి వినాయక ప్రతిమలతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,జిల్లా కలెక్టరు లక్ష్మీశ

# పర్యావరణ 'చవితి' జరుపుకొందాం

## మట్టి గణపతి ప్రతిమలనే పూజించండి

## మండపాలకు ఉచిత కరెంటు, అనుమతులు

## విజయవాడలో 7,730 గణేశ ప్రతిమలతో ప్రపంచ రికార్డు

## రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హెడ్ క్వార్టర్ జిల్లా ఎన్టీఆర్ డిస్ట్రిక్ మరో ప్రపంచ రికార్డును సాధించింది. పర్యావరణహిత గణేష్ చతుర్థిని జరుపుకునేలా ప్రజలను ప్రోత్సహించేందుకు సరికొత్త ప్రపంచరికార్డును సొంతం చేసుకుంది. ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో రెండు ప్రపంచ రికార్డులను సాధించిన ఘనత ఎన్టీఆర్ జిల్లాది. ఈ క్రమంలో శ్రీవినాయక చవితి ఉత్సవాల్లో ఏకో లార్డ్ గణేష్ ప్రతిమలకు ప్రాధాన్యతను కల్పించే దిశలో వరల్డ్ రికార్డును దక్కించుకుంది. అయిదువేల పర్యావరణహిత మట్టి ప్రతిమల తయారీని లక్ష్యంగా నిర్దేశించుకోగా 7,730 ప్రతిమల తయారీతో రికార్డును కైవసం చేసుకుంది. గతంలో మహారాష్ట్రలో 4,464 ఎకో ఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదు కాగా.. మంగళవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నం కొత్త రికార్డును లిఖించినట్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (డబ్ల్యూబీఆర్‌లండన్) భారత దక్షిణాదిజాయింట్‌సెక్రటరీ డా. యు. ఇలి >>2

## ఆత్మనిర్భరత దిశగా ఐఎన్ఎస్

# ఉదయగిరి,హిమగిరి

## రెండు దేశీయ యుద్ధ నౌకలను జాతికి అంకితం చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## ఈ నౌకలతో భద్రతా వ్యవస్థ బలోపేతం

## మన నావికాదళ సామర్థ్యం మరింత పెరిగింది: రాజ్‌నాథ్





మంగళవారం విశాఖపట్నంలో ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరిని జాతికి అంకితం చేస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**విశాఖపట్నం, ఆగస్టు 26 ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్ ఇంకా మిగిలిలేఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సోమవారం ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి జాతికి అంకితం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయుధాలు, టెక్నాలజీతో కూడిన ఈ నౌకలు, సముద్ర కార్యకలాపాల యొక్క పూర్తిస్పెక్ట్రంలో జాతీయ ప్రయోజనాలను పరిరక్షించే ఇంకా తయారు చేయబడ్డాయని చెప్పారు. నావికాదళ సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడతాయి అన్నారు. "ఆత్మనిర్భరత ఇకపై కేవలం నినాదం కాదు అని, అది భూమి వాస్తవికతగా మారుతోంది అని భవిష్యత్ దృక్పథంలో సాయుధ దళాలను బలోపేతం చేస్తామన్నారు. స్వదేశీ ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ కంబాటెంట్‌లను ఒకేసారి ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి అని చెప్పారు. ఈ యుద్ధనౌకలు భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు సముద్ర ప్రయోజనాలను కాపాడటమే కాకుండా, మానవతా సహాయం విపత్తు సహాయ కార్యకలాపాలలో కూడా సహాయపడతాయని రక్షణ మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశం యొక్క మహాసాగర్ (ప్రాంతంలోని అందరికీ భద్రత, వృద్ధి కోసం పరస్పర సమగ్ర పురోగతి)విధానాన్ని ఈ కమిషన్ బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. "భారత నావికాదళ సామర్థ్యాన్ని పెంచే ఈ యుద్ధనౌకలు, భారతదేశం తన సముద్ర సరిహద్దులను రక్షించుకోగల పూర్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని ఏదైనా పరిస్థితికి వెంటనే స్పందించడానికి సిద్ధంగా ఉందని సందేశాన్ని పంపుతాయి" అని ఆయన అన్నారు.

ఆత్మనిర్భర్ నావికాదళం ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ హిమగిరి ప్రాజెక్ట్ 17 (శివాలిక్ తరగతి) యొక్క సక్సెసర్ క్లాస్ యొక్క లీడ్ షిప్ అయిన ఐఎన్ఎస్ నీలగిరిని అనుసరిస్తాయి అని చెప్పారు. అవి మెరుగైన స్టెల్త్ ఫీచర్లు, తగ్గించబడిన రాడార్ సంతకాలు, అధునాతన నిఘా రాడార్లు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సూట్‌లు, సూపర్‌సోనిక్ ఉపరితలం నుండి ఉపరితలం క్షిపణులు, ఉపరితలం నుండి గాలికి క్షిపణులు, రాపిడ్‌ఫైర్ గన్ సిస్టమ్‌లను కలిగి ఉంటాయి అన్నారు. రెండు నౌకలలో కంబైన్డ్ డీజిల్ లేదా గ్యాస్ ప్రొపల్షన్ ప్లాంట్లు అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఉన్నాయి, ఇవి అధిక వేగం మరియు మెరుగైన ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంటుందన్నారు. భారత నావికాదళానికి చెందిన వార్‌షిప్ డిజైన్ బ్యూరోద్వారా అంతర్గతంగారూపొందించిన 100,101వ యుద్ధనౌకలుగా భారతదేశంలో నిర్మించ >>2

## ఐపిఎస్ అధికారి సునీల్‌కుమార్

# సస్పెన్షన్ పొడిగింపు



**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఐపిఎస్ అధికారి పివి సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను వచ్చే ఏడాది ఫిబ్రవరి 24 వరకు పొడిగిస్తూ ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లారన్న అభియోగాలు నిరూపణ కావడంతో ఆయన్ను ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరో రెండు రోజుల్లో >>2

## టిడిఆర్ బాండ్ల స్కాంలో సీనియర్

# ఐఎఎస్ అధికారిణి హస్తం

## ఆమె వేల కోట్లు దోచుకున్నారు..

## వైఎస్సార్సీ నేత భూమన సంచలన ఆరోపణలు



**తిరుపతి,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** టిడిఆర్ బాండ్ల కుంభకోణంలో సీనియర్ ఐఎఎస్ అధికారిణి ప్రమేయం ఉందని, ఆమె వేలకోట్లు దోచుకున్న అవినీతి అనకొండ అంటూ వైఎస్సార్సీ ఉమ్మడిచిత్తూరుజిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి సంచలనవ్యాఖ్యలు చేశారు. టిడిఆర్ బాండ్ల విషయంలో ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమని సవాల్ విసిరారు, రెండేళ్లుగా తన మనసులో ఉన్న అభిప్రాయాన్ని ఇప్పుడు బయటపెడుతున్నానని భూమన మంగళావారం స్పష్టం చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పనిచేసిన సదరు ఐఎఎస్ అధికారిణికి డబ్బుసంపాదించాలనే ఆశయం తప్ప నైతిక విలువలు లేవని ఆరోపణలు చేశారు. ఆమె శాఖకు సంబంధించిన మంత్రులను సైతం ఆమె >>2

## తిరుపతి నుంచి భూమనను

# తరిమి కొట్టండి

## శ్రీవారి ధనం కోట్లు దోచేశాడు

## దేవలోక్ స్థలాన్ని వెనక్కి తీసుకుంటాం

## టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు ఘాటు వ్యాఖ్యలు



**తిరుపతి, ఆగస్టు 26 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటానికి అంకిత భావంతో, చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, టిటిడిపై దుష్ప్రచారం, బురదజల్లడమే పనిగా పెట్టుకున్న వైఎసార్సీ నేత, టిటిడి మాజీచైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని తిరుపతి నుండి తరిమికొట్టాలని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో టిటిడి చైర్మన్‌గా పనిచేసిన భూమన కోట్లాదిరూపాయలు టిటిడి ధనాన్ని దోచేశాడని, పలురకాలుగాకమీషన్లు నొక్కేశారని ఘాటైన వ్యాఖ్యలుచేశారు. ఆధ్యాత్మిక నమూనాల నిర్మాణాలకోసం అలిపిరివద్ద దేవలోక్‌కు స్థలాన్ని కేటాయించా >>2

## చెవిరెడ్డికి బెయిలు ఇవ్వొద్దు

### కౌంటరు దాఖలు చేసిన సిట్

**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణంలో వైఎస్సార్సీనేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి కీలక సూత్రధారిఅని, అతనికి బెయిలు ఇవ్వొద్దని సిట్ పేర్కొంది. మధ్యంతర, రెగ్యులర్ బెయిళ్ల కోసం చెవిరెడ్డి దాఖలు >>2

## లిక్కర్ కుంభకోణం:

# 12 మంది నిందితులకు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, ఆగస్టు 26.ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో 12 మంది నిందితులకు సెప్టెంబర్ 3వ తేదీ వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. ఈ మేరకు ఏసీబీ కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రిమాండ్ పొడిగించిన నేపథ్యంలో 12 మంది నిందితులను వివిధ జైళ్లకు పోలీసులు తరలిస్తున్నారు. ఈ కేసులో వైసీపీ ఎంపీ పి. మిథున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోలీసులు తరలించారు. మిగిలిన 9 మంది నిందితులను విజయవాడ జైలుకు పంపించారుఇమరో ఇద్దరు నిందితులను గుంటూరు జైలుకు పోలీసులు తరలించారు. ఇక ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు రాజ్ కసిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తనపై నమోదైన కేసును ఆయన ఖండించారు. కస్టోడియల్ విచారణ అని సిట్ తనను అరెస్ట్ >>2

సభ్యులకు, ఏజెంట్లకు మరియు శ్రేయోభిలాషులకు



వినాయకచవితి శుభాకాంక్షలు

కపిల్ చిట్స్

KAPIL GROUP

visit us: www.kapilchits.com

కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



మంగళవారం గుజరాత్‌లోని హాన్సాల్‌పూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ప్రధాని మోడీ

# ఐఎఎస్ అధికారిణి హాస్తం

>> కనీసం లెక్కచేయలేదని, క్రింది స్థాయి అధికారుల పట్ల తాటకిలా వ్యవహరించారని తీవ్ర విమర్శలు గుప్పించారు. తిరుపతిలో మాస్టర్‌ప్లాన్ రోడ్లు వేస్తున్న సమయంలో టిడిఆర్ బాండ్ల ద్వారా భారీగా దోచుకోవాలని ఆమె ప్రణాళిక వేశారని, అయితే తాము దానిని అడ్డుకున్నామని భూమన వెల్లడించారు. ఈ విషయం తట్టుకోలేక సదరు అధికారిణి నెల్లూరు జిల్లా నేతలకు తప్పుడు సమాచారం అందించి, తాను 2వేల కోట్లు దోచుకున్నాననంటూ అబద్ధపు ప్రచారం చేయించారని భూమన గద్గద స్వరంతో ఆరోపించారు. తాను ఒక్కరూపాయి అవినీతికి పాల్పడినట్లు నిరూపించినా ఎలాంటి శిక్షకైనా సిద్ధమని ఆయన సవాల్‌విసిరారు. ఆమె 35ఏళ్ల సర్వీసులో ఎక్కడ పనిచేసినా వందల, వేలకోట్లు రూపాయలు లూటీ చేశారని, ఆమె అవినీతి గురించి సుప్రీం కోర్టుకు కూడా తెలుసని భూమన వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. ఆ ఐఎఎస్ అధికారిణి రోజూ ధరించే చీర 1.50లక్షలు రూపాయలు విలువ చేస్తుందని, వేలరూపాయలు విలువచేసే 11విగ్గులు ఆమె వద్ద ఉన్నాయని వ్యక్తిగత ఆరోపణలు చేశారు. నీతిగా నిజాయితీగా ఉన్న తనపై కక్షగట్టి కుట్రపూరితంగా అసత్య ప్రచారం చేయిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలో 21 మాస్టర్‌ప్లాన్ రోడ్లువేసి అభివృద్ధిచేశామనేది సత్యమని కరుణాకర్‌రెడ్డి గుర్తుచేశారు.

**బిజెపి భాను ఖండన:**

కాగా భూమన వ్యాఖ్యలను టిటిడి బోర్డుసభ్యుడు, బిజెపిరాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాశ్‌రెడ్డి ఖండించారు. మహిళ ఐఎఎస్ అధికారిణిని విమర్శిస్తూ కరుణాకర్‌రెడ్డి వీడియో విడుదల చేయడం దారుణమన్నారు. టిడిఆర్ బాండ్ల కుంభకోణంలో ఆమె పాత్ర ఉందంటూ ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరుణాకర్‌రెడ్డి రాజకీయ నిరుద్యోగిగా మారారని, ఆయన ఎన్నికల్లో ఓటమిపాలైన తరువాత మానసిక పరిస్థితి సరిగా లేనట్లుందని ఘాటుగా వ్యాఖ్యనించారు. ఆమెపై ఆయన అనుచిత పదజాలంతో విరుచుకుపడటం భాను తీవ్రంగా తప్పుపట్టారు.

# భూమనను తరిమి కొట్టండి

>> రని, తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా ఒబేరాయ్ హోటల్‌కు స్థలాన్ని కేటాయించింది గత వైఎస్సార్సీనే అని విమర్శించారు. ముంతాజ్‌హోటల్ వ్యవహారంపై భూమన చేసిన వ్యాఖ్యలపై మంగళవారం సాయంత్రం తిరుపతి పద్మావతి విశ్రాంతి భవనంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బిఆర్‌నాయుడు మాట్లాడుతూ భూమన కరుణాకర్‌రెడ్డి తిరుపతిలో ఉండే అర్హత లేదని, ఆయన్ను తిరుపతి నుండి తరిమికొట్టాలన్నారు. ప్రతిరోజూ టిటిడిపై బురదజల్లడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. టిటిడిపై బుదరజల్లితే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. ఆధ్యాత్మిక నమూనాల నిర్మాణాల కోసమే దేవలోక్‌కు స్థలాన్ని కేటాయించారన్నారు. 2024 నవంబర్ 18న టిటిడి బోర్డు సమావేశంలో ఒబేరాయ్‌కు కేటాయించిన స్థలాన్ని వెనక్కుతీసుకోవాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపినట్లు చైర్మన్ తెలిపారు. భూమికి బదులు భూమి ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఒబేరాయ్ హోటల్‌కు ప్రస్తుతం అలిపిరి జూపార్కురోడ్డులో దక్షిణవైపు స్థలాన్ని కేటాయించామని తెలిపారు. ఉత్తరదిక్కున వద్దని సిఎం చెప్పడమేగాక ఆధ్యాత్మికపుణ్యక్షేత్ర పవిత్రతను కాపాడేందుకు చూస్తున్నామన్నారు. ఈ విషయంలో భూమన ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నాడని ఆరోపించారు. సిబిఐ విచారణ అని చెప్పడానికి భూమనకు సిగ్గులేదన్నారు. కోట్లురూపాయలు టిటిడి ధనాన్ని నొక్కేసిన ఘనుడు భూమన అని ఆరోపించారు.దేవలోక్ నిర్మాణం కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న అజయ్‌కుమార్‌ను జగన్ తాడేపల్లికి పిలిపించి గన్‌పెట్టి బెదిరించారని మరో సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవలోక్‌కు కేటాయించిన 10 ఎకరాల స్థలాన్నివెనక్కు తీసుకుంటామన్నారు. తిరుమల పవిత్రతకు ఎక్కడా భంగం వాటిల్లకుండా కూటమి ప్రభుత్వం, టిటిడి ధర్మకర్తలమండలి చూస్తుందన్నారు. తిరుమలలో ముంతాజ్ హోటల్ నిర్మాణం సరైంది కాదని సిఎం చంద్రబాబు తెలిపారన్నారు. గత ఏడాదిలో టిటిడిలో అవినీతికి తావులేకుండా పాలన సాగిస్తున్నామన్నారు.

# సకాలంలో రైతు రుణాలు

>> సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తమ తీరు మార్చుకోవాల్సి ఉంది. జిఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చింది. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయి. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది. ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరు, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావు. పేదలు ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలనూ చేపట్టాలి.ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి నేను ఆలోచన చేస్తున్నాను. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం గడిచిపోయింది. రోటీన్ సమావేశాలవల్ల ఎలాంటి ప్రయోజనం లేదు, ఇండికేటర్లు కూడా రోటీన్‌గా మారుతున్నాయని సిఎం వ్యాఖ్యానించారు. వ్యవసాయం స్థానంలో హార్టికల్చర్ సాగు వస్తుందని దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలని సిఎం అన్నారు. అలాగే ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటల్ని సాగుచేసే రైతులకు సాయపడాలన్నారు. అన్ని అర్హతలు ఉన్న రైతులకు బ్యాంకుకు వచ్చిన 15 నిమిషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలన్నారు. కొన్ని సందర్భాల్లో సరైన మార్కెట్ సదుపాయాలు, మద్దతు ధర రాక పంటలు పారబోసే పరిస్థితి వస్తోందని దీన్ని నివారించేందుకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

**ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త**

ఆత్మహత్యల నివారణకు అవసరమైన మార్గాన్ని అన్వేషిస్తున్నామని సీఎం అన్నారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనే దానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఎస్‌ఎంఇలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే లక్ష్యంతో పని చేస్తున్నామని ఇది సాకారం కావాలంటే చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలన్నారు. కాగా ఖరీఫ్ సీజన్‌లో రూ. 1,80,540 కోట్ల రుణ లక్ష్యానికిగానూ జూన్ నాటికి రూ. 94,666 కోట్ల మేర బ్యాంకులు రుణాలను ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ. 985 కోట్ల రుణాల్ని మంజూరు చేశాయి. ఎంఎస్‌ఎంఈ రంగానికి రూ. 49,831 కోట్లు, విద్యారంగానికి రూ. 252 కోట్లు, హౌసింగ్‌కు రూ. 1,146 కోట్ల రుణాలు మంజూరు చేశాయి. పునరుద్పాదక ఇంధన రంగానికి రూ. 125 కోట్ల మేర రుణ మంజూరు చేశారు. స్వయం సహాయ సంఘాలకు రూ. 5,937 కోట్లు, ముద్రా రుణాల కింద రూ. 3189 కోట్లు బ్యాంకులు మంజూరు చేశాయి. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందించాలని లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. ఈ పథకం అమల్లో బ్యాంకులు కూడా భాగస్వామ్యం కావాలనికోరారు. రాష్ట్రంలో పెద్దఎత్తున గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రానున్నాయని వాటికి బ్యాంకులు రుణాలు ఇచ్చి సహకరించాలని సిఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో సీఎస్ కే.విజయానంద్, ఎస్ఎల్ బిసి చైర్మన్ నితీష్ రంజన్, కేంద్ర ఆర్థిక విభాగం, ఆర్బీఐ, నాబార్డు, సిడ్బీ, ఎగ్జిమ్ బ్యాంక్ ఇతర బ్యాంకుల ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిందితులకు రిమాండ్ పొడిగింపు

>> చేసిందని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో తన పాత్ర ఎక్కడా లేదని పేర్కొన్నారు. తనతప్పు ఎక్కడా లేకపోయినా.. ఆధారాలు సృష్టిం చారని రాజ్ కసిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కానీ.. ప్రస్తుతం కానీ ఇప్పటి వరకు తనపై ఒక్క కేసు కూడా లేదని గుర్తుచేశారు. ఈ ఒక్క లిక్కర్ కేసులో తప్పించి.. ఇప్పటి వరకు తాను అరెస్ట్ కాలేదన్నారు. అయితే హైదరాబాద్, శంషాబాద్‌లోని విల్లాలో లభ్యమైన రూ. కోట్లు తనవైతే.. వాటిపై తన వేలిముద్రలు ఉంటాయని వివరించారు. అయినాఅంత సొమ్ము ఒకేవ్యక్తి వద్ద ఉంటుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఈ మద్యం కుంభకోణంలో సిట్ విచారించిన 300 మందిలో ఏ ఒక్కరూ తనకు తెలియదన్నారు. ఈ300 మందిలో ఒక ఐదుగురిని విచారించి.. వారికి తాను తెలుసేమో మీరే అడగండని తెలిపారు. ఈ కేసులో చాలామంది పేర్లు తాను తొలిసారిగా వింటునానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. మద్యం కుంభకోణంలో కీలక ఆధారాలు లభ్యం కావడంతో.. ప్రధాన నిందితుల్లో ఒకరైన రాజ్ కసిరెడ్డి ఆస్తుల జప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రంగం సిద్ధం చేసింది. మద్యం విక్రయాలతో వచ్చిన ఆదాయంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని భారీగా భూములను రాజ్ కసిరెడ్డి కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. వాటిని సైతం జప్తు చేసేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది.

## లిక్కర్ స్కాం కేసులో నిందితుల డిఫాల్ట్ బెయిల్ పిటిషన్!

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లు దాఖలు చేయాలని నిందితులు నిర్ణయించారు. 90 రోజుల జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజు ఏ33 బాలాజీ గోవిందప్ప డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేయనున్నారు.

**నిందితుల జ్యుడీషియల్ కస్టడీ :** ఏ1 రాజ్ కేసిరెడ్డి 126 రోజులు, ఏ6 సజ్జల శ్రీధర్ రెడ్డి 123 రోజులు, ఏ8 చాణక్య 125 రోజులు, ఏ30 దిలీప్ 117 రోజులు, ఏ31 ధనుంజయ రెడ్డి 102 రోజులు, ఏ32 కృష్ణ మోహన్ రెడ్డి 102 రోజులు, ఏ33 బాలాజీ గోవిందప్ప 105 రోజులు దాటింది.



మంగళవారం లక్నోలో విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి బి. సుదర్శన్ రెడ్డితో ఎస్పీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్

# ఐఎన్ఎస్ ఉదయగిరి,హిమగిరి

>> బద్ధాయి అని, ఇది స్వదేశీ కంటెంట్ స్వావలంబనను పెంచడానికి నేవీ యొక్క నిరంతర కృషిని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కన్న ఆత్మనిర్భర్ భారత్ కల సాకారం వైపు ఒక పెద్ద ముందడుగు అని చెప్పారు. ప్రభుత్వ దార్శనికత నిబద్ధతకు నిదర్శనంగా రక్షణ మంత్రి అభివర్ణించారు. "ఐఎన్ఎస్ ఉదయగిరి ఐఎన్ఎస్ హిమగిరి ప్రభుత్వ స్వావలంబనపట్ల దృఢసంకల్పానికి ప్రకాశవంత మైనదిగా అభివర్ణించారు. బ్లూ వాటర్ నేవీ మల్టీమిషన్ ఫ్రిగేట్‌లు కీలకమైనకార్యాచరణ సహాయకులు, ఇవి సముద్ర కార్యకలాపాల యొక్క పూర్తి స్పెక్ట్రంలో జాతీయ ప్రయోజనాలను కాపాడుకునే నావికాదళ సామర్థ్యాన్ని పెంచుతాయి.

## మట్టి గణపతినే పూజించి పర్యావరణానికి హాని కలగకుండా చూడాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** గణేశ్ చతుర్థిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పర్యావరణ హితంగా పండుగ జరిగేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది. అందులో భాగంగా ప్రత్యేక సందేశాలతో రూపొందించిన పోస్టర్‌ను రాష్ట్ర సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసిబి సభ్య కార్యదర్శి శరవణన్, చైర్మన్ డా.పి. క్రిష్ణయ్య పాల్గొన్నారు. సందర్భంగా మట్టి గణపతినీ, ఇంటి పెరట్లోనే నిమజ్జనం చేసుకునేలా విత్తన గణపతిని ప్రోత్సహించాలని ఎ తయారు చేసిన విగ్రహాలలో జిప్సమ్, గంధకం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి రసాయనాలు ఉంటాయి. అవి నీటిలో కలిసి జలాశయాలను పెద్ద ఎత్తున కలుషితం చేయడంతో పాటు జల చరాలకు ముప్పును కలగజేస్తాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించి పర్యావరణానికి హాని కలగకుండా చూడాలని సిఎం కోరారు.

అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కూడా పర్యావరణానికి మేలుజరిగేలా గణేశ్ వేడుకలు జరగాలని ఆకాంక్షి.. రాష్ట్రంలోని అన్ని జోనల్, రీజనల్ కార్యాలయాలకు దాదాపు నలభై లక్షల రూపాయల నిధులుకేటాయించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నియమనిబంధనలకు అనుగుణంగా నిమజ్జనం జరిగేలా అన్ని జిల్లాల కలెక్టరేట్లకు ఆదేశాలు జారీ చేసింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రంగులతో తయారు చేసే విగ్రహాలతో భారీగా జరిగే నష్టాన్ని నివారించేందుకు ఎన్టీఆర్ జిల్లా అధికారులతో కలిసి కాలుష్య నియంత్రణ మండలి విజయవాడ ఇందిరా గాంధీమున్సిపల్ స్టేడియంలో ఒకేసారి ఏడున్నర వేల మట్టి గణపతుల్ని తయారు చేయిం చింది. అందుకు గానూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డునూ సంయుక్తంగా అందుకుంది.

# మరో రెండు రోజులు వర్షసూచన

>> ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్ళారాదని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న రెండు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. ఈ నెల 27న అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం 6 గంటల నాటికి సాలపువానిపాలెంలో 60.2మిమీ, శ్రీకాకుళంలో 58మిమీ, విశాఖ జిల్లా నాతయ్యపాలెంలో 55.7మిమీ అనకాపల్లి జిల్లా గంధవరంలో 55.5మిమీ, లంకేలపాలెంలో 55.2మిమీ, విజయనగరం అర్బన్ 54.7మిమీ చొప్పున వర్షపాతం, 65 ప్రాంతాల్లో 40మిమీకు పైగా వర్షపాతం నమోదైందన్నారు.

# సస్పెన్షన్ పొడిగింపు

>> సస్పెన్షన్ గడువు ముగియనుండటంతో రివ్యూ కమిటీ సమీక్ష నిర్వహించింది. అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగంపై సునీల్‌కుమార్‌పై ఎసిబి విచారణ కొనసాగుతోంది. మరోవైపు గతంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వేధించిన కేసులోనూ గుంటూరు నగరపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సస్పెన్షన్ ఎత్తివేస్తే సాక్ష్యాధారాలు, దర్యాప్తును ప్రభావితం చేస్తారని రివ్యూకమిటీ నివేదించింది. దర్యాప్తుకీలక దశలో ఉన్నందున సస్పెన్షన్‌పొడిగించాలని సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకోవాలని డిజిపి ని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సస్పెన్షన్ ఆదేశాలను పొడిగిస్తూ సిఎస్ విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.

# మరో 4 పోర్టులు

>> ప్రతిపాదనను ప్రభుత్వం అనుమతిస్తే గడువు పొడిగించే అవకాశం ఉంది. మొదటి దశలో 4 బెర్తులు నిర్మించాల్సి ఉండగా ప్రస్తుతం 1 పూర్తయింది. 3.7 కిలో మీటర్ల దక్షిణ, 1.35 కిలో మీటర్ల మేర ఉత్తర బ్రేక్ వాటర్ పనులు కొనసాగుతున్నాయి. విబీ16తో ఉమ్మడి ప్రకాశం జిల్లా చేవూరు జంక్షన్ దగ్గర అనుసంధానం చేస్తారు.

**మచిలీపట్నం పోర్టు**

2026నవంబరునాటికి మచిలీపట్నం పోర్టును పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. ప్రస్తుతం 45.5 మేర పనులు పూర్తయ్యాయి. మొదటి దశలో 4 బెర్తులు 16 బెర్తులకు విస్తరించనున్నారు. ఈ పోర్టు ద్వారా ఏడాదికి 36 మిలియన్ టన్నుల సరకు రవాణా చేయవచ్చు. తెలంగాణలో డ్రైపోర్టును ఏర్పాటు చేసి అక్కడినుంచి మచిలీపట్నానికి సరకు చేర్చే ప్రతిపాదనలు ఉన్నాయి. బీచ్‌రోడ్డును 638 కోట్ల రూపాయలతో 6 లేన్ల రోడ్డుగా అభివృద్ధి చేసి, ఎన్‌హెచ్ 65కు అనుసంధానం చేసే ప్రతిపాదన ఉంది.

**మూలపేట పోర్టు**

మూలపేట పోర్టు 54.01 నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. 2026 మే నాటికి ఈ పోర్టును వినియోగంలోకి తేనున్నారు. ఈ పోర్టును ఏడాదికి 25 నుంచి 30 మిలియన్ టన్నులు సరకు రవాణా లక్ష్యం. ఒడిశా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో డ్రై పోర్టులు నిర్మించి మూలపేట పోర్టుతో అనుసంధానం చేయనున్నారు.

# లిక్కరు కుంభకోణంలో దారి మళ్లించిన వివరాలు ఇవ్వండి: సిట్‌కు ఎసిబి కోర్టు ఆదేశం

విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త ప్రతినిధి: మద్యం కుంభకోణం కేసులో ముడుపుల ద్వారా కొల్లగొట్టిన రూ.3500 కోట్లను ఎలా దారిమళ్లించారనే అంశంలో పూర్తి వివరాలు క్రమ జాబితాలో ఇవ్వాలని విజయవాడ ఏసీబీ న్యాయస్థానం సిట్‌ను ఆదేశించింది. ఫోరెన్సిక్ నివేదికలూ పొందుపర్చాలని నిర్దేశించింది. నిందితులజాబితాలోని సంస్థలకు సంబంధించిన ప్రతినిధులు, వారి హోదాల వివరాలన్నింటినీ సమగ్రంగా ఇవ్వాలని సూచించింది. ఈ కేసులో ఉలై 19న సిట్ దాఖలు చేసిన ప్రాథమిక అభియోగపత్రం లోని పలు అంశాలపై మరింత స్పష్టత,సమాచారం కోరుతూ,అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఏసీబీ కోర్టు సిట్‌కు సోమవారం మెమో జారీ చేసింది. మొత్తం 21 అంశాలను అందులో ప్రస్తావించింది. మూడు రోజుల్లోగా ఈ వివరాలు సమర్పించాలని దర్యాప్తు అధికారిని ఆదేశించింది.ఈ కేసులో 1988 నాటి అవినీతి నిరోధక చట్టం సెక్షన్‌లు ఎలా ప్రవర్తిస్తాయి? ఆ చట్టం లోని సెక్షన్ 19 ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం కాంపిటెంట్ అథారిటీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా ప్రధాన నిందితుడిపై అభియోగపత్రం దాఖలు చేయడం ఎలా అర్థమైంది?వీటిపై వివరణలు ఇవ్వండి?సీఆర్‌పీసీ 161,164 సెక్షన్ల క్రింద ఎంతమంది సాక్షుల్నివిచారించారు? ఆ జాబితా సమర్పించండి. దర్యాప్తు ఇంకా పెండింగ్‌లో ఉందని అభియోగపత్రంలో పేర్కొన్నారు. కానీ, ఇది ప్రాథమిక అభియోగపత్రమా,చివరిదా? అని ఎక్కడా పేర్కొనలేదు.ఆ సమాచామివ్వండి.ఈ కేసులో ముప్పిడి అవినాష్‌రెడ్డి(ఏ-7),బూనేటి చాణక్య (ఎ-8) టి.ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి (ఏ-9),షేక్ సైఫ్ అహ్మద్(ఎ-10), ఒల్విక్ మల్టీవెంచర్స్(ఎ-11),క్రిపాట ఎంటర్‌ప్రైజెస్(ఎ-12),నైన్న మల్టీవెంచర్స్(ఎ-33),ట్రిప్పెర్ ఎంటర్‌ప్రైజెస్(ఎ-14),వికోస్ ఎంటర్‌ప్రైజెస్ (ఎ-15) వారి ప్రమేయం,పాత్రపై నిర్దిష్టమైన వివరాలు అభియోగపత్రంలో పొందుపర్చండి. వీరిలో కొందరు నిందితుల్ని ఎందుకు అరెస్ట్ చేయలోదే కారణాలు తెలియచేయండి.నిందితుల్లో ఎవరెవరికి ఏ సెక్షన్ వర్తిసు_ందో విడిగాఇవ్వండి.ఇప్పటివరకూ మొత్తం ఎంతమందినిందితులు అరెస్టయ్యారు. ఎవరెవరు ఎప్పటినుంచి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు? అనే సమాధానాన్ని సమర్పించండి.

# పర్యావరణ 'చవితి' జరుపుకొందాం

>> యాజర్ ప్రకటించారు. ఈ రికార్డు సాధనకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొని రికార్డు సాధించినందుకు సర్టిఫికెట్‌ను, పతకాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మిశకు అందజేశారు.

మెగాఈవెంట్ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుంచే పర్యావరణంపట్ల బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ కార్య క్రమం దోహదపడుతుందన్నారు. గణేష్ ఉత్స వాల్లో ప్రతి అంశానికీ ఓ ప్రత్యేకత ఉందన్నారు. ప్రజలు ఒకవైపు సంస్కృతి సంప్రదాయా లను కాపాడుకుంటూనే మరోవైపు పండగ లను పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మండపాల ఏర్పాటుకు ఉచితంగా అనుమతులతో పాటు ఉచితంగా కరెంటును రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతోందని.. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. విజయవాడ అంటేనే వైబ్రెంట్ నగరమని.. చెత్త రహిత నగరం కేటగిరీలో నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ లభించిందని.. ప్రజా చైతన్యం, సమష్టి కృషివల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. పర్యావరణ, ఆధ్యాత్మిక శోభతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకుందామని.. మండపాల వద్ద స్వచ్ఛతకు ప్రాధన్యమివ్వాలని సూచించారు.

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ఇది పర్యావరణంపట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చే ఓ గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రతిమల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు వంటి వాటి వినియోగం బాగా తగ్గిందన్నారు. వీటి వినియోగాన్ని జీరో చేయాల్సిన అవసరముందన్నారు. పర్యావరణ పరిరక్షణపట్ల ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాల్సిన అవసరముందని.. పర్యావరణ పరిరక్షణతో నగరాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.... జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతా లక్ష్యాలను చేరుకునేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను పూజించి ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండగను జరుపుకునేలా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సీడ్ గణేష్.. క్లే గణేష్ ప్రతిమలతో రికార్డును సొంతం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ.. వినాయక మండపాల ఏర్పాటుకు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు మంజూరు చేయడం జరుగుతోందని.. ఇందుకు ప్రత్యేక యాప్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పండగ జరుపుకోవాలని కోరారు.

# చెవిరెడ్డికి బెయిలు ఇవ్వొద్దు

>>చేసిన పిటీషన్లపై సోమవారం ఎసిబి కోర్టులో ఈ మేరకు కౌంటర్ దాఖలు చేసింది. ముడుపులకు సంబంధించి దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదని, ఈ దశలో నిందితుడికి బెయిలుఇస్తే ఆటంకంకలుగుతుందని అభ్యంతరంతెలిపింది. మధ్యంతర బెయిలు పై మంగళవారానికి, రెగ్యులర్ బెయిలుపై సెప్టెంబరు 2కు న్యాయాధికారి విచారణను వాయిదా వేశారు. వెన్ను నొప్పి తీవ్రతంగా ఉంది ప్రకృతి చికిత్సకోసంఅనుమతించాలని చెవిరెడ్డి మరో పిటీషన్‌ను దాఖలుచేశారు. మంగళవారం విచారణ నిర్వహించింది.రిమాండ్ పొడిగింపు కోసం చెవిరెడ్డిని కోర్టుకు తీసుకొచ్చి,తిరిగి తీసుకెళ్లే సమయాల్లో పోలీసులకు ఇబ్బందులు సృష్టిస్తున్నారని, వర్చువల్ విధానంలో హాజరుపర్చేందుకు అనుమతినివ్వాలని సిట్ అధికారులు మెమో దాఖలుచేశారు. దీనిపై ఆయన ఇబ్బందులకు గురిచేయరని చెవిరెడ్డి తరపున్యాయవాది కోర్టుకుఇచ్చిన హామీపత్రాన్ని న్యాయాధికారి పరిగణనలోకి తీసుకొని, సిట్ మెమోను తోసి పుచ్చారు. హైదరాబాద్‌లో సిట్‌అధికారులు స్వాధీనం చేసుకున్న రూ.11కోట్ల జమకు సంబంధించి నిందితుడు రాజ్ కెసిరెడ్డి పిటీషన్‌పై తదుపరి విచారణ ఈ నెల 28వ తేదీకి వాయిదా పడింది.

## వారం - వర్జ్యం

27-08-2025, బుధవారం (వినాయక చవితి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
చవితి మ.3.47
హస్త ఉ.6.04
వర్జ్యం : మ.2.57-4.44
దు.ఉ.11.45-12.35
శుభసమయం: ఉ.9.15-10.00,సా.4.45-5.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలుఎదురైనా అధిగమిస్తారు. శుభవార్తలు.

**వృషభం:** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉంటుంది. వివాదాలకు దూరంగా ఉండండి.

**మిథునం:**కుటుంబసభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఇంటాబయటా ప్రోత్సాహం.

**కర్కాటకం :**అనుకోని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**సింహం:** ఒకరికి అప్పు ఇవ్వడం, మీరు మీరొకరి వద్ద అప్పుచేయడం రెండూ వద్దు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**తుల :**వస్తు భద్రత పట్ల విశేషమైన జాగ్రత్తలు తీసుకోవడం చెప్పదగిన సూచన.

**వృశ్చికం:** ఇంటర్వ్యూలలో అతి కష్టంమీద ఉత్తీర్ణులవుతారు. వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** నాణ్యత లేని వస్తువులు మీకు అంటగట్టే ప్రయత్నాలు జరుగుతాయి. జాగ్రత్త అవసరం.

**మకరం:** అనేకాంశాలలో అనుభవం మిమ్ములను ముందుకు నడుపుతుంది.

**కుంభం:** సంతాన పురోభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. ఒకరికి మీరు సహాయంచేస్తారు.

**మీనం :** కుటుంబసభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

28-08-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
పంచమి సా.5.58
చిత్త ఉ.8.44
వర్జ్యం : మ.3.00-4.48
దు.ఉ.10.05-10.55, 2) మ.3.05-3.55
శుభసమయం : ఉ.8.15-9.00,
సా.4.15-4.55
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** దూరపుబంధువుల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

**వృషభం:** ఆర్థికపరిస్థితి సంతృప్తి కరంగా ఉంటుంది. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి.

**మిథునం:**జీవితభాగస్వామి సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** స్థలాలు, భూములు కొనుగోలు వ్యవహారాలు పురోభివృద్ధిలో ఉంటాయి.

**సింహం:**అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్త్రాలు కొనుగోలు.

**కన్య :** కార్యాలయంలో పై అధికారులకు వివరణ ఇచ్చుకోవలసి వస్తుంది.

**తుల :** మీ వైరివర్గం మిమ్ములను బాధించకపోవడం ఊరట కలిగిస్తుంది.

**వృశ్చికం:** పుకారులకు ప్రాధాన్యత నివ్వడం వలన నిజానిజాలు తెలుసు కోవడంలో వైఫల్యంచెందుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు వాయిదా వేసుకొని సులువుగా జరిగే కార్యక్రమాలను మాత్రమే చేయండి.

**మకరం:** కుటుంబసభ్యులతో కలిసి విహారయాత్రలు చేస్తారు. మిత్రుల కలయిక.

**కుంభం:**వృత్తి ఉద్యోగాలపరంగా అదనపు బాధ్యతలు నిర్వహించవలసి వస్తుంది.

**మీనం :** నమ్మి ఎవరికి పనిని అప్పగించవద్దు. మీ పనిని మీరే చేసుకోండి. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నందమూరి బాలకృష్ణకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందన

**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** చలనచిత్ర పరిశ్రమలో 50 ఏళ్ళ సుదీర్ఘ నట జీవితాన్ని పూర్తి చేసుకొని ,ప్రపంచ రికార్డును దక్కించుకున్న నందమూరి బాలకృష్ణకు ఏపీ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అభినందనలు తెలిపారు ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ చేసిన పోస్టులో తెలుగు చలన చిత్ర రంగం లోనికి స్వర్గీయ నందమూరి తారక రామారావు నట వారసుడిగా అడుగుపెట్టి జానపదాలు,కుటుంబ కుటుంబ కథా చిత్రాలు,యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ,చనట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్ట్స్ (లండన్)లో చోటు సాధించిన ప్రముఖ నటులు,హిందూపురం ఎంఎల్‌ఏ పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకు మనస్పూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ ప్రజాసేవలో క ఒనసాగాలని ఆకాంక్షిస్తున్నాను' అని పేర్కొన్నారు.

## మంత్రి లోకేష్ చొరవతో గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ ఉత్సవ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వినాయక చవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో పందిళ్ళకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు నిర్వాహకులు మంత్రి నారా లోకేష్‌ను కోరారు. దీనిపై స్పందించిన లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 వేల గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. గణేష్ ఉత్సవ పందిళ్ళకు ఉచిత విద్యుత్ అందించడానికి రూ.25 కోట్లు ప్రభుత్వం భరించాల్సి ఉంది. రాష్ట్రంలో కోట్లాది గణేష్ భక్తుల సౌలభ్యం దృష్ట్యా ఉచిత విద్యుత్ అందించేలా అలాగే రాబోయే విజయదశమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గాదేవి మండపాలకు కూడ ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## మూడేళ్ల క్రితం వచ్చి పదవుల కోసం ఆరాటమా?



మేం 30 యేళ్లుగా పార్టీలో ప్రశాంతంగా ఉన్నాం

సెప్టెంబర్6న అనంతలో సూపర్‌సిక్స్ సభను విజయవంతం చేస్తాం

మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

**అనంతపురం, ఆగస్టు 26, (ప్రభాతవార్త బ్యూరో)** టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటు ప్రభుత్వాన్ని, అటు తెలుగుదేశం పార్టీని నడిపే విషయంలో నిరంతరం కష్ట పడుతున్నారు. మంత్రి అమరనాథ్ రెడ్డి, తన తో పాటు చాల మంది ముప్పై ఏళ్ళు పార్టీలో ఉన్నా ప్రశాంతంగా పార్టీలో ఉన్నాం. మూడేళ్ల కిందట పార్టీలోకి వచ్చిన వాళ్ళు పదవుల కోసం ఆరాట పడుతున్నారు అని రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు నిరంతరం పనిచేస్తే పార్టీలో తప్పక గుర్తింపు వస్తుందని ఆయన వెల్లడించారు. అనంతపురంలోని బళ్లారి బైపాస్ వద్ద గల ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో అనంతపురం పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం జరిగింది. పార్లమెంట్ పార్టీ కమిటీల ఏర్పాటు కోసం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులైన మంత్రి డోలా వీరాంజనేయ స్వామి , ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి , శాప్ చైర్మన్ అని మిని రవి నాయుడు తో మంత్రి పయ్యావుల కేశవ్ తోపాటు అనంత పురం పార్లమెంట్ ఎంపీ, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా నాయకులు తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లా డుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిం చేందుకు సీఎం చంద్రబాబు అహర్ని శలు శ్రమిస్తున్నారని, భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కూడా విజయవంతం అయ్యేందుకు ఆలోచన చేస్తున్నారని,. మూడేళ్ళలో అనంతపురం జిల్లా జిల్లా రూపు రేఖలు మారనున్నాయి అన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తాం.సూపర్ సిక్స్, సూపర్ హిట్ పేరుతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అనంత లో సభ జరగనుంది.వచ్చే నెల 6న జరిగే సభను అందరూ విజయవంతం చేయాలని మంత్రి పయ్యావుల కేశవ్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. కడప లో మహానాడు ఘనంగా నిర్వహించాం. అనంత లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం నిర్వహించాలని సీఎం చెప్పారు అని,అందరూ పాల్గొని విజయవంతం చేద్దాం ఆయన పిలుపునిచ్చారు. సభలోమంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో అందరం కలిసి ఏకాభిప్రాయం తో ముందుకి వెళదాం..పార్టీ లో సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ వినూత్న మార్పులు తీసుకువచ్చారు అని ఆయన వెల్లడించారు. గతం లో లేని విధంగా కష్టపడి పనిచేసిన వారికి మరిన్ని పదవులు రాబోతున్నాయి ఆయన అభిప్రాయపడ్డారు.కడప లో మహానాడు సక్సెస్ అయింది.పక్కనే ఉన్న అనంతపురం లో అంతకు రెట్టించిన ఉత్సాహంతో సెప్టెంబర్ 6న అనంతపురంలో జరిగే సభ ను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలు గతం లో కంటే మిన్నగా చేస్తున్నాం. వచ్చే నెల 5న డీఎస్ సీ అభ్యర్థులు ఉద్యోగం లో చేరుతున్నారు. అనంతపురం ను రాష్ట్రంలో నెంబర్ 1 ఆదాయం వచ్చే రాష్ట్రం గా తీర్చిదిద్దుదాం అని ఆయన వెల్లడించారు.

# తిరుమల సమాచారం

## రూ.61,72లక్షల విలువైన స్మిత్ డిటెక్షన్ హైస్కానర్ విరాళం

**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయానికి సమీపం లోని ఉగ్రాణం నుండి లడ్డూప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీలో వినియోగించే ముడిపదార్థాలను శ్రీవారి పోటుకు పంపించే ముందు తనిఖీ చేసేందుకు అవసరమైన స్మిత్ డిటెక్షన్ హైస్కానర్‌ను ఓ బ్యాంకు విరాళంగా అందజేసింది. తిరుపతి రీజనల్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ టిటిడికి



61.72లక్షల రూపాయలు విలువైన ఈ స్కానర్‌కు టిటిడికి విరాళంగా అందించారు. టిటిడి పరిపాలనభవనంలో ఇఒ శ్యామలరావుకు తిరుమల ఐటిబి మేనేజర్ మహేశ్‌బాబు, మార్కెటింగ్ అదికారి రాజశేఖర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గోన్నారు.

## లోకక్షేమం కోసం పుణ్యక్షేత్రాల సందర్శన : సాధుబ్రహ్మావిహారిస్వామి

**తిరుమల,ఆగస్టు 26ప్రభాత వార్తప్రతి నిధి:** లోకక్షేమం కాంక్షిస్తూ ,ప్రజలు భగవన్నామస్మరణతోనే శుభాలు కలుగుతాయని అనుగ్రహం చేసు_న్నట్లు సాధుబ్రహ్మ విహారిస్వామి తెలిపారు. 69మంది శిష్యబృందం తో కలసి ఆయన మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఆలయంలోపలకు రాగానే ఆలయ అధికారులు,అర్చకులు స్వాగతం పలికి వేంకటేశ్వరస్వామి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు నిరంతరం భగవంతుని ధ్యానించాలని, ఆయన అనుగ్రహంతోనే మంచిజరుగుతుందని తెలిపారు.

## 31న ఉత్తరాంధ్ర సాహితీ , సాంస్కృతిక వేడుకల్లో - డా.గజల్ శ్రీనివాస్ తెలుగు గజల్ గానం

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు విశాఖ సంగీత, నృత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు, అమరావతి లో నందమూరి తారక రామారావు వేదికపై జరుగనున్నట్లు ఆ పరిషత్_ కార్యదర్శి రెడ్డప్ప ధవేజి, మహా సభల ముఖ్య సమన్వయ కర్త పి.రామచంద్ర రాజు, కార్యక్రమం సంచాలకులు కోదూరి సుశీల తెలిపారు. పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న 3 వ ప్రపంచ తెలుగు మహాసభలు 2026 సన్నాహాల్లో భాగంగా 'ఉత్తరాంధ్ర సాహితీ, సాంస్కృతిక వేడుకలు కళా భారతి' , విశాఖపట్నంలో 31 ఆగస్టు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సాహిత్య, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పంతుల రమ గారిచే శాస్త్రీయ సంగీతం, గురు సహస్రావధాని డా. కడిమిళ్ళ వరప్రసాద్ గారిచే అష్టావధానం, ఉత్తరాంధ్ర కవులచే కవి సమ్మేళనం జరుగుతుందని వివరించారు. జేజి నారాయణ గారిచే శ్రీ భక్త మార్కండేయ హరికథ, సందీప్ బృందం చే శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం, జానపద నృత్యాలు. సన్నిధి రాజ్ సాగి బృందం చే కూచిపూడి నృత్యాలు, కేవలం మహిళలు మాత్రమే ప్రదర్శించే విజయనగం విజయ సూర్య సంస్థ సమర్పణలో ' తన దాకా వస్తే' సాంఘిక లఘు నాటిక, శ్రీకాకుళం కళాకారులచే పౌరాణిక ఏక పాత్రభినయ ప్రదర్శనలు, వైజాగ్ బీట్స్ కరోకె గాయకులచే చలన చిత్ర గీతాలాపన , కళాకారులకు కవులకు సత్కారాలు డా.గజల్ శ్రీనివాస్ గారిచే తెలుగు గజల్ భక్తి గీతాల కార్యక్రమం ఉంటుంది.

## స్మార్ట్ రేషన్ కార్డుతో అక్రమాలకు చెక్ : మంత్రి నారాయణ

### సంక్షేమం, అభివృద్ధి కూటమి లక్ష్యం - రాష్ట్రంలో పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

**నెల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరులో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యుహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 48వ డివిజన్ పొర్లుకట్ట వద్ద మంత్రి నారాయణ మంగళవారం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు ముందుగా డివిజన్లకు విచ్చేసిన మంత్రి నారాయణ కు టిడిపి శ్రేణులతో పాటు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా చంద్రబాబునాయుడు పాలనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు ఇచ్చే నిత్యావసర సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశ పెట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1.45 కోట్ల కుటుంబాలకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. ముందుగా తొమ్మిది జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కృష్ణా, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇస్తున్నామని, త్వరలోనే మిగతా అన్ని జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 28 వార్డులలో, 69 రేషన్ షాపుల ద్వారా ప్రజలకు బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశముల ప్రకారం ఆగస్టు నెల 25వ తేది నుండి పాత రేషను కార్డులు స్థానంలోనే స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. 25 వ తేది నుండి 31 వరకు ఇంటింటికీ స్మార్ట్ కార్డులు పంపిణీ జరుగుతుందని, సెప్టెంబర్ 1 వ తారీఖు తరువాత రేషన్ షాపుల వద్ద పంపిణీ చేస్తామని చెప్పారు. నెల్లూరు సిటీ నియోజకవర్గం పరిధిలో 63 వేల 419 కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. స్మార్ట్ రేషన్ కార్డులకు




ఎటువంటి పైకం చెల్లించనవసరం లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు...ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్,కమిషనర్ నందన్,ఆర్డిఓ అనూష, ఏపీ స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి, డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు,48వ డివిజన్ ప్రెసెండిట్ పెంచల బాబు,ఇంచార్జ్ కీర్తి,బూత్ కన్వీనర్ హుసేన్ బాషా, గోపి,ఇంతియాజ్, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## తిరుమలలో ఎంబిసి ప్రాంతంలో కూలిన భారీ చెట్టు

**తిరుమల, ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** శేషా చలం కొండల్లోని కలియుగవైకుంఠం తిరుమలలో మంగళవారం ఉదయం ఓ భారీ చెట్టు ఉన్నఫలంగా కూలిపోయింది. ఈ సమయంలో ఎంబిసి ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీగార్డు చంద్రశేఖర్‌రెడ్డి తలకు గాయాలయ్యాయి. ఎంబిసి ప్రాంతం నిత్యం యాత్రికులతో ,కాలినడక భక్తులతో రద్దీగా ఉంటుంది. ఎప్పుడూ కిటకిటలాడే ఈ ప్రాంతంలో అదృష్టవశాత్తు చెట్టుకూలిన సమయంలో భక్తులు ఎవరూ లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది.

## మట్టివినాయకులనే పూజించాలి - పర్యావరణ హితం కోసం విగ్రహాల పంపిణీ



**తిరుపతి, ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ హితం కోసం మట్టి తో తయారు చేసిన వినాయకుని ప్రతిమలనే పూజిద్దామని, ప్రతి ఒక్కరూ ఇందుకు సహకరించాలని ఏకవీరఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్‌స్వామి, రాయలసీమ రంగ స్థలి చైర్మన్ గుండాల గోపీ నాధరెడ్డి కోరారు. నేడు వినాయచకవితి పర్వదినం పురస్కరించుకుని ప్రతి ఏటాలాగే ఈ ఏడాది కూడా ప్రజలకు మట్టితో చేసిన వినాయకవిగ్రహాలను పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం తాతానగర్‌లో నేరెళ్ళమ్మ ఆలయం వద్ద ప్రతాప్‌స్వామి, గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమ ణ్యంరెడ్డి, కొండే చెంగారెడ్డి, సురేశ్‌స్వామి, చంగల్‌రాయలు, కన్నాపద్మనాభం, కెవెన్ రాజు, హనుమంతరావుతో కలసి 500మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

## జనసేన నేత కర్రి మహేష్ సస్పెన్షన్

**విజయవాడ,ఆగస్టు26.ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నంలో హోంగార్డ్‌పై జనసేన నేత కర్రి మహేష్ దాడిచేశాడు. ఈ ఘటనపై జనసేన అధిష్టానం చర్యలు చేపట్టింది. దాడికి పాల్పడిన కర్రి మహేష్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. జనసేనలో కర్రి మహేష్ క్రియాశీలక సభ్యత్వాన్ని రద్దు చేసినట్లు మచిలీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ తెలిపారు. ఈ ఘటనపై బండి రామకృష్ణ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై నిజానిజాలు పూర్తిగా తెలియకపోయినా కేసు నమోదైన నేపథ్యంలో కర్రి మహేశ్ క్రియాశీలక సభ్యత్వాన్ని పార్టీ హైకమాండ్ రద్దు చేసిందని తెలిపారు. పార్టీకి నష్టం చేకూర్చే వాళ్లంటే తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు ఇష్టం ఉండదన్నారు.ప్రజలకు సేవ చేయాలని పవన్ కల్యాణ్ ఇచ్చిన స్ఫూర్తితో తామంతా రాజకీయాల్లోకి వచ్చి ప్రజల కోసం పని చేస్తున్నామని ఉద్ఘాటించారు. జనసేన పార్టీకి నష్టం చేకూర్చే వాళ్లపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని మచిలీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ హెచ్చరించారు.

## సచివాలయంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ మట్టి వినాయకుని ప్రతిమను అందజేస్తున్న దృశ్యం

**సచివాలయం,ఆగష్టు 26,ప్రభాతవార్త :** వినాయక చవితిని పురస్కరించుకొని మట్టిగణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..పర్యావరణ భద్రత. ..మనందరి బాధ్యత అంటూ రాష్ట్ర సచివాలయంలో మట్టి వినాయక విగ్రహాలను పెద్దఎత్తున పంపిణీ చేశారు. రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్స్ ,స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ తరపున వారి పేషీ అధికారులు,సిబ్బంది మట్టితో తయారు చేయబడిన అంకుర గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ అంకుల గణపతి ప్రతిమలో ఒక విశిష్టత ఉందని,గణపతి పూజానంతరం ఈ విగ్రహాన్ని నీటితో తడిపి నానబెడితే అందులో నుండి మొక్క వస్తుందని తద్వారా పచ్చదనం ఫరిడవిల్లుతుంది అంటున్నారు. అదే విధంగా రాష్ట్ర కాలుష్య నివారన మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంకు ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహల వాడకాన్ని ప్రొత్సహిస్తూ తద్వారా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్,ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలనే లక్ష్యంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

రాష్ట్ర కాలుష్య నివారణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి ఎం.సుధాకర్,కాలుష్య నివారణ మండలి పర్యావరణ ఇంజనీర్ మహ్మద్ నజీనా బేగం తదితరులు పాల్గొన్నారు.పర్యావరణ మానవ సమాజ భద్రత బాధ్యత ఫౌండేషన్ ప్రతినిధులు కూడా ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

ADITYA BIRLA CAPITAL FINANCE

Regd Office: Indian Rayon Compound, Veraval, Gujarat - 362 266 | (T) +91-22-6723 9101 | (Toll free) 1800 270 7000 | CIN: L64920GJ2007PLC058890 | www.adityabirlacapital.com

**ఋణ ఖాతాను(లు) మోసపూరితమైనది(వి)గా ప్రకటించడానికి/వర్గీకరించడానికి చిట్టచివరి నిర్దేశాన్ని జారీచేయడానికి నోటీసు**

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లి. వెబ్ సైట్ **https://www.adityabirlacapital.com/**. పైన అందుబాటులో ఉన్న ఈ తరువాతి లింక్ **https://abcf.financial/Final-Order** లో తెలియపరచబడిన ఋణగ్రహీతలకు చిట్టచివరి నిర్దేశం జారీచేయబడుతున్నది.

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ ("ABCL") (ఇంతకు మునుపు ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ("ABFL") గా పిలువబడేది) ద్వారా నిర్వహించబడిన అన్వేషణల సమయంలో, పైన హైపర్ లింక్లో తెలియపరచబడిన పేరులో ఉన్న ఋణగ్రహీతలైన మీరు ABCL నుండి వ్యక్తిగత ఋణాన్ని లభ్యం చేసుకుంటున్నప్పుడు ఋణాన్ని పొందడానికి తప్పుడు మరియు సృష్టించబడిన దస్తావేజులను ఉపయోగించి మోసాన్ని నిర్వర్తించారని వెలుగులోనికి వచ్చింది.

ఋణగ్రహీతలను సంభోదిస్తూ ఇచ్చిన షో కాజ్ నోటీసులు ABCL వారి వెబ్ సైట్ అంటే **https://abcf.financial/fraudawareness** పైన 17 జూన్ 2025 తేదీ నాడు ప్రచురించబడ్డాయి, దీనికి రిఫరెన్స్ కూడా జాతీయ వార్తా పత్రికలో మరియు మీ ప్రాంతం/రాష్ట్రం యొక్క స్థానిక వార్తా పత్రికలో కూడా 30 జూన్ 2025 తేదీన ప్రచురించబడినది. షో కాజ్ నోటీసులకు ప్రతిస్పందించడానికి 21 రోజుల తగినంత సమయం ప్రదానం చేయబడినా కూడా మీ నుండి ఎలాంటి ప్రతిస్పందన అందుకోబడలేదు.

ఈ తీవ్రమైన ఉల్లంఘనలకు అనుగుణంగా, తక్షణమే అమలయ్యేలా మీ ఋణ ఖాతా మోసపూరితమైనదిగా ప్రకటించడం మాకు తప్పనిసరి అయింది. మీ పేర్కొనబడిన ఖాతా మూసివేతకు పర్యవసానంగా, ఏదైనా కూడబడిన వడ్డీ, ఫీజులు మరియు జరిమానాలతో సహా బకాయి ఉన్న గడువుకు వచ్చిన డబ్బులను సంపూర్ణంగా పదిహేను రోజుల లోపల చెల్లించవలసినదిగా మీకు ఇందు మూలంగా తెలియపరచబడుతున్నది. ఈ తిరిగి చెల్లింపు డిమాండుకు అనువర్తన చేయడంలో విఫలమయినట్లయితే, చట్టపరమైన చర్యకు తదుపరి దారితీయవచ్చును, దీనిలో వసూలు చేసే ప్రక్రియలు, క్రెడిట్ బ్యూరోలకు నివేదించడం మరియు సంభావ్య నేరపూరిత ఛార్జీలకు దారితీయడం కూడి ఉండవచ్చును. ఒకసారి పూర్తి చెల్లింపును అందుకున్నట్లయితే, మీ ఋణ ఖాతా చివరకు మూసివేయబడుతుంది మరియు ముగించినట్లుగా ధ్రువీకరణ మీకు జారీ చేయడం జరుగుతుంది.

న్యాయపరమైన పర్యవసానాలకు గురికాకుండా ఉండడానికి ఈ విషయాన్ని తీవ్రతతో దయచేసి పరిగణించగలరు.

భవదీయుడు,
**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లి. తరపున**
**సంతకం/-**
సంతకం చేయడానికి అధీకృతం చేయబడిన వారు

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
ప్రచురించే తేది : 27 ఆగస్టు, 2025

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

NIWAS HOUSING FINANCE

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంథేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంథేరీ (ఈస్ట్), ముంబై-400093

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద ప్రకటన**

NHFPL ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసిత గృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ / RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. అందువలన NHFPL సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణ బకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణ బకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇవ్వునది ఏమనగా వారికి ఎదురుగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే NHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరికి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం / రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీతలు/హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం |
|---|---|---|---|---|
| 1. | కడప LNCUDLAP-03230032757 | 1. పద్మావతి నిడిగింటి (రుణగ్రహీత) 2. మధుసూదన్ నిడిగింటి (సహ-రుణగ్రహీత) | 14-ఆగస్టు-2025 | రూ.1032123/- (రూపాయలు పది లక్షల ముప్పై రెండు వేల ఒక వంద ఇరవై మూడు మాత్రమే) |
| | ఆస్తి వివరణ: సర్వే నం. 754/1, డి.నం. 7/713-3, కార్పొరేషన్ డి.నం. 42/713-3-1 అసెస్‌మెంట్ నం. 10131040749, మృత్యుంజయకుంట, కడప మునిసిపల్ కార్పొరేషన్, కడప అర్బన్ సబ్ డిస్ట్రిక్ట్, వైయస్ఆర్ జిల్లా ఏపీ పిన్ కోడ్ 516001 కింది సరిహద్దులు ఉత్తరం- ఇతరుల ఇల్లు, దక్షిణం-రోడ్డు, పశ్చిమం- నం. 42/713-2-2, తూర్పు- నం. 42/713-3-1-1 ఐటెమ్ నం.1 యొక్క కొలతలు తూర్పు నుండి పడమర 5 అడుగులు లేదా 1.52 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం-9.25 అడుగులు లేదా 2.82 మీటర్లు మొత్తం వైశాల్యం 5.13 చ. గజాలు ఐటెమ్ నెం.2 యొక్క కొలతలు తూర్పు నుండి పడమర-22.75 అడుగులు లేదా 6.93 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 9.25 అడుగులు లేదా 2.82 మీటర్లు మొత్తం వైశాల్యం 23.38 చదరపు గజాలు వస్తువు నెం.3 యొక్క కొలతలు తూర్పు నుండి పడమర ఉత్తరం వైపు-25 అడుగులు లేదా 7.62 మీటర్లు, తూర్పు నుండి పడమర దక్షిణం వైపు- 27.75 అడుగులు లేదా 8.63 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం- 26.5 అడుగులు లేదా 8.08 మీటర్లు మొత్తం వైశాల్యం 77.69 చదరపు గజాలు ఐటెమ్ నెం.4 యొక్క కొలతలు తూర్పు నుండి పడమర 25 అడుగులు లేదా 7.62 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం-13 అడుగులు లేదా 3.96 మీటర్లు మొత్తం వైశాల్యం 36.11 చదరపు గజాలు గజాలు ఐటెమ్ నెం.5 యొక్క కొలతలు తూర్పు నుండి పడమర వరకు ఉత్తరం వైపు 29.5 అడుగులు లేదా 8.92 మీటర్లు తూర్పు నుండి పడమర వరకు దక్షిణం వైపు 25 అడుగులు లేదా 7.62 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 15 అడుగులు లేదా 4.57 మీటర్లు మొత్తం వైశాల్యం 46.20 చదరపు గజాలు మొత్తం భూమి విస్తీర్ణం 187.56 చదరపు గజాలు, నిర్మాణ ప్రాంతం Gf: 1632 చదరపు అడుగులు | | | |
| 2. | కడప LNCUDLAP-07230033152 | 1. కనగల జయరామ్ (రుణగ్రహీత) 2. కనగల గంగమ్మ (సహ-రుణగ్రహీత) | 14-ఆగస్టు-2025 | రూ.883320/- (రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై మూడు వేల మూడు వందల ఇరవై మాత్రమే) |
| | ఆస్తి వివరణ: సర్వే నెం.99, విస్తీర్ణం 323.35 చదరపు గజాలు వార్డ్ నెం.91, హరిజనవాడ, మామిళ్లపల్లి, కడప-516004, Ap స్టేట్ డోర్ నెం.91/124-1, 91/124 కలిగిన ఆస్తి మొత్తం అదంతా. కింది సరిహద్దులు ఉత్తరం- కనగల సుబ్బరామయ్య ఇల్లు, దక్షిణం- కనగల నాగరాజు ఇల్లు, పశ్చిమం- నాగలరపు నరసమ్మ ఇల్లు, తూర్పు- రోడ్డు కొలత: తూర్పు నుండి పడమర: 35.2 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం: పశ్చిమం వైపు 83.10 అడుగులు మొత్తం భూమి విస్తీర్ణం: 122.17 చదరపు గజాలు. నిర్మాణ ప్రాంతం: భౌగోళిక విస్తీర్ణం: 360 చదరపు అడుగులు. | | | |
| 3. | కడప LNCUDLAP-09230035257 | 1. రవి మండి (రుణగ్రహీత) 2. మండ చందు కుమార్ (సహ-రుణగ్రహీత) | 14-ఆగస్టు-2025 | రూ.484452- (రూపాయలు నాలుగు లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల యాభై రెండు మాత్రమే) |
| | ఆస్తి వివరణ: సర్వే నెం. 434-3, 92 చదరపు గజాలు విస్తీర్ణంలో ఉన్న ఎస్ నం.434-3, డి నెం. 21-66, రామాపురం మండలం, రాచ పల్లి గ్రామం, లక్కీ రెడ్డి సబ్ డివిజన్, అన్నమయ్య జిల్లా-516504 కలిగిన ఆస్తి మొత్తం అదంతా. కింది సరిహద్దులు ఉత్తరం-చంద్ర శేఖర్ ఇల్లు, దక్షిణం-ఎం.రమేష్ ఇల్లు, పశ్చిమం-రోడ్డు, తూర్పు-నాగ సేహంలు ఇల్లు కొలతలు తూర్పు-పడమర వైపు-23 అడుగులు, ఉత్తరం-దక్షిణం-36 అడుగులు మొత్తం భూమి విస్తీర్ణం:92 చదరపు గజాలు | | | |
| 4. | కడప LNCUDLAP-09230035670 | 1. గంగాధర్ బలిపోగు (రుణగ్రహీత) 2. గజ్జల సంధ్య (సహ-రుణగ్రహీత) | 14-ఆగస్టు-2025 | రూ.647965/- (రూపాయలు ఆరు లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల అరవై ఐదు మాత్రమే) |
| | ఆస్తి వివరణ: సర్వే నెం.434-3, విస్తీర్ణం 101 చదరపు గజాలు సర్వే నెం.434-3, డోర్ నెం.21-65 లక్కిరెడ్డిపల్లి సబ్ డివిజన్, రామాపురం, మండలం, రాచ పల్లి గ్రామం, అన్నమయ్య జిల్లా-516268 కలిగిన ఆస్తి మొత్తం అదంతా. కింది సరిహద్దులు - ఉత్తరం- నాగయ్య ఇల్లు, దక్షిణం- వెంకటేశ్వరి ఇల్లు, తూర్పు- రోడ్డు, పశ్చిమం- గంగయ్య ఇల్లు కొలతలు తూర్పు- పడమర వైపు-38.5 అడుగులు, ఉత్తరం- దక్షిణం వైపు 23.6 అడుగులు మొత్తం భూమి విస్తీర్ణం: 101 చదరపు గజాలు నిర్మాణ ప్రాంతం 600 చదరపు అడుగులు | | | |
| 5. | కడప LNCUDLAP-04240043095 | 1. కసువు పవన్ కుమార్ (రుణగ్రహీత) 2. పల్లెమ్ రోజ (సహ-రుణగ్రహీత) | 14-ఆగస్టు-2025 | రూ.612265/- (రూపాయలు ఆరు లక్షల పన్నెండు వేల రెండు వందల అరవై ఐదు మాత్రమే) |
| | ఆస్తి వివరణ: సర్వే నం. 404/11a1, డి.నం. 13 కమలాపురం గ్రామ పోలం, కమలాపురం నగర పంచాయతీ & సబ్ డివిజన్ కడప- జిల్లా పిన్ కోడ్ 516289, 53.6 చదరపు గజాల విస్తీర్ణం నిర్మాణం 352 -చదరపు అడుగులు Rcc కలిగిన ఆస్తి మొత్తం అదంతా. సరిహద్దులు తూర్పు- రాస్తా, పశ్చిమం: గనరి సుబ్బన్న స్థలం, ఉత్తరం: గడిదేల అయ్యవరమ్మ స్థలం, దక్షిణం: బోడిపెల రెడ్డమ్మ ఇల్లు కొలతలు: ఉత్తరం వైపు తూర్పు- పడమర: 22 అడుగులు లేదా 6.7 మీటర్లు, దక్షిణం వైపు తూర్పు-పడమర: 22 అడుగులు లేదా 6.7 మీటర్లు, తూర్పు వైపు ఉత్తరం-దక్షిణం- 16 అడుగులు లేదా 4.8 మీటర్లు, పశ్చిమం వైపు ఉత్తరం-దక్షిణం 16 అడుగులు లేదా 4.8 మీటర్లు మొత్తం భూమి 53.6 చదరపు గజాలు | | | |

ప్రదేశం : కడప, ఆంధ్రప్రదేశ్
తేదీ : 27.08.2025

సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.

-వాల్టర్ స్కాట్

# తపాల సేవలకు మంగళం!


అనుకోకుండా ఇప్పుడు తపాల శాఖ మళ్లీ రోడ్డెక్కుతోంది. విమానం ఎక్కలేని తపాలా సంచులు తపాల కార్యాలయాల్లోనూ, విమానాశ్రయాల్లోనూ పడిగాపులు పడి ఎదురుచూస్తున్నాయి. అమెరికాకు పోస్టల్ సేవలను భారత ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపి వేసింది. ఆగస్టు 29 నుంచి 100 డాలర్లకుపైగా విలువున్న బహుమతులు, లేఖలు, డాక్యుమెంట్లపై సేవలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన మేరకు అధిక సుంకాలు వడ్డిస్తాయి. జులై 20న అమెరికా జారీ చేసి కార్య నిర్వాహక ఉత్తర్వు మేరకు అంతర్జాతీయ పోస్టల్ నెట్‌వర్క్, అమెరికా కస్టమ్స్ సరిహద్దు రక్షణ (సిబిపి) విభాగాలు ఆమోదించిన క్వాలిఫైడ్ పార్టీల ద్వారా వస్తువులను రవాణా చేసే సంస్థలే సుంకాలు వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లించాలి. ఈ సుంకాల వసూళ్ల ప్రక్రియపై పూర్తిస్థాయి స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో అమెరికా విమానయాన సంస్థలు భారత్‌వైపు నుంచి తపాల పార్శిళ్లు, లేఖలను స్వీకరించలేదు. ఇప్పు డొచ్చిన తంటా అంతా ట్రంప్ విధానంపై స్పష్టత లేనందునే. ఇదిలా ఉంటే స్వదేశంలో తపాలాశాఖలో సంస్కరణలు కూడా సామాన్య ప్రజలకు అర్థంకాకుండా ఉన్నాయి. నిత్యం తపాలా సేవలు నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్న చందాన మారి పోస్టాఫీసులవైపు చూసేవారే తక్కువయ్యారు. కేవలం రికార్డుల్లో నమోదవ్వాల్సిన రిజిష్టర్డ్ పోస్టులు, లీగల్ నోటీసులు, రిజిస్టర్ పార్శిల్స్‌కోసం మాత్రమే న్యాయవాది కార్యాయాలు, వివిధ ప్రభుత్వ సంస్థలు మాత్రమే అటువైపు తొంగిచూస్తాయి. అయినా ప్రస్తుత కాలంలో సర్వర్ డౌన్ అన్న పేరిట సర్వీసులు సక్రమంగా అందించలేకపోతుండటం విచారకరం. తాజాగా ఈ మెయిల్, వాట్సాప్‌లు ఫోన్లలోనే అందుబాటులోకి రావడం, యుపిఐ చెల్లింపు సదుపాయం ఉండడంతో మనీ ఆర్డర్లు సేవలు కూడా మటుమాయమయ్యాయి. డబ్బుల చేరవేత, పుస్తకాల అందచేత, వంటి వారికి ప్రత్యామ్నాయ మార్గాలు రావడంతో పోస్టాఫీసు సందర్శకులు చాలా తగ్గిపోయారు. ఈ రీత్యా తపాల సంస్థ తన రూపురేఖలు మార్చుకోవాల్సిన అగత్యం ఏర్పడింది. ఇకపై ఉత్తరాల పెట్టెలు కనిపించవు. అయితే ఆ శాఖ వివరణలో పోస్టాఫీసుల వద్ద బాగా ప్రాముఖ్యత గలసెంటర్లలో మాత్రమే పోస్ట్‌బాక్స్‌లుంటాయి. ప్రైవేట్ కొరియర్లకు ఛార్జీలు ఎక్కువైనా, రక్షణ చేరవేతలో తపాలా శాఖ వారి సేవలలో పోల్చి చూస్తే కాస్త బెటర్ అనే పరిస్థితి ఉన్నందున జనం దృష్టి అటువైపు పడింది. తాజాగా డిజిటలైజేషన్ అందిపుచ్చుకోవాలనే తపనలో వడివడి అడగులు లేయడానికి బదులు తప్పటడుగులు వేస్తోందని జనం నుంచి విమర్శ కూడా ఉంది. కారణం పోస్టల్ సర్వీసుల పునర్వ్యవస్థీకరణ జరిగినా ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలో సరైన సదుపాయం లేక రిజిస్టర్డ్ సర్వీసులు కూడా సక్రమంగా చేయలేకపోతున్నాయి. ఒకవేళ ఈసర్వీసుల ఆధునికత కోసం కొత్తగా యువతకు ఉద్యోగాలు ఆస్కారం లభించినా సర్వీసులు మెరుగుపరుచుకోలేకపోతోంది. అక్నాలెడ్జిమెంటు జతపడే రిజిస్టర్ కవర్లు, పార్శిల్స్ పద్ధతి దాదాపు ఎత్తివేసినట్లే. దాదాపు ఈ సర్వీసులు కొత్త రూపం సంతరించుకుంటున్నాయనే చెప్పాలి. దేశ వ్యాప్తంగా ఎక్కడనుంచి ఎక్కడికి వెళ్లాలన్నా ఎంతో భద్రతగా చెక్కులు, డ్రాఫ్టులు, అతిముఖ్యమైన డాక్యుమెంట్లను చేరవేసే సర్వీసుగా రిజిస్టర్ పోస్టులుండేవి. దానికి అనుబంధంగా వచ్చిన 'స్పీడ్‌పోస్టు'ను కూడా ఇప్పుడు రిజిస్టర్ పోస్టును తోసిరాజని దాని స్థానంలో కూర్చోంది. ముద్రణా పుస్తకాలు, పత్రాలను చేరవేసే బుక్‌పోస్ట్‌కు గతేడాది మంగళం పాడారు. సాధారణ పోస్టుకన్నా అత్యవసరంగా చేర్చేందుకని కొన్ని దశాబ్దాల నాడు ప్రవేశపెట్టిన ఎక్స్‌ప్రెస్ డెలివరీ ఎప్పుడో ఆగిపోయింది. తంతితపాల కలిసి ఉన్నప్పుడు టెలిగ్రామ్‌లంటేనే 'మోర్స్‌'కీ చప్పుడు విన పడితేనే సమాచారం ఇటు నుంచి అటు చేరేవే కాదు. ఎలక్ట్రానిక్ విప్లవం వచ్చాక తంతితపాలా శాఖలో ఆధునిక సేవలు మొదలయ్యాయానుకున్నా తపాలా సిబ్బంది వాటిని చేరుకోలేకపోతున్నారనే అపప్రథ ఉండేది. తంతి శాఖ ఎప్పుడో విడిపోయింది. వినియోగదారునికి సరైన సేవలందించలేక చతికిలపడిపోయింది. దాంతో వారి వేగాన్ని ప్రైవేట్‌సంస్థలు అందుకొని వేగాతివేగంగా సర్వీసు ప్రొవైడర్లుగా మారి కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నా. అప్పట్లో బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ సర్వీసుల్లో దొంగ కనెక్షన్లు, టెలిఫోన్ వైర్ల దొంగతనం విచ్చలవిడిగా జరిగినా నష్టాలు వచ్చేవికావు. కానీ యాజమాన్య నిర్వహణ లోపంలో టెలిఫోన్ సేవలు చేజార్చుకున్నారు. అలా తంతి తపాలాలు శాశ్వతంగా దూరమయ్యాయి. తపాలా కార్యక్రమాల విస్తరణ, అభివృద్ధి, ప్రక్షాళన, ప్రజలకు మరింత అందుబాటులో ఉంచే విధంగా పునరేకీకరణ లాంటి ప్రయత్నాలలో మళ్లీ ఇప్పుడు పోస్టాఫీసులను భూస్థాపితం చేసిన సంవత్సరంగా చెప్పుకోవచ్చు. తపాలా బట్వాడా కోసం నియమిత సిబ్బందిని కూడా తగ్గిస్తున్నారు. సుదీర్ఘ చరిత్ర ఉన్న తపాలా శాఖకు కొత్తరూపం రావడం మంచిదే. అయినా గతంలో అందరికీ అందుబాటులో ఉన్నాయనుకున్న సౌకర్యాల కుదింపు వినియోగదారులు జీర్ణించుకోలేకపోతున్నారు. బ్రిటిష్ వారి కాలంలో గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్ 1776 మార్చిలో తంతితపాలా శాఖ ఏర్పడింది. అప్పట్నించి అంచెలంచెలుగా దినదిన ప్రవర్థమానమై విస్తరించింది. పొదుపు ఖాతాలకు తపాలా శాఖ పెట్టిందిపేరు. డిజిటల్ ఎలక్ట్రానిక్ సాంకేతికతతో విస్తరించే ప్రతి సంస్కరణను ఆహ్వానించాల్సిందే. తపాలా సేవలలో ఎన్నో అద్భుతాలు వింటుంటాము. ఇన్ని వైభవాలున్న తపాలా సేవలు అధునాతన సంస్కరణలతో ద్విగుణీకృతం కావాల్సి ఉంది.

అదృష్టం తనంతా తానుగా వచ్చి తలుపు తడుతుందని అందరూ చెప్తుంటారు. అది అవకాశం రూపంలో ఉంటుంది. దాన్ని వెంటాడు. సొంతం చేసుకో!



జాన్ వాట్సన్

ఒక వ్యక్తి పవిత్రమైన ఆలోచనలతో మాట్లాడినా, లేక పనిచేసినా ఎప్పటికీ అతనిని విడువని నీడలాగా ఆనందం అతని వెన్నంటే ఉంటుంది.



గౌతమబుద్ధుడు

# శిక్షణ లేకనే నిరుద్యోగులకు కష్టాలు!

**మన విద్యా విధానం లోపాలను బయటపెడుతోంది. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా శిక్షణ అందించకపోవడం వల్ల ఈ సమస్య మరింత పెరుగుతోంది. విద్యార్థులు కూడా తాము నేర్చుకుంటున్న దాన్ని వృత్తిలో ఎలా ఉపయోగించుకోవాలో అన్వయించుకోలేకపోతున్నారు. దీని వలన విద్యాకాలం తర్వాత కూడా వారు తిరిగి కోచింగ్ సెంటర్లకు లేదా ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్లకు వెళ్లాల్సి వస్తోంది. మన విద్యా విధానం చాలా వరకు పుస్తకాలకే పరిమితమైపోయింది. కోర్సులు రూపకల్పనలో ఉద్యోగ అవకాశాలను పట్టించుకోకపోవడం వల్ల విద్యార్థులు మార్కులు తెచ్చుకున్నా, వృత్తిపరమైన అవకాశాలుదొరకడం లేదు. పాత సిలబస్ ఆధారంగా బోధించడం వల్ల కొత్త టెక్నాలజీలు, పరిశ్రమలో జరుగుతున్న మార్పులు విద్యార్థులకు తెలియవు. ఇంతకీ, చాలామంది విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు.**

సోరుపాక అనిల్ కుమార్

విద్య అంటే వెలుగు అని మనం తరతరాలుగా నమ్ముతూ వచ్చాం. చదువుకున్నవాడికి ఉద్యోగం వస్తుంది, గౌరవం వస్తుంది, కుటుంబానికి సంతోషం వస్తుందని ప్రతి ఇంటిలోనూ తల్లిదండ్రులు కలలు కంటారు. కానీ ఈ కాలంలో ఆ కలలు చాలావరకు చీకటిలో కలిసిపోతున్నాయి. చదువుకున్నా కూడా ఉద్యోగం దొరకని పరిస్థితి ప్రతి ఇంటి గడపను తట్టిపోతుంది. ఒకవైపుడిగ్రీలు, పీజీలు, ఎంబీఏలు, ఇంజినీరింగ్, మెడిసిన్, పీహెచ్.డీలు పూర్తిచేసిన యువత ఉత్సాహంగా బయటకు వస్తుంటే, మరోవైపు వారికి తగిన అవకాశాలు లేక నిరుద్యోగుల బాటలో నడవాల్సిన పరిస్థితి వస్తోంది. ఈసమస్య వ్యక్తిగతంగా ఒకరి జీవితాన్ని మాత్రమేకాదు, మొత్తం దేశ ఆర్థికవ్యవస్థను, సమాజాన్ని కూడా కుదిపేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం లక్షలాది మంది యువత రాత్రింబవళ్లు కష్టపడతారు. కాని, సంవత్సరాల తరబడి కొత్త నోటిఫికేషన్లు రావడం లేదు. వచ్చినా కూడా కోర్టు కేసులు, సాంకేతిక లోపాలు, అవినీతి కారణంగా ఆ నియామకాలు ఆగిపోతున్నాయి. పరీక్షలు రాసిన యువత ఫలితాల కోసం నెలల తరబడి ఎదురు చూస్తుంటారు. కొందరికి వయసు పైబడిపోతుంది, మరికొందరు నిరుత్సాహంతో అవకాశాలు వదులుకుంటారు. ప్రభుత్వంలో ఖాళీలున్నా కూడా వాటిని భర్తీ చేయడంలో స్పష్టత లేకపోవడం మరో సమస్య. కొన్నిసార్లు రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు నోటిఫికేషన్లు ఇస్తూ ప్రజలను మోసం చేస్తాయి. పరీక్షలు పూర్తవ్వగానే కొత్త కేసులు రావడంతో ఆ నియామకాలు స్తంభించిపోతాయి. ఈ పరిస్థితి యువత జీవితాలను మాత్రమేకాదు, సమాజంలోని సామర్థ్యాన్ని కూడా వృథాచేస్తుంది. నిరుద్యోగం పెరగడంతో సామాజిక సమస్యలు కూడా ఉధృతమవుతాయి. ప్రభుత్వ నియామకాలు సమయానికి జరిగిఉంటే, వేలాది కుటుంబాలు ఆర్థికంగా బలపడేవి. కానీ ఆలస్యం వల్ల భవిష్యత్తు పాడవుతోందనే అసహనం పెరుగుతోంది. ప్రైవేట్ రంగం యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నా, వాటి నాణ్యత ప్రశ్నార్థకమే. చాలా సంస్థలు ఉద్యోగులను తక్కువ జీతాలతో ఎక్కువ గంటలపాటు పని చేయిస్తాయి. భద్రతా హామీలు లేకుండా కాంట్రాక్టు ఆధారంగా నియమిస్తారు. ఒక ఉద్యోగి తప్పు చేస్తే వెంటనే తొలగిస్తారు. ఎలాంటి రక్షణ ఉండదు. ఆరోగ్య భీమా, పింఛన్ వంటి సదుపాయాలు చాలా అరుదుగా ఉంటాయి. ఇంత తక్కువ జీతాలతో జీవన ఖర్చులు భరించలేక యువత ఋణాల బారిన పడుతున్నారు. కొంతమంది నైపుణ్యానికి తగిన వేతనం పొందక నిరుత్సాహపడుతున్నారు. కార్పొరేట్ కంపెనీలు ఎక్కువ లాభాలు సంపాదించినా ఉద్యోగులకు తగిన వాటా ఇవ్వడం లేదు. అదనంగా, రాత్రి పూటలు, టార్గెట్లు, ఒత్తిడి కారణంగా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఉద్యోగ భద్రత లేకపోవడం వలన రేపటికి ఏమవుతుందో అన్న భయం ఎప్పుడూ వెంటాడుతోంది. ఈ దోపిడి పరిస్థితి యువతను మరోసారి ప్రభుత్వ ఉద్యోగాలవైపు తిరిగి పరుగెత్తేలా చేస్తోంది. మన విద్యార్థులు పుస్తక చదువులో మెరుగ్గా ఉన్నా, పరిశ్రమలకు కావాల్సిన ప్రాక్టికల్ నైపుణ్యాలు చాలావరకు లోపిస్తున్నాయి. యంత్రాలు, టెక్నాలజీ, ప్రాజెక్టు అనుభవం లాంటివి చాలా మందికి ఉండవు. ఫలితంగా, ఉద్యోగ ఇంటర్వ్యూలలో వెనుకబడిపోతున్నారు. ఇంజనీరింగ్ లేదా డిగ్రీ పూర్తిచేసినప్పటికీ, వర్క్‌ప్లేస్‌లో అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్,



టీమ్‌వర్క్, ప్రాబ్లమ్ సాల్వింగ్ సామర్థ్యాలు తక్కువగా ఉంటాయి. కొన్ని సంస్థలు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగులను తయారు చేసుకుంటున్నా, అంతవరకు యువతకు అవకాశాలు దొరకడం లేదు. నైపుణ్యలోటు వల్ల చాలా సార్లు బాహ్య రాష్ట్రాల నుండి లేదా విదేశాల నుండి నిపుణులను కంపెనీలు తీసుకువస్తున్నాయి. ఇది మన విద్యా విధానం లోపాలను బయటపెడుతోంది. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా శిక్షణ అందించకపోవడం వల్ల ఈ సమస్య మరింత పెరుగుతోంది. విద్యార్థులు కూడా తాము నేర్చుకుంటున్న దాన్ని వృత్తిలో ఎలా ఉపయోగించుకోవాలో అన్వయించుకోలేకపోతున్నారు. దీని వలన విద్యాకాలం తర్వాత కూడా వారు తిరిగి కోచింగ్ సెంటర్లకు లేదా ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్లకు వెళ్లాల్సి వస్తోంది. మన విద్యా విధానం చాలా వరకు పుస్తకాలకే పరిమితమైపోయింది. కోర్సులు రూపకల్పనలో ఉద్యోగ అవకాశాలను పట్టించుకోకపోవడం వల్ల విద్యార్థులు మార్కులు తెచ్చుకున్నా, వృత్తిపరమైన అవకాశాలుదొరకడం లేదు. పాత సిలబస్ ఆధారంగా బోధించడం వల్ల కొత్త టెక్నాలజీలు, పరిశ్రమలో జరుగుతున్న మార్పులు విద్యార్థులకు తెలియవు. ఇంతకీ, చాలా మంది విద్యార్థులు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. కొన్నిసార్లు నిరుపయోగమైన కోర్సులు కూడా నడుస్తూనే ఉన్నాయి. విద్యార్థులకు వృత్తి శిక్షణ, స్టార్టప్ ప్రోత్సాహం, పరిశ్రమలతో అనుసంధానం వంటి అంశాలు చాలా తక్కువ స్థాయిలో మాత్రమే అమలవుతున్నాయి. ఫలితంగా, విద్య పూర్తి చేసినా వారి చేతిలో సరైన పనులు ఉండడం లేదు. మరోవైపు, ప్రభుత్వ విధానాలు కూడా సమయానికి మార్పులు చేయకపోవడం వల్ల ఈ లోపాలు కొనసాగుతున్నాయి. ఒక కోర్సు చదివిన విద్యార్థి ఆ రంగంలో పని దొరకక, వేరే రంగాల్లో తక్కువ వేతనాలతో పని చేయాల్సి వస్తోంది. ఇది విద్యార్థులలో నిరాశను పెంచుతుంది. ప్రభుత్వం ఏ దేశానికైనా ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఆధారం. కానీ, మన రాష్ట్రంలో, దేశంలో వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు సంవత్సరాల తరబడి భర్తీ చేయకుండా ఉంచడం వలన నిరుద్యోగులలో ఆందోళన పెరిగింది. పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత, ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత, కార్యాలయాల్లో సిబ్బంది కొరత వల్ల ప్రజా సేవలు దెబ్బతిన్నాయి. ఖాళీలు ఉన్నా వాటిని భర్తీ చేయకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం వల్ల నాణ్యత తగ్గి, నిరుద్యోగులకు శాశ్వత ఉపాధి దొరకడం లేదు. పారదర్శకమైన రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఉండకపోవడం, పరీక్షలలో ఆలస్యం, కోర్టు కేసులు, అవినీతి కారణంగా విద్యార్థుల జీవితాలు ఇబ్బందులకు గురవుతున్నాయి. ప్రభుత్వం ఖాళీల సంఖ్యను స్పష్టంగా ప్రకటించి, సమయానికి నోటిఫికేషన్లు విడుదల చేసి, పారదర్శకంగా నియామకాలు జరపాలి. అనేకమంది ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఇతరకోర్సులు చదివి ప్రైవేట్‌రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. కానీ అక్కడ జీతాలు తక్కువగా, పని గంటలు ఎక్కువగా ఉండటం, ఉద్యోగ భద్రత లేకపోవడం ప్రధాన సమస్య. చాలా కంపెనీలు ఫ్రెషర్స్‌కు కేవలం కొన్ని వేల రూపాయలే ఇస్తాయి. ఇది వారికష్టానికి సరిపోదు. అందువల్ల చాలామంది నిరుత్సాహానికిలోనై, నిరుద్యోగుల్లాగే తిరుగుతున్నారు. ప్రైవేట్‌రంగంకూడా ఉద్యోగులను కేవలం శ్రమ శక్తిగా కాకుండా మానవ వనరులుగా చూడాలి. వారి నైపుణ్యాలకు తగ్గజీతాలు ఇవ్వాలి. సెక్యూరిటీ, పీఎఫ్, ఇన్సూరెన్స్, ప్రమోషన్ అవకాశాలు కల్పించాలి. నేటి నిరుద్యోగ సమస్యలో పెద్ద కారణం మన విద్యావ్యవస్థ. హెల్త్‌కేర్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ మార్కెటింగ్ వంటి రంగాల్లో ఉద్యోగాలు పెరుగుతున్నాయి. కానీ మన కాలేజీల్లో ఆ కోర్సులు చాలాపరిమితంగా ఉన్నాయి. అందువల్ల విద్యావ్యవస్థను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. యువత కేవలం ఉద్యోగాలకోసం కాకుండాస్వయం ఉపాధి, స్టార్టప్‌లు, నైపుణ్యాభివృద్ధి వైపుదృష్టి సారించాలి. యువతలో చాలా మంది కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడుతున్నారు. కానీ వాస్తవానికి ప్రతిఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం దొరకదు. కాబట్టి యువత తనఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి. కొత్త తరహా ఉపాధిఅవకాశాలను అన్వేషించాలి. ●

# మట్టి గణపతే మన పర్యావరణ హితుడు

డాక్టర్ మోటె చిరంజీవి

వినాయక చవితి సందర్భంగా ఇళ్లల్లో కొలువుదీర్చే గణపయ్యలను ముఖ్యంగా విద్యావంతులు, పర్యావరణ ప్రేమికులు మట్టితో చేసిన విగ్రహాలనే కొలువుదీర్చి పూజలు చేస్తున్నారు. అందువల్ల వివిధ రాష్ట్రాలలో, జిల్లాలో, వివిధ ప్రాంతాల్లో కళాకారులు మట్టితో చిన్న విగ్రహాలను తయారు చేస్తున్నారు. ప్రస్తుతం వినాయక చవితి పండుగకు అతి తక్కువ సమయం ఉండటంతో వ్యాపారులు మట్టితో తయారు చేసిన విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు. మట్టితో తయారు చేసే విగ్రహాలకు మంచి డిమాండ్ కూడా ఉంది. మట్టికి, మనిషికి విడదీయరాని బంధం ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే మానవ మనుగడ ప్రకృతితో ముడిపడి వుంది. ప్రకృతి ఆరాధనతో మొదలైన పూజలు ఇప్పుడు విగ్రహ ఆరాధన వరకు వచ్చాయి. సాధారణంగామిగతా దేవతామూర్తుల విగ్రహాలను కళాకారులు రాయితో మలుచుతారు. అయితే వినాయక చవితి ఉత్సవాల అనంతరం స్వామివారి విగ్రహాన్ని నిమజ్జనం చేయాల్సి వున్నందున కళాకారులు సులువుగా విగ్రహాలను తయారు చేసేందుకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో గణపయ్య విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇటీవల కాలంలో విగ్రహాల ఏర్పాటు సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. వేల సంఖ్యల్లో పెద్ద విగ్రహాలను మండపాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ విగ్రహాల వల్ల పర్యావరణానికి పెనుముప్పు సంభవించే ప్రమాదముందని విద్యావంతులు, పర్యావరణ ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన ఎత్తయిన విగ్రహాలు నీటిలో కరిగి దానినుంచి వెలువడే వ్యర్థాలతో ఆయా చెరువులు పూర్తిగా కలుషితం కావడం ఎంతో దారుణం. ఆ నీటిలో ఆవాసాన్ని ఏర్పరచుకున్న చేపలు, చిన్న చిన్న జీవులు, ఆ చెరువు నీటిని తాగేందుకు దిగివచ్చే పక్షులు, ఇలా ఆ నీటితో ప్రత్యక్షంగా సంబంధమున్న జీవుల మనుగడ ప్రశ్నార్థంగా మారుతుంది. దేశ వ్యాప్తంగా ప్రతిష్టించిన విగ్రహాలలో దాదాపు ప్లాస్టర్ పారిస్ విగ్రహాల సంఖ్య అధికంగా ఉంది. ఉత్సవాల అనంతరం ఎంతో అట్టహాసంగా సాగిన నిమజ్జనం తర్వాత ఆయా చెరువుల్లో చెత్తను వెలికి తీయడం పెద్ద పని. దాని ప్రకారం గత



ఏడాది కంటే ఈ ఏడాది విగ్రహాల కంటే వ్యర్థాలు బాగా పెరిగినట్టుగా చెబుతున్నారు. నిమజ్జనం చేసిన విగ్రహాలతో పాటు పూజలో వినియోగించిన సామగ్రిని కూడా చెరువులోనే వేస్తారు భక్తులు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ అనగా పీఓపీ విగ్రహాల వల్ల నీటి కాలుష్యం, ఆక్సిజన్ స్థాయిలు తగ్గడం, జలచరాలకు హాని, మట్టి ఆరోగ్యం దెబ్బతినడం వంటి పర్యావరణ నష్టాలు ఉన్నాయి. పర్యావరణానికి హాని కలిగించే ఈ పదార్థాన్ని వాడకుండా, సంప్రదాయ మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని అధికారులు, పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు. మట్టి గణపతిని పూజించటంలో యోగశాస్త్ర రహస్యాలు కూడా ఉన్నాయి. మానవ శరీరంలో ఉండే షట్చక్రాల్లో మొదటిది మూలాధార చక్రం. ఇది వెన్నుపూస ప్రారంభంలో ఉంటుంది. యోగశాస్త్రం ప్రకారంమూలాధార చక్రానికి అధిష్ఠాన దేవత గణపతి. మూలాధారం పృథ్వీతత్త్వం కలిగి ఉంటుంది. పృథ్వి అంటే భూమి. కాబట్టి, భూమికి సంకేతంగా మట్టితో విగ్రహం చేసి, మూలాధారానికి అధిదేవుడైన గణపతికి అర్చించాలి. దీనివల్ల గణపతి అనుగ్రహం సత్వరమే కలు గుతుంది. ఇలా మట్టి వినాయకున్ని నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, నదులు కలుషితం కావు. పర్యావరణానికి ఎంతో మేలు చేసినట్టవుతుంది. భగవంతుని పూజకు భక్తి ప్రధానం. భక్తి లేకుండా బంగారు విగ్రహాన్ని పూజించినా ఫలితం ఉండదు. త్రికరణ శుద్ధితో, భక్తి శ్రద్ధలతో చిన్న వినాయకుని పూజించినా ఫలితం ఉంటుంది. అంతేకాని ఆర్భాటాలకు, గొప్పలకు పోయి పెద్దపెద్ద విగ్రహాలను పెట్టి తరువాత వాటిని నిమజ్జనం చేసేటప్పుడు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పెద్ద విగ్రహాల తయారీలో వాడే వస్తువులు నీటిలో కరిగిపోవు. నీటి కాలుష్యానికి కారణమయ్యే అనేక రకాల కృతిమ రంగులు, కెమికల్స్ వీటిలో ఉంటాయి. వినాయక చవితిని సింపుల్‌గా చేసు కోవడం వల్ల నష్టమేమీ లేదు. ఎంత భక్తిగా దేవుని పూజి స్తున్నామో ముఖ్యం గానీ, ఎంత ఆడంబరంగా చేస్తున్నా మన్నది ముఖ్యం కాదు. మనచుట్టూ ఉండే ప్రకృతే దైవ స్వరూపం. కనిపించే ప్రకృతిని నాశనం చేస్తూ కనబడని దేవుని పూజిస్తే ఎలాంటి ప్రయోజనం లేదు. ప్రకృతిని దైవంగా భావిస్తూ మట్టి గణపతి పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ●

# చిన్నారులపై సోషల్ మీడియా విధ్వంసాన్ని ఆపేదెలా?

సంపతి రమేష్ మహారాజ్

నేటి ఆధునిక యుగంలో సామాజిక మాధ్యమాలు, ఓటిపి వెబ్ సిరీస్ వినియోగం విపరీతంగా పెరుగుతుంది. ఇవీ పిల్లల మనస్తత్వంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. హింసాత్మక ఘటనలకు దారి తీస్తున్నాయి. ఇటీవల కూకట్‌పల్లిలో జరిగిన బాలిక హత్యకేసులో మైనర్ బాలుడు క్రైమ్ వెబ్ సిరీస్‌తో ప్రేరణ పొందినట్లు పోలీసులు గుర్తించారు. చోరీ చేయడం ఆన్లైన్ వేదికలలో తెలుసుకొని చేశాడు. చోరీని బాలిక చూడడంతో ఆమెను కిరాతకంగా చంపాడు. బెంగళూరులో ఓ బాలుడు (14) వెబ్ సిరీస్ చూసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సిరీస్‌లోని ఓ క్యారెక్టర్ బొమ్మను కూడా తన గదిలో గీశాడు. కొందరు యువకులు ఒక బైక్‌పై ఎనిమిది మంది ఎక్కి నడపడం వంటి సాహసాలకు ఒడిగడుతున్నారు. పిల్లల్లో ఇలాంటి విపరీత ప్రవర్తనకు స్మార్ట్ ఫోన్ వినియోగం, ఓటీటీ వెబ్ సిరీస్లు ప్రధాన కారణమని పలు అధ్యయనాలు చెప్తున్నాయి. చిన్నారులు ఎదుగుతున్న దశలో సోషల్ మీడియా, ఆన్లైన్ గేమ్స్‌లకు బానిసవడం వలన వారిలో విపరీత ప్రవర్తన, దూకుడు స్వభావం పెచ్చురిల్లుతుంది. పగ, శత్రుత్వం, దాడులకు ఉసిగొలుపుతున్నాయి. తద్వారా నేరాల బారిన పడుతున్నారు. కొన్నిసార్లు ఇవి శాంతిభద్రత సమస్యలుగా మారుతున్నాయి. సామాజిక మాధ్యమాలు తరచూ వీక్షించడం వలన పిలల్లో ఓపిక, సహనం, ఆలోచన శక్తి నశిస్తుంది. విద్య విషయాలలో వెనకబడుతున్నారు. విలువలు పతనమవుతున్నాయి. పిల్లలు పెద్దలపట్ల గౌరవం మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రస్తుతం వాట్సప్, ఫేస్బుక్, ఎక్స్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, వంటి ఆన్లైన్ వేదికలు సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ సంబంధిత విషయాల తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతున్నాయి. మారుమూల ప్రాంతాల అణచివేయబడిన వర్గాల గొంతును వినిపిస్తున్నాయి. సామాజిక చైతన్యానికి ఊపిరిలూదుతున్నాయి. వీటి ద్వారానే కొన్నిసార్లు ప్రభుత్వం, అధికారుల స్పందన కూడా ఉంటుంది. ఒకప్పుడు పెద్దలకే పరిమితమైన ఈ ఆన్లైన్ వేదికలు ఇప్పుడు పిల్లల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆటపాటలతో సాగే బాల్యం మొబైల్ స్క్రీన్‌ఇరుక్కుపోయింది. వీటినుంచి పిల్లల్ని కట్టడి చేయడం తల్లిదండ్రులకు తలనొప్పిగా మారింది. సామాజిక మాధ్యమాలను నియంత్రించకపోతే భవిష్యత్తు భావి పౌర సమాజం అంధకారమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఈ నేపథ్యంలో పలు దేశాలు సామాజిక మాధ్యమాలనుంచి పిల్లలను దూరంగా చేయాలని ఆలోచిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తున్నారు. గత ఏడాది ఆస్ట్రేలియా ప్రభుత్వం తమ దేశంలో 16 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించడంపై నిషేధం విధించింది. ఇప్పుడు ఫ్రాన్స్ కూడా అదే బాటలో నడిచే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల తూర్పు ఫ్రాన్స్‌లోని నోజెంట్ పట్టణంలోని ఓ పాఠశాలలో విద్యార్థి దాడి ఘటన తర్వాత 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచనలో ప్రభుత్వం ఉందని ఫ్రాన్స్ ప్రధాని పేర్కొన్నారు. ఈ విషయంలో ఈయూ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని లేదా తామే అమలు చేస్తామని ప్రకటించాడు. ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్న రెండో దేశంగా ఫ్రాన్స్ నిలిచే అవకాశం ఉంది. చిన్నారులు, యువతపై సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో ఫ్రాన్స్ ప్రభుత్వం నిర్ణయంపై చర్చ జరుగుతుంది. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా సామాజిక మాధ్యమాల నియంత్రణపై ప్రపంచ దేశాలు ఆలోచిస్తున్నాయి. ప్రపంచంలో అత్యధికంగా బాల జనాభా గల భారత దేశంలో బాలల్ని సామాజిక మాధ్యమాల వ్యసనం నుంచి దూరం చేయాలి. ప్రభుత్వ పరంగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలి. 2023లో కర్ణాటక హైకోర్టు పాఠశాల పిల్లలు సామాజిక మాధ్యమాలకు అధికంగా వ్యసనం కావడం పట్ల ఆందోళనల వ్యక్తం చేసింది. ఈ మేరకు కోర్టు వీటిని వినియోగించడానికి 21సంవత్సరాల వయోపరిమితిని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2023పిల్లలు సోషల్ మీడియా వినియోగించడంలో కొన్ని షరతులను విధించింది. 18సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఆన్లైన్ డేటాను నిర్వహించడానికి కంపెనీలు తల్లిదండ్రుల సమ్మతి తీసుకోవాలని చెప్పింది. బాలల లక్ష్యంగా ఉండే ప్రకటనలపై పరిమితులు విధించింది. పిల్లల్లో నేర ప్రవృత్తి పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలను డిజిటల్ పరికరాలకు దూరం చేయడం ముఖ్యమైన అంశం. అప్పుడప్పుడు విద్యా అవసరాలకు వినియోగిస్తున్నప్పుడు ఏం చూస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలి. వారిలో విపరీత పోకడలను సరిదిద్దాలి. ఇంట్లో కుటుంబ సభ్యులు వారానికి ఒకసారి ఫోన్ హాలిడే పెట్టుకోవాలి. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్నంద్ గావ్ జిల్లా గహీరాబేడీ గ్రామ పంచాయతీలో పిల్లలు ఫోన్ గేములు ఆడితే తల్లిదండ్రులకు రూ.3,000 జరిమానా విధిస్తామని ఆంక్షలు పెట్టారు. దీంతో ఆ గ్రామంలో చాలావరకు మార్పు కనిపించింది. ఇలాంటి కట్టడి ప్రతిగ్రామంలోరావాలి. ఆన్లైన్ మనీ గేమ్‌తో యువత ఆర్థికంగా నష్టపోతుంది. ఈ క్రమంలో ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన ఆన్లైన్ గేమ్ నియంత్రణ బిల్లు2025 ను ఆమోదించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు కుటుంబ బంధుత్వాలు, విలువల గురించి బోధించాలి. పిల్లలతో కలిసి ఆడుకోనివ్వాలి. ●

# ప్రజావాక్కు



## ప్రయోజనం శూన్యం

ఏ వ్యక్తినైనా నిశితంగా పరిశీలించకుండా భ్రమలో పడి చాలా 'మంచివాడు' అనే ముద్ర వేసినచో, నిజరూపంలో ఆ క్షణం నుండే మంచివాడుగా నటించడం మొదలెడతాడు. మానవ పుట్టుకతో బంధాలు కలుస్తాయి, గిట్టడంతో జ్ఞాపకాలు మిగులుతాయి. మంచి చెడులు కలిగి ఉన్న మనిషి జీవితంలో సిరి సంపదలకంటే పరువు ప్రతిష్టలు శాశ్వతంగా నిలుస్తాయి. ఎదురుచూడని ఇంటికి పిలవకుండా వెళ్ళినా, విలువ లేని చోట మాట్లాడినా, గౌరవం లేని చోట నిలబడినా, ప్రేమలేని చోట ఆశపడినా, నిర్లక్ష్యం ఉన్నచోటఎదురు చూచినా, బంధాలకంటే డబ్బుకు విలువ ఇచ్చేవారితో ఎంతప్రేమగాఉన్నా, నీవెనుక ఒకటి ముందు ఒకటిమాట్లాడేవారికిదగ్గరలోఉన్నా, ప్రయోజనం శూన్యం.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## వినాయక ఉత్సవాలు ఆరంభం

బొంబాయి లాంటి మహానగరాల్లో ప్రజల్ని ఒకటిగా చేయడానికి మన బలాన్ని, బలగాన్ని బ్రిటిష్ వారికి చూపడానికి బాలగంగాధర్ తిలక్ ఈ గణేష్ ఉత్సవాలను ఎంచుకున్నారు. అంతకు ముందురోజుల్లో గ్రామాలలో ఎవరి ఇంటి గణేశుని వారే ఆ ఊరు కోనేటి నుండి కొంత మట్టిని తెచ్చుకుని మట్టి ప్రతిమను తయారుచేసి పిండి వంటలు పెట్టి నవరాత్రులు గడిచాక వాటిని ఆ చెరువులో నిమజ్జనం చేసేవారు. నవరాత్రులు వర్షాలు పడేవి. వర్షాలు వల్ల వచ్చిన నీరు చెరువులో నిలవడానికి చెరువులో మట్టిని ఇంటికి ఇంత అని తీసేవారు. వర్షాలు పడడం తగ్గాక అదే మట్టిని ఆ చెరువులోనే నిమజ్జనం చేయడం వల్ల, నీరు పైకి వచ్చి పొలాలకు సేద్యం చేయడానికి వ్యవసాయం చేయడానికి ఉపయోగపడేది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## నోటిఫికేషన్స్ పేపర్‌లో వేయాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రకటనను అన్ని ప్రధాన వార్తా పత్రికల్లోవేయాలి. ప్రస్తుతం ఉద్యోగ నియామకాలు అంతర్గతంగాఎప్పుడో జరిగిపోతున్నాయి. ఉద్యోగ నియామ కాలు, ప్రకటనలు నిరుద్యోగులకు, ప్రజలకు తెలియకుండా జరిగిపోతున్నాయి. విద్యార్థులకు అడ్మిషన్స్ సంబంధిత నోటిఫికేషన్స్ కూడా ప్రధాన పత్రికల్లో వేయాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## రాజకీయ నైతికత

మొన్నటి సమావేశాల్లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడి, ఆనక మరింత లోతు పరిశీలనకై జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపబడ్డ రాజ్యాంగం 130 వ సవరణ బిల్లు ప్రత్యేకమైనది. రాజకీయాల్లో, ముఖ్యంగా పాలనలో పై స్థాయిలో నైతికత ప్రోది చెయ్యడానికి ఉద్దేశించబడింది. దాని ప్రకారం ప్రధాన మంత్రి గానీ, కేంద్ర, రాష్ట్ర మంత్రులు గానీ, ముఖ్యమంత్రి గానీ ఏదైనా క్రిమినల్ కేసులో, అదీ ఐదేళ్లకు పైగా శిక్షార్హమైన కేసులో అరెస్ట్ అయ్యి ముప్పై రోజులు జైలు లేదా కస్టడీ జీవితం గడిపితే వారిని వెంటనే తొలగించాలి అని. అంటే 31 వ రోజుకి ఆటోమేటిక్‌గా పదవి కోల్పోతారు. ఒక వేళ తర్వాత బెయిల్ పొందితే మళ్లీ పదవి చేపట్టవచ్చు. అది వేరే విషయం. ఈ చట్టం స్ఫూర్తి వినడానికి ఎంతో బాగుంది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పనుల జాతర పల ప్రదంగా కొనసాగుతుంది. ఇందులో రెండు భాగాలున్నాయి. ఒకటి గ్రామీణప్రాంతమౌలిక వసతులు మెరుగుపరచడం. రెండు ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి ప్రయత్నం చేయడం. ఇందులో భాగంగా గొర్రెల పాకలు గాని పశువుల కొట్టాలు గాని పండ్ల తోటల పెంపకం గాని చేయడం వల్ల తెలంగాణలో గొర్రెల సంఖ్య పెంచడానికి సాధ్యం అవుతుంది. ఒకప్పుడు వేరే రాష్ట్రాల నుండి గొర్రెలను దిగుమతి చేసుకునే వారు. ఇప్పుడు దానిని స్థిరీకరించి మొదటి స్థానానికి చేరాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ఆర్థికవ్యవస్థ స్థిరీకరణ జరుగుతుంది.

- భారత అవినాశ్, జనగామ

## జనరిక్ మందులపై అవగాహన అవసరం

ఈ రోజు పెరుగుతున్న వైద్య వ్యయాల నేపథ్యంలో జనరిక్ మందుల వినియోగాన్ని ప్రోత్సహించడం అత్యంత అవసరం. ప్రత్యేకించి ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాల ఆరోగ్య సంరక్షణకు ఇది ఎంతో ఉపయుక్తం. వాణిజ్య బ్రాండ్ మందుల ధరలు అధికంగా ఉండటం వల్ల పేద ప్రజలకు చికిత్స అందడం కష్టమవుతోంది. జనరిక్ మందులు తక్కువ ధరలో, అదే నాణ్యతతో, అనుమతించబడిన ప్రమాణాలతో తయారవుతాయి. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, జన ఔషధి కేంద్రాల ద్వారా వీటిని విస్తృతంగా అందుబాటులోకి తేవాలి. వీటిపై ప్రజల్లో అవగాహన పెంచాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'ఓట్ల చోరీ'పై ప్రజాభిప్రాయం

## ● ఇసి కీలక నిర్ణయం ● ఐదు ప్రశ్నలను సంధిస్తున్న ఇసి ● గుజరాత్ వ్యక్తులు బీహార్‌లో ఓటర్లుగా మారుతున్నారని విపక్షాల ఆరోపణ




**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఎ సర్కార్ ఎన్నికల సంఘంతో కుమ్మక్కై బీహార్ ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తాము చేపట్టిన బీహార్ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన వివిధ అంశాలపై తమ అభిప్రాయం తెలపాలని రాష్ట్ర ప్రజలను కోరేందుకు పోల్‌ప్యానల్ అయిదు ప్రశ్నలను సిద్ధం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

- ఓటర్ల జాబితాలను సవరించి, విస్తృతంగా పరిశీలించాలా?
- చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలా?
- రెండు ప్రాంతాల్లో నమోదైన ఓటర్ల పేర్లను ఒకదగ్గరి నుంచి తొలగించాలా?
- ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన ఓటర్లను జాబితా నుంచి మినహాయించాలా?
- విదేశీయులు, ఇతర రాష్ట్రాల ప్రజలు ఓటు హక్కును తిరస్కరించాలా?

ఈ ప్రశ్నల ఆధారంగా బీహార్ వ్యాప్తంగా సర్వే చేసి ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడానికి ఎన్నికలకమిషన్ ఈచర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీహార్‌లో ఓటరు జాబితా నుంచి దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించామని పేర్కొంటూ ఇసి ఇటీవల ముసాయిదా విడుదల చేసింది. ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి.

గుజరాత్ వ్యక్తులు బీహార్‌లో ఓటర్లుగా మారుతున్నారని, ప్రాణాలతో ఉన్న వారిని చనిపోయినట్లుగా పేర్కొంటూ వారిని జాబితా నుంచి తొలగిస్తున్నారని పేర్కొన్నాయి. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని డిమాండ్‌చేస్తూ విపక్షాలు సుప్రీంకోర్టులో పిటి షన్లు వేశాయి. వీటిపై విచారణచేపట్టిన న్యాయ స్థానం ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను వెల్లడించాలని ఇసికి సూచించింది.



# ప్రధాని మోడీ, పుతిన్‌కు చైనా అధ్యక్షుని ఆహ్వానం

## ఎస్‌సిఒ సమ్మిట్‌కు రావాలని పిలుపు

**బీజింగ్, ఆగస్టు 26:** ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకారం సదస్సు(ఎస్‌సిఒ)లో పాల్గొనేందుకు భారత ప్రధాని మోడీ చైనా వెళ్తున్నారు. ఈ సదస్సు సందర్భంగా మోడీతోపాటు రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ స్వయంగా ఆహ్వానించనున్నారట. అమెరికా టారిఫ్‌ల వేళ.. గ్లోబల్ సౌత్ దేశాలకు (వర్ధమాన దేశాలు) సంఘీభావంగా శక్తివంతమైన ప్రదర్శనలో భాగంగానే ఈ చర్య ఉండనుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

మోడీ, పుతిన్‌తోపాటు మధ్య, పశ్చిమ, దక్షిణ, ఆగ్నేయాసియా దేశాల నేతలకు ఈ ఎస్‌సిఒ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. ఈ నెల 31 నుంచి సెప్టెంబరు ఒకటి మధ్య తియాంజిన్ వేదికగా ఈ సదస్సు జరగనుంది. ప్రధాని మోడీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. తర్వాత చైనా అధ్యక్షుడు 2019లో భారత్‌లో పర్యటించారు. ఈ తర్వాత 2020లో లడ్డాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోడీ భేటీ అయిన సంగతి తెలిసిందే.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతోన్న వేళ.. మోడీ చైనా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సుంకాలను డ్రాగన్ ఖండించింది. వాణిజ్య, సుంకాల యుద్ధాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారంలో భారత్ వెన్నంటి నిలుస్తామని ప్రకటించింది.

మరోవక్క ఢిల్లీలోని రష్యా రాయబారి మాట్లాడుతూ.. భారత్, చైనాతో కలిపి త్వరలో త్రైపాక్షిక చర్చలు జరుగుతాయని భావిస్తున్నట్లు మీడియాతో వెల్లడించారు. ఆ సదస్సు వేళ ఈ ముగ్గురు నేత మధ్య సమావేశం జరగొచ్చని తెలుస్తోంది.

కాగా.. 'చైనా, ఇరాన్,రష్యా.. ఇప్పుడు భారత్‌పై వాషింగ్టన్ తీసుకుంటున్న చర్యలు ఎలాంటి ప్రభావం చూపలేదు. ఈ తరుణంలో అమెరికా ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా అంతర్జాతీయ క్రమం ఎలా ఉండనుందో తెలియజేసేందుకు జిన్‌పింగ్ ఈ సదస్సును ఉపయోగించుకోవాలని అనుకుంటున్నారు' అని చైనాగ్లోబల్‌సౌత్ ప్రాజెక్టు ఎడిటర్ ఇన్ చీఫ్ ఎరిక్ ఒలాండర్ అభిప్రాయ పడ్డారు. ఎస్‌సిఒ చరిత్రలో ఇదే భారీ సమావేశంగా నిలుస్తుందని ఆ దేశ విదేశాంగ శాఖ సహాయమంత్రి ఇప్పటికే వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.



# జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు

**శ్రీనగర్, ఆగస్టు 26:** జమ్మూ కాశ్మీర్‌లో కురిసిన అతివృష్టి, వరదలు, కొండచరియల విరిగిపడటం తీవ్ర విషాదానికి దారితీసింది. దోడా జిల్లాలో మేఘవిస్ఫోటం, వరదల కారణంగా కనీసం ఐదుగురు ప్రాణాలుకోల్పోగా, అనేక ఇళ్లు, రహదారులు ధ్వంసమయ్యాయి. అర్ధక్వారిలోని వైష్ణోదేవి ఆలయం మార్గంలో జరిగిన భారీ కొండచరియ ప్రమాదంలో పలువురు భక్తులు గాయపడి, మరికొందరు మృతి చెందినట్టు అధికారులు వెల్లడించారు. దోడా జిల్లాలో ఒక ఇల్లు కూలిపోవడంతో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయారు. ప్రధాన నదులు ఉప్పొంగి పోతుండటంతో ప్రజలు నది తీరాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. జోజిలా పాస్‌వద్ద కురిసిన భారీ మంచుకారణంగా శ్రీనగర్‌లేహ్ హైవే నిలిచిపోయింది. అలాగే, వందే భారత్ ఎక్స్‌ప్రెస్, శ్రీశక్తి ఎక్స్‌ప్రెస్, హేమకుంట్ ఎక్స్‌ప్రెస్‌తో సహా అనేక రైళ్లు రద్దు చేశారు.

# గాంధీ కుటుంబమే నా దైవం

## కర్ణాటక డి.సిఎం డికె శివకుమార్

**బెంగళూరు, ఆగస్టు 26:** బిజెపిని విమర్శించేందుకే నేను ఆ పాటపాడాను. కానీ కొందరు దీని ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటున్నాను. ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారు. నేను ఎవరి మనోభావాలు దెబ్బతీయాలని అనుకోవడం లేదు. ఈ వ్యవహారంతో ఎవరైనా బాధపడిఉంటే అందుకు చింతిస్తున్నాను. నేను క్షమాపణలు చెప్తాను. అయితే అవి రాజకీయ ఒత్తిడివల్ల చెప్పే క్షమాపణలు కాదుఅని డికె వెల్లడించారు. అలాగే గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీపై తనకున్న నిబద్ధత తిరుగులేనిదని వ్యాఖ్యానించారు. నేను కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా. అలాగే మరణిస్తా. గాంధీ కుటుంబం నాకు దైవంతో సమానం. నేను వారి భక్తుడిని అని స్పష్టంచేశారు.

# చైనా విద్యార్థులకు యుఎస్‌లో గేట్లు ఎత్తేస్తాం

## డొనాల్డ్ ట్రంప్ ప్రకటనతో గందరగోళం



**వాషింగ్టన్, ఆగస్టు 26:** చైనా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ద్వంద్వ వైఖరి ఆశ్చర్యపరుస్తోంది. ఓ వైపు టారిఫ్‌లపై బీజింగ్‌కు వార్నింగ్ ఇస్తూ వాణిజ్య యుద్ధానికి కాలు దువ్వుతూనే.. చైనా విద్యార్థులకు అమెరికా తలుపులు తెరుస్తున్నారు. ఏకంగా ఆరు లక్షల మంది చైనీస్ విద్యార్థులను అగ్రరాజ్యానికి ఆహ్వానిస్తున్నారు. ట్రంప్ తీరు సొంత పార్టీ నేతలను అసహనానికి గురిచేస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులు, విదేశీ విద్యార్థుల విషయంలో కఠిన నిబంధలను అమలుచేస్తోన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా చైనాలో కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారు, పరిశోధన రంగంలో ఉన్న వారికి వీసాలు రద్దు చేస్తామని బహిరంగంగానే హెచ్చరికలు చేశారు. భారత్ సహా ఇతర దేశాల విద్యార్థుల వీసాల ప్రక్రియను కూడా కఠినతరం చేశారు. ఈ క్రమంలోనే తాజాగా చైనా విషయంలో ట్రంప్ యూటర్న్ తీసుకోవడం గమనార్హం.

తాజాగా వైట్‌హైస్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'చైనీస్ విద్యార్థులను అమెరికాలోకి మేం అనుమతించబోమంటూ వచ్చిన వార్తలను విన్నాం. కానీ, మేం వారికి మన విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు కల్పించాలనుకుంటున్నాం. మనకు అది చాలా ముఖ్యం కూడా. 6 లక్షల మంది చైనా విద్యార్థులు అమెరికాకు వచ్చేందుకు అనుమతిస్తాం. ఆ దేశంతో సంబంధాలు మెరుగుపరుచుకోవాలనుకుంటున్నాం'అని ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా వర్సిటీల్లో దాదాపు 2.70 లక్షల మంది చైనీస్ విద్యార్థులు చదువుకుంటున్నారు. ట్రంప్ తాజా ప్రకటన రాజకీయ వివాదానికి దారితీసింది.

ఆయన నిర్ణయాన్ని సొంత పార్టీ నేతలు, మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) మద్దతుదారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చైనా విద్యార్థులకు అవకాశం కల్పించడం అంటే.. 'అమెరికా ఫస్ట్' అజెండాకు ద్రోహం చేసినట్టేనని మండిపడుతున్నారు. అమెరికా విద్యార్థులకు రావాల్సిన అవకాశాలను చైనీయులకు ఎలా కల్పిస్తారని ప్రశ్నిస్తున్నారు. అయితే, ట్రంప్ నిర్ణయాన్ని అధ్యక్షుడి యంత్రాంగం సమర్థించింది. 'చైనీస్ విద్యార్థులను అనుమతించకపోతే.. అమెరికాలో 15 శాతం యూనివర్సిటీలకు పని లేకుండా పోతుంది. ఆర్థిక విధానాలను పరిగణనలోకి తీసుకునే ట్రంప్ హేతుబద్ధంగా వ్యవహరించారు' అని అమెరికా వాణిజ్య మంత్రి హోవర్డ్ లుట్నిక్ తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

## పాకిస్థాన్‌కు సిడిఎస్ పరోక్ష హెచ్చరిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. అది ఇప్పటికీ కొనసాగుతోంది. త్రివిధ దళాధిపతి జనరల్ అనిల్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ శాంతినే కోరుకుంటుందని, అయితే దానిని బలహీనతగా పొరబడకూడదని ఆయన స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లోని మౌలో ఆర్మీవార్ కాలేజీలో ప్రారంభమైన 'రణ్ సంవాద్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందగా చేపట్టిన ఆపరేషన్ పేరును ప్రస్తావిస్తూ పాకిస్తాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు పంపారు. ఈ సందర్భంగా జనరల్ చౌహాన్ మాట్లాడుతూ, భారత్ ఎల్లప్పుడూ శాంతివైపే నిలబడుతుంది. మేము శాంతిని ప్రేమించే వాళ్లం. అయితే దానిని ఆసరాగా చేసుకుని మమ్మల్ని దెబ్బకొట్టాలని చూస్తే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదు అని అన్నారు.

గతంలో జరిగిన యుద్ధాలకు, ప్రస్తుతం జరగుతున్న యుద్ధాలకు వ్యత్యాసం ఉందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో యుద్ధాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆయన విశ్లేషించారు. దీనిని ప్రభావితం చేసే నాలుగు ముఖ్యమైన అంశాలను ఆయన వివరించారు. రాజకీయ లక్ష్యాలను సాధించడానికి చిన్నపాటి యుద్ధాలను ఉపయోగించే ధోరణి దేశాల మధ్య పెరిగింది. యుద్ధం, శాంతి మధ్య తేడా చెరిగిపోతోంది. ఒకప్పుడు యుద్ధాలు భూభాగం కోసం జరిగితే, ఇప్పుడు ప్రజల ప్రాణాలకు ఎక్కువ విలువ ఇస్తున్నారు. గతంలో శత్రువులకు కలిగించిన నష్టం ఆధారంగా విజయాన్ని అంచనావేసేవారు. కానీ ఇప్పుడు ఆపరేషన్ల వేగం, కచ్చితత్వంతో కూడిన దాడులు విజయాన్ని నిర్ధారిస్తున్నాయి అని ఆయన తెలిపారు. వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే దేశం సశస్త్ర, సురక్షిత్, ఆత్మనిర్భర్‌గా ఉండాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కేవలం సాంకేతికతలోనే కాకుండా, ఆలోచనలు, ఆచరణలో కూడా స్వయం సమృద్ధి సాధించాలన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా వాయు, జల, భూతల మార్గాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి త్రివిధ దళాల మధ్య మరింత సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్న విషయం తెలిసిందే. రెండు రోజుల పాటు జరిగే ఈ రణ్‌సంవాద్ సదస్సు ముగింపు కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రసంగించారు.

## సంక్షిప్తంగా..

### శ్రీలంక మాజీ అధ్యక్షుడు విక్రంసింఘేకు బెయిలు

**కొలంబో, ఆగస్టు 26:** శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్‌విక్రమ్‌సింఘేకు మంగళవారం కొలంబో ఫోర్ట్ మెజిస్ట్రేట్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై రణిల్‌విక్రమ్‌సింఘేను ఈ నెల 22న అరెస్టు చేసిన విషయం విదితమే. ఓవైపు రణిల్ మద్దతుదారులు కోర్టు ఆవరణలో గుమిగూడిన సందర్భంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య మంగళవారం మధ్యాహ్నం కోర్టుకు ఆయనకు అనారోగ్య కారణాలరీత్యాత బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 22న విక్రమ్‌సింఘేను కస్టడీలోకి తీసుకోగానే ఆయనను జైలులోని ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత కొలంబో నేషనల్ హాస్పిటల్‌లోని ఐసియులో ఉంచి అప్పటి నుంచి చికిత్స అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అధికారులు స్థానిక మీడియాతో మాట్లాడుతూ 76 యేళ్ల వయసున్న రణిల్‌కు హైబిపి, మధుమేహానికి సంబంధించి చికిత్స అందిస్తున్నామన్నారు.

### శ్రీదేవి ఆస్తి కబ్జా అయిందని కోర్టును ఆశ్రయంచిన బోనీ కపూర్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఒకప్పటి బాలీవుడ్ అగ్ర హీరోయిన్ దివంగత శ్రీదేవి ఆస్తిని చెన్నై నగరానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఆక్ర మించుకున్నారని ఆరోపిస్తూ ఆమె భర్త బోనీ కపూర్ చెన్నై హైకోర్టును ఆశ్రయించారు. 1988 ఏప్రిల్‌లో శ్రీదేవి మద్రాసులో సంబంద మొదలియార్ అనే వ్యక్తి దగ్గర ఒక స్థిరాస్తిని కొన్నారు. మొదలియార్‌కు ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు వున్నారు. అందరి సంతకాలు చేసిన తరువాత తన భార్య శ్రీదేవి ఈ ఆస్తిని కొన్నదని ఆయన హైకోర్టుకు తెలిపారు. అయితే ఈ ఆస్తిలో తమకూ వాటా వుందని చెబుతూ మొదలియార్ రెండవ భార్య కుమారులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అప్పీల్ చేసి చట్టవిరుద్ధంగా హక్కులు పొందారని బోనీ కపూర్ తెలిపారు. చట్ట విరుద్ధంగా తన భా ర్య ఆస్తిని మరొకరికి రావడంలో అధికారుల పాత్ర వుందని బోనీ కపూర్ ఆవేదన చెందారు. దీనిపై విచారించిన న్యాయమూర్తి ఆనంద్ ఈ కేసును నాలుగు వారాల్లో తేల్చాలని తాంబరం తహసీల్దార్‌ను ఆదేశించారు.

### పాక్ గూఢచారి మోతీరాంకు భారీ నెట్‌వర్క్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** సిఆర్‌పిఎఫ్‌లో ఎఎస్‌ఐగా పనిచేస్తూ పాక్ గూఢ చార సంస్థ ఐఎస్‌ఐతో జతకట్టి అరెస్టయిన మోతీరాంకు అ టు పాక్ ఇటు భారత్‌లో భారీ నెట్‌వర్క్ వున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) గుర్తించింది. మోతీరాం జాట్ భారత సైన్యంతో పాటు పారా మిలటరీ బలగం, ప్రభుత్వ విభాగాల్లో కీలక హోదాలో వున్న పలువురు టచ్‌లో వున్నట్లు ఎన్ఐఎ గుర్తించింది. వీరిలో నలుగురు మిలటరీ అధికారులు, మరో ఇద్దరు పారా మిలటరీ అధికారులు మిగతా వారు ప్రభుత్వ విభాగాలకు చెందిన వారుగా ఎన్ఐఎ గుర్తించింది. మోతీరాం జాట్‌ను గత మే నెల 27వ తేదీన ఎన్ఐఎ అరెస్టు చేయడం తెలిసిందే. జాట్‌ను అరెస్టు చేసిన తరువాత ఈ కేసు విచారణను ఎన్ఐఎ చేబట్టడం విదితమే. దీని తరువాత అతని ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న ఎన్ఐఎ అందులోని నంబర్లను విశ్లేషించగా 15 మందితో అతను తరచూ మాట్లాడుతున్నట్లు తేలింది. ఇందులో అనేక కాల్స్ ఇంటర్నెట్‌విగా వున్నాయి. జాట్ పాకిస్తాన్‌లోని లాహోర్‌కు చెందిన సలీం అనే ఆపరేటర్‌తో తరచూ సంభాషించేవాడని ఎన్ఐఎ తేల్చింది.

### భారీ వరదలతో మనాలిలో కొట్టుకుపోయిన రోడ్లు, హోటళ్లు



**మనాలీ, ఆగస్టు 26:** హిమాచల్ ప్రదేశ్‌పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదలు వల్ల కిరాట్పూర్, మనాలీ జాతీయ రహదారిపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి పోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఎమర్జెన్సీ చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో పాపులర్ టూరిస్టు కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్ ఆ వరదలో కొట్టుకు పోయింది. మండి, కులు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవహిస్తున్నది. లోతట్టు ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటలపాటు నది సమీపానికి వెళ్లవద్దు అని టూరి స్టులకు అధికారులు వార్నింగ్ ఇచ్చారు.

# అమెరికా టారిఫ్‌ల ప్రభావం తగ్గొచ్చు

## భారత్, యుఎస్ వాణిజ్య చర్చలు సఫలం అయ్యే అవకాశం

## ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఆశాభావం



**ముంబై, ఆగస్టు 26:** భారత్‌అమెరికా మధ్య వాణిజ్య ప్రతినిధుల చర్చలు సఫలం కాగలవన్న ఆశాభావాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా వ్యక్తం చేశారు. రష్యా నుంచి పెద్ద ఎత్తున ముడి చమురు కొనుగోళ్లకుగాను దేశీయ ఎగుమతులపై 25 శాతం జరిమానాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. బుధవారం నుంచే ఇవి అమల్లోకి రానున్నాయి. దీంతో అగ్రరాజ్యంలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై సుంకాల భారం 50 శాతానికి చేరబోతున్నది. ఇప్పటికే ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం ఆలస్యానికిగాను వేసిన 25 శాతం టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి మరి. ఈ క్రమంలోనే ఇరు దేశాల నడుమ వాణిజ్య ఒప్పందం కుదురుతుందన్న ఆకాంక్షను సోమవారం ఇక్కడ ఫిక్కి, ఐబీఏ (ఫిబక్) నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ కనబర్చారు. వాణిజ్య చర్చలు సఫలమైతే భారత ఆర్థిక వ్యవస్థపై టారిఫ్‌ల ప్రభావం తగ్గొచ్చన్న విశ్వాసాన్ని వెలిబుచ్చారు. అమెరికా టారిఫ్‌లు భారత్‌పై 50 శాతానికి పెరిగితే వస్త్ర, రొయ్యల ఎగుమతులు ఖరీదెక్కనున్నాయి. ఇదే జరిగితే దేశంలో ఆయా రంగాలపై ఆధారపడ్డ వ్యాపారాలు, పరిశ్రమలు, ఉద్యోగులు, రైతులు ఇబ్బందుల్లో పడ్డట్టేనన్న ఆందోళనలు కనిపిస్తున్నాయి.

**ద్రవ్య విధానంపై..**

దేశంలో ద్రవ్యోల్బణం, జిడిపి వృద్ధిరేటు రెండింటిపైనా ఆర్బీఐ దృష్టి పెడుతుందని, వాటికి అనుగుణంగానే తమ ద్రవ్య విధానం కొనసాగుతుందని ఈ సందర్భంగా మల్హోత్రా స్పష్టం చేశారు. ఈ ఏడాది మొదలు ద్రవ్య సమీక్షల్లో కీలక వడ్డీరేటైన రెపో రేటును ఆర్బీఐ క్రమేణా తగ్గిస్తూ వస్తున్న సంగతి విదితమే. ఇప్పటిదాకా 4 ద్రవ్య సమీక్షలు జరుగగా.. మూడింటిలో 1 శాతం రెపో రేటు దిగింది. ఈ నెల సమీక్షలో మాత్రం యథాతథంగానే ఉంచింది. ఈ నేపథ్యంలో ఇక రాబోయే ద్రవ్య సమీక్షల్లో కేవలం జిడిపి బలోపేతంపైనేగాక, ధరల అదుపు కోణంలోనూ ఆలోచించి నిర్ణయాలుంటాయని ఆర్బీఐ గవర్నర్ స్పష్టం చేశారు. అమెరికా టారిఫ్‌లు, అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులకుతోడు ద్రవ్యోల్బణం అంశాలూ ఆర్బీఐ ముందు కీలకంగా ఉన్నాయంటున్నారు.

**పెట్టుబడులకు కలిసి..**

వృద్ధి లక్ష్యాలను ఆర్బీఐ విస్మరించట్లేదన్న మల్హోత్రా.. టారిఫ్‌లు, భౌగోళికరాజకీయ ఆందోళనల నుంచి సవాళ్లు ఎదురవుతున్న దృష్ట్యా కార్పొరేట్లు, బ్యాంకులు కలిసి పెట్టుబడులకు ఊతమివ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశ ఆర్థికాభివృద్ధికున్న అవకాశాలను వదులుకోలేమని, ఆర్థిక విస్తరణకున్న అన్ని మార్గాలనూ మరింత పెంచుకోవాలని సూచించారు. అందుకే బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లు, కార్పొరేట్ల పనితీరు అత్యుత్తమంగా కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో ఆయా రంగాల్లో పెట్టుబడులకు దన్నుగా నిలవాలని చెప్పారు.

**క్రెడిట్ డిమాండ్ తగ్గింది: శెట్టి**

కార్పొరేట్ల నుంచి రుణాల డిమాండ్ తగ్గిందని ప్రభుత్వ రంగ ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి అన్నారు. నేడు మెజారిటీ కార్పొరేట్ సంస్థలు ప్రైవేట్ క్రెడిట్ పట్ల ఆసక్తి చూపిస్తున్నాయని, నిధుల సమీకరణ కోసం క్యాపిటల్ మార్కెట్లలోకి ప్రవేశిస్తున్నాయని చెప్పారు. దీంతో దేశ వృద్ధి లక్ష్యాల సాధన కోసం పెద్ద ఎత్తున వచ్చే పెట్టుబడులకు దన్నుగా నిలవడానికి బ్యాంకులు చూస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే బ్యాంకులపైనున్న కొన్ని రకాల ఆంక్షలు తొలగిపోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే ఇందుకు ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా సానుకూలంగా స్పందించారు.

**ఎఐతో బ్యాంకింగ్‌కు కొత్త రూపు**

భారతీయ బ్యాంకింగ్ రంగం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లేదా ఎఐ)తో కొత్తరూపును సంతరించుకోగలదని ఓ నివేదిక అభిప్రాయపడింది. ఉద్యోగాలపై ఏఐ ప్రభావంపట్ల ఆందోళనలు కనిపిస్తున్న వేళ ఇదిప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని దక్కించుకుంటున్నది. కాగా, బ్యాంకులు ఏఐని అందిపుచ్చుకుంటే ఎన్నో లాభాలను పొందగలవని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఈ రిపోర్టులో పేర్కొన్నది. గడిచిన దశాబ్ద కాలంలో బ్యాంకులు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై చేసే ఖర్చులు ఐదింతలు పెరిగాయని, ఉత్పత్తిలో అందుకు ఒనగూరిన లాభం మాత్రం 1 శాతమేనని గుర్తుచేసింది. అయితే ఎఐతో ఈ తరహా నష్టాలను అధిగమించవచ్చని చెప్పింది. నిజానికి ఇప్పటికే అనేక బ్యాంకులు ఏఐ సాధనాలు వినియోగిస్తున్నాయని తెలిపింది.

# రాష్ట్రం అంతటా వినాయకచవితి ఉత్సవాల సందడి

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** వినాయక చవితి బుధవారం జరుగుతుండటంతో పల్లె నుంచి నగరాల వరకు ఉత్సవ సందడి నెలకొంది.పాలవెల్లు,పత్రి కోసం భక్తులు అప్పుడే మార్కెట్లల్లో హడావిడి చేస్తున్నారు.భాద్రపద మాసం వచ్చిందంటే చాలు. వినాయక చవితి పండగ సందడి మొదలవుతుంది. పిల్లలు, పెద్దలు కలిసి నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. కొన్ని చోట్ల 11,21 రోజుల వరకు ఉత్సవ పందిళ్లలో స్వామిని వెంచేయింపచేస్తారు.నిజానికి భారతీ సంస్కారానికి ఈ పర్వదినం ఓ మచ్చుతునక.ప్రకృతి పట్ల ఎంతో సదుపాయాలు స్వామి పేరిట భక్తులు అన్వేషించి భద్రపర్చుకుంటారు.వినాయకుని పండుగకు ఊరువాడ అంతా ఎంతో ఉత్సాహంగా విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేస్తారు. చాలామంది తమ ఇళ్లు, అపార్ట్ మెంట్ ప్రాంగణాల్లో వినాయకుని విగ్రహాలను పెట్టి పూజలు చేస్తుంటారు. ఇది మతాలకతీతంగా జరుగుతూ ఓ విశేషం..ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పండగ శోభ సంతరించుకుంది. స్వీట్ షాపులు, మార్కెట్ ప్రాంతాలు కొనుగోళ్లతో కళకళలాడుతున్నాయి. మట్టి వినాయకులని పూజించాలనే భావన ప్రజల్లో ప్రతి ఏటా పెరుగుతోంది. పర్యావరణ హితమైన గణనాథుల వైపు జనం మొగ్గు చూపుతున్నారు. నీటి కాలుష్యం గాలి కాలుష్యం తగ్గించాలని ఎకో ఫ్రెండ్లీ వినాయకులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులతో ప్రత్యేకంగా మట్టి గణనాథులను తయారు చేసి పంపిణీ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితికి మంచి క్రేజ్ ఉంది. పిల్లలు, పెద్దలు కలిసి ఈ పండుగ జరుపుకుంటారు. ఆంధ్రప్రదేశ్ లో విజయవాడలో అద్భుతంగా ఈ గణనాథుని ఉత్సవాలు జరుగుతాయి. గత శతాబ్దపు తొలినాళ్ళ ఇక్కడ ప్రాచీనమైన వినాయక చవితి ఉత్సవాలు తెలంగాణాలకు విస్తరించాయి.గణేషుడికి ఇష్టమైన స్వీట్స్, వంటలు చేసి నైవేద్యం పెడతారు. ఇందుకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు నగరవాసులు క్యూ కట్టారు. విజయవాడలోని ప్రధాన మార్కెట్లు, ముఖ్యమైన రహదారుల కూడళ్లలో గరిక, వెలక్కాయలు, సీతాఫలాలు, అరటి పిలకలు సహా పూజకు అవసరమైన వస్తువులన్నీ విక్రయిస్తున్నారు. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వీటిని ఆటోలు, ద్విచక్రవాహనాల్లో తెచ్చి అమ్ముతున్నారు. పండుగల్లో ఇది మొదటిది కాబట్టి ఘనంగా చేసుకుంటామని ప్రజలు చెబుతున్నారు. పండుగప్పుడు ఇష్టమైన ఆకర్షణీయమైన వినాయకులను కొలువుదీరాలని, స్నేహితులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకుంటామని అంటున్నారు. అటు పండగ వేళ ధరలు మండుతున్నాయని పలువురు అంటున్నారు. మల్లెపూలు మూర 60 రూపాయలు చెబుతున్నారని, ఒక్కో కొబ్బరి కాయ రూ.50 అని తెలిపారు. ఇట్లుగా 10 రకాలు వస్తువులు: పండుగలు వస్తే ధరలు పెంచేస్తారని అన్నారు. సామాన్యులకు ధరలు అందుబాటులో లేవని, ఇలా అయితే పండుగ ఎలా చేసుకోవాలని నగర వాసులు అడుగుతున్నారు. వినాయక చవితికి బాగా వ్యాపారాలు ఉన్నాయని విక్రయదారులు చెబుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే స్వీట్లు, పూజ సామాగ్రి కొనుగోలుకు జనం వస్తున్నారని తెలిపారు. 10 రకాలు పూజా వస్తువులు సెట్ లుగా విభజించి ఒక్కొక్కటి రూ.100కి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు.

## సీమలో విద్యుత్ రైలు మార్గాలను తనిఖీ చేసిన ఇఐజి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో పూర్తయిన రైల్వే విద్యుదీకరణ మార్గాలను విద్యుత్ తనిఖీల(ఇఐజి) అధికార బృందం విస్తృత తనిఖీలు నిర్వహించింది. నిర్ణీత కార్యక్రమం మేరకు ప్రత్యేక ఇఐజి, స్పిక్,టవర్ కార్‌లలో పాణ్యం-నంద్యాల, ఎర్రగుంట్ల-నంద్యాల మధ్య తాజాగా పూర్తయిన రెండో రైలు మార్గం విద్యుదీకరణ ప్రాజెక్టులను అందుబాటులోకి తెచ్చే క్రమంలో రైల్వే విద్యుత్,ఇంజనీరింగ్,సిగ్నల్,టెలికాం విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నెంబర్ 181లెవెల్ క్రాసింగ్ గేట్‌ను, పాణ్యం-నంద్యాల మధ్య 14.53కి.మీల డబ్లింగ్ విద్యుత్ రైలు మార్గానికి,నంద్యాల-ఎర్రగుంట్ల మధ్యన పూర్తైన విద్యుత్ రైలు మార్గాలను,నంద్యాల యార్డును, విస్తృత తనిఖీలు నిర్వహించారు. ట్రైల్ రన్, వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కె.దౌర్యా,సిహెచ్ఎస్ రెడ్డి,సుధాకర్,సుదర్శన్ రెడ్డి,అనిల్ కుమార్,శ్రావణ్ కుమార్,చంద్రశేఖర్‌తో పాటు విద్యుత్,ఇంజనీరింగ్,సిగ్నల్ విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు,విజయవాడ, గుంటూరు,గుంతకల్లు డివిజనల్ అధికారులు పాల్గొన్నారు.



వైద్యాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# వైద్యాధికారులు దృక్పథాన్ని మార్చుకోవాలి

## సృజనాత్మకతతో పనిచేయాలి - ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్ హితవు

**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో నూతన శకాన్ని ఆవిష్కరించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం తపిస్తున్నారని,వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. వైద్య శాఖ ఉద్యోగులు వైఖరిని మార్చుకుని ముఖ్యమంత్రి ఆలోచనలు, ఆధునికత, వేగానికనుగుణంగా పనిచేయాలని హితవు పలికారు. మంగళవారంనాడు వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి పలు విషయాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సృజనాత్మకత, ఆధునిక సాంకేతిక విజ్ఞాన అవలంబన, ఆవిష్కరణల ఆధారంగా ప్రజారోగ్యాన్ని కొత్తపుంతలు తొక్కించడానికి అహర్నిశలూ కృషి చేస్తున్నారని మంత్రి అన్నారు. ఆయన బాటలో నడవడానికి ప్రభుత్వ వైద్యులు, ఇతర సహాయక సిబ్బంది కంకణబద్ధులు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది ఆత్మవిమర్శ చేసుకోవాలి.. తాము విధులు నిర్వహిస్తున్న తీరు ముఖ్యమంత్రి ఆశయాల సాధనకు తోడ్పడుతుందా లేదా అనే వైద్యులు, ఇతర సిబ్బంది ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకుసాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో అన్నారు. బండి నడుస్తోందిలే అన్న రీతిలో కాకుండా యావత్తు సిబ్బంది వినూత్నంగా ఆలోచించి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, సామాన్యులు పలు ప్రజాసమస్యల్ని తన దృష్టికి తెచ్చినప్పుడు వాటిని సంబంధిత అధికారులు శీఘ్రమే పరిశీలించి తగు సమాచారాన్ని అందజేయాలని, ఈ విషయంలో ఆలస్యం జరగడంపై మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యల్ని పట్టించుకోకపోతే అది ప్రజాస్వామ్య ఉల్లంఘనకిందకు వస్తుందని, ఈ విషయంపై వైద్యులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. సమావేశంలో ఈ ఏడాది జూన్‌లో వైద్యారోగ్య శాఖ చేపట్టిన సాధారణ బదిలీల తీరు, ఫలితాలపై మంత్రి విభాగాధిపతులతో చర్చించారు. 7,200కు పైగా వైద్యులు, పాలనా సిబ్బందిని బదిలీ చేయగా వారిలో నిర్ణీత గడువులో 99 శాతం మంది కొత్త పోస్టింగ్ ల్లో చేరినట్లు ఉన్నతాధికారులు వివరించారు. నియమాల మేరకు వివాద రహితంగా భారీ స్థాయిలో సాధారణ బదిలీల ప్రక్రియను విజయవంతంగా ముగించినందుకు విభాగాధిపతులను, అధికారులను మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. గతానికి భిన్నంగా వివాద రహితంగా బదిలీలు జరిగాయనడానికి 99 శాతం మంది ఉద్యోగులు బదిలీ ఆదేశాలను ఆమోదించడం నిదర్శనమని మంత్రి అన్నారు. విభాగాల వారీగా వివిధ స్థాయిల్లో మంజూరైన పోస్టులు, ఖాళీలను మంత్రి సమీక్షించారు. గతేడాది జూన్ నుండి వివిధ విభాగాలు చేపట్టిన నియామకాల వివరాలను మంత్రి తెలుసుకున్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన ఖాళీలను ప్రణాళికాబద్ధంగా భర్తీ చేయాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆయుష్, మందుల నియంత్రణ విభాగం,

ఆహార పదార్థాల కల్తీ నిరోధక విభాగాల్లో భారీగా ఉన్న ఖాళీలను భర్తీ చేసి ఈ విభాగాలు సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# కొలిక్కిరాని తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్ష ఎన్నిక




**తిరుపతి,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మంగళవారం తిరుపతి పార్లమెంట్ కమిటీ అధ్యక్ష అనుబంధ కమిటీల ఎన్నికలకు సంబంధించి మంత్రి సమక్షంలో పార్టీ నాయకులు ఒక అవగాహనకు రాలేకపోయారు. ఈ కమిటీ సమావేశం ఆద్యంతం ప్రశాంతంగా ముగిసినా అధ్యక్ష పదవికి పలువురు సీనియర్ నేతలు పోటీపడటంతో ఎవరినీ నియమించాలనే అంశాన్ని అధిష్టానానికి అప్పగించారు. మంగళవారం రేణిగుంటలోని వై కన్వెన్షన్‌లో తిరుపతి పార్లమెంటరీ సమావేశం జరిగింది. రాష్ట్రమంత్రి సవిత అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహయాదవ్,పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, ఎమ్మెల్యేలు పాశంసునీల్‌కుమార్, నెలవల విజయశ్రీ, బోర్డు సభ్యురాలు పనబాకలక్ష్మి, పార్టీరాష్ట్రకమిటీ ప్రతినిధి మల్యాద్రి, రాష్ట్రపార్టీ కార్యదర్శులు వి.పుష్పావతియాదవ్, దంపూరి భాస్కర్, తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి,పార్టీ నాయకులు హేమలత, పరసారత్నం, నెలవలసుబ్రమణ్యం, శ్రీదర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో క్రమశిక్షణ ముఖ్యమని, పార్టీకోసం కష్టపడిపనిచేసేవారికి పదవులు వస్తాయని మంత్రి సవిత తెలిపారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రజల్లో మరింత విస్తృతంగా ఓటుబ్యాంకు సంపాదించుకుంటుందన్నారు.పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యతనిచ్చేందుకు సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆలోచనతో ఉన్నారన్నారు. అందరినీ కలుపుకుని వెళ్ళే నాయకులకు పదవులు తప్పవన్నారు.

# మట్టి వినాయకుల విగ్రహాలు దేదీప్యమానంగా అలంకారాలు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలంటే యువకుల్లో కొత్త జోష్. ఇక్కడ నిర్వహించే ప్రతి పండగకు శ్రీకాళహస్తీశ్వరాయంతో సంబంధాలు ముడిబడి ఉంటాయి.ఈ నేపథ్యంలో వినాయక చవితి అంటే నవసంధి వినాయకులు గుర్తుకు వస్తారు.ఈ ఆలయాలకు దేవస్థానం సారె అందించే సంప్రదాయం ఉంది.ఈ సారె అందించే కార్యక్రమాలను ఓ పండగలా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది బుధవారం సారెను శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ తెలుగుదేశం నాయకులుఅ ందిస్తారని ప్రకటించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 400 చోట్ల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసారు. పది రోజుల నుంచి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, డివైయస్‌పి నరసింహామూర్తి, సిఐలు డి.గోపి,నాగార్జున్‌రెడ్డి,తిమ్మయ్యలు పీస్ కమిటి సమావేశాలు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచనలు చేసారు. మంగళవారం ఉదయం నుంచి విక్రయ కేంద్రాల నుంచి వినాయక విగ్రహాలు తరలి పోతున్నాయి. యువకులు జైబోలో వినాయక మహారాజ్ అ ంటూ నినాదాలుచేస్తూ ట్రాక్టర్లలో తమ స్థావరాలకు విగ్రహాలను తరలిస్తున్నారు. ఇక శ్రీకాళహస్తిలోని బేరివారి మండపం వద్ద 9 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ సారధ్యంలో నిర్వహిస్తున్నారు. బెంగుళూరు నుంచి రూ.75వేల విలువ చేసే విగ్రహాన్ని తరలించుటకు రూ.20వేలు వెచ్చించి రప్పించారు. హంసవాహనంపై వినాయకుని కన్నుల పండువగా తీర్చి దిద్దారు.ఇక ఎపెండ్లి మండపం వద్ద వినాయకుని పంచముఖ వినాయకుని తీర్చి దిద్దారు. ఈ ఏడాది వినాయక చవితి నిర్వాహకులకు సామాజిక బాధ్యతగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించారు.దాంతో నిర్వాహకులైన యువకుల్లో ఇంకా జోష్ చోటు చేసుకుంది.శ్రీకాళహస్తి పట్టణంలో సుమారు 200 మండపాల వద్ద కిలోమీటర్ల దూరంలో విద్యుత్ తోరణాలతో ముస్తాబు చేసారు. వివిధ రకాల విద్యుత్ దేవుళ్లను ఏర్పాటు చేసారు.ఎటు చూసినా విద్యుత్ దీపాల వెలుగులతో శ్రీకాళహస్తి కాంతులీనుతుంది. విఘ్నాలకు అధిపతి వినాయకునికి పూజాది కార్యక్రమాలు నిర్వహించిన తర్వాతే ఏకార్యక్రమమైన ప్రారంభించడం మన సాంప్రదాయం. అందుకే ప్రతి ఒక్కరు చేపట్టే శుభకార్యాలు శుభప్రదంగా జరగాలని మొదటి పండుగ వినాయకుని చవితి ఉత్సవాన్ని దేశావ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా జరుపుకుంటున్నారు. అయితే రూపాన్ని వివిధ ఆకృతుల్లో వైవిధ్యంగా తయారుచేసి అనేక చోట్ల యువకులు చలువ పందిళ్లు వేసి ప్రతిష్టించి పూజలు జరుపుతున్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కూడా యువకులు పోటీలు పడి వినాయచవితి ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈఏడాది శ్రీకాళహస్తి పట్టణంలో వివిధ రూపాల్లో గణపతి కొలువుదీరనున్నాడు. పర్యావరణానికి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారైన బొమ్మలు వద్దు 'మట్టివినాయకులే ముద్దు' అని కొన్ని సంస్థలు ర్యాలీలు కూడా నిర్వహించారు.

శ్రీకాళహస్తి పట్టణంలోని బాబుఅగ్రహారం పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన పోలస్వామి.స్వర్ణమూర్తి రిటైర్డ్ అయిన తరువాత కూడా ధార్మిక కార్యక్రమాల్లో తమ భాగస్వామ్యం నిర్వహిస్తున్నారు. మిధున రాశి గణపతిగా రూపొందించారు. దీన్ని ముత్యాలమ్మ గుడివీధిలోని చక్రేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా వున్న పోలస్వామి లేన్‌లో ప్రతిష్టించి మూడు రోజుల పాటు ఉంచి నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు.

# సెప్టెంబర్ 7న శ్రీవారి ఆలయం మూసివేత

## - చంద్రగ్రహణం కారణంగా 12గంటలు దర్శనాలు రద్దు

**తిరుమల,ఆగస్టు 26ప్రభాతవార్తప్రతినిధి:** సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వతేదీ ఆదివారం 12గంటలు పాటు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మూసివేస్తున్నారు. 7వతేదీ సాయంత్రం 3.30గంటల నుండి 8వతేదీ వేకువజామున 3గంటల వరకు ఆలయ తలుపులు మూసివేసి అన్ని దర్శనాలను రద్దుచేశారు. సెప్టెంబర్ 7వతేదీ రాత్రి 9.50గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 8వతేదీ వేకువజామున 1.31గంటల వరకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణ సమయానికి 6గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. సెప్టెంబర్ 8న తెల్లవారుజామున 3గంటలకు ఆలయం తలుపులు తెరచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం, అర్చన సేవలను ఏకాంతంగా జరుపుతారు. ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి భక్తులకు స్వామివారి దర్శనం పున:ప్రారంభమవుతుంది. చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7వతేదీ ఆదివారం ఆలయంలో ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. అన్నప్రసాద భవనం, వితరణ కేంద్రాలు కూడా మూసివేస్తారు. శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని తెలుసుకుని తమ తిరుమలయాత్ర చేయాలని కోరారు.

# ప్రభుత్వ అనుమతులతోనే క్వారీ నడుపుతున్నా

## - మనీ స్కామ్ కేసులో దోషిని పట్టుకున్న ఘనత మాది - పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న రామిరెడ్డి పలు అక్రమాలకు పాల్పడ్డాడు - ప్రశాంత కావలిలో చిచ్చు పెడితే సహించేది లేదని కాకాణికి హెచ్చరించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**నెల్లూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త-వైద్యం :** ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని బ్లూ మెటల్ క్వారీని నడుపుతున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరులోని ఆయన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2007లోనే ప్రభుత్వ అనుమతులతోనే నేను క్వారీ ఏర్పాటు చేశాను, ఎన్నో ప్రభుత్వాలు మారినా ఎవరు అభ్యంతరం చెప్పలేదు. కానీ 2023లో నేను టీడీపీ అభ్యర్థిని అవుతానని తెలిసిన రోజునే, ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో క్వారీపై దాడులు జరిగాయి. చట్టవిరుద్ధంగా 143 కోట్లు పెనాల్టీ విధించారు. నేను హైకోర్టు తలుపులు తట్టగానే ప్రభుత్వం తలదించుకుందని, క్లీన్ చిట్ ఇచ్చింది కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా విమర్శలు చేయకుండా వ్యక్తిగత స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి గత కొన్ని రోజులుగా కావలిలో అవాస్తవ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతాప్ కుమార్‌రెడ్డి ప్రజాసేవకంటే వ్యాపారాలకు, వ్యక్తిగత లాభాలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఆయన కళ్యాణ మండపం, ఇల్లు, ఇంజనీరింగ్ కాలేజీ, స్కూల్, అన్ని ఆక్రమణలతో నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నారన్నారు. డ్రోన్‌ల సహాయంతో క్వారీలో నా ఆచూకీ కనిపెట్టాలని చూశారని, రౌడీ షీటర్లతో నిరంతరం బెంగుళూరు నుండి మాజీ ఎమ్మెల్యే పర్యవేక్షిస్తూ ఉన్నాడని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ప్రతాప్ రెడ్డి కావలిని గంజాయికి కేంద్రంగా మార్చారని తన అనుచరులు చందు, చైతన్య, ప్రసన్నల ద్వారా గంజాయిని అమ్మించారని తెలిపారు. 83 రోజులు జైల్లో ఉన్న కాకాని కావలికి వచ్చి ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. కాకాణి నిజాయితీ గల నాయకుడివైతే ముందుగా రామిరెడ్డి భూములు, కళాశాలలు, ఆక్రమణలను ప్రజల ముందుంచాలని, ఆ తర్వాత నా క్వారీకి రావాలని, నేను రికార్డులు చూపించడానికి సిద్ధంగా ఉన్నానని, నేను తప్పు చేస్తే ప్రజల కాళ్లకు తలవంచి క్షమాపణలు అడుగుతానని అన్నారు.

మీరు చేసిన అక్రమాల జాబితా కావలి ప్రజలందరికి తెలుసునని, కావాలిలో శాంతిని భంగం చేసే హక్కు ఎవరికి లేదని హెచ్చరించారు. కావలిలో 70 కోట్ల మనీ స్కామ్ జరిగిందని, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డికి దీంతో సంబంధముందన్నారు. మూడు కోట్ల రూపాయల ఎన్నికల నిధులు సుభాని నుండి మాజీ ఎమ్మెల్యే తీసుకోవడం జరిగిందన్నారు.

సుభాని బ్యాంక్ అకౌంట్లు, ఆస్తులు సీజ్ చేయడం జరిగిందని, త్వరలోనే అందరికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కావలి ప్రజల అభ్యున్నతి కోసం నేను త్రికరణ శుద్ధిగా శ్రమిస్తున్నానని, ఒక వైపు సంక్షేమపథకాలు, మరో వైపు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. టీడీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి సాధన దిశగా అడుగులు వేస్తుందన్నారు.

ప్రతిపక్షాలు కావలిలో కక్షలు, వర్గాలు రేపడానికి ప్రయత్నిస్తున్నా, ప్రజలు నమ్మడం లేదని ఎమ్మెల్యే తెలిపారు. నన్ను నమ్మి గెలిపించిన కావలి ఓటర్లందరికి కృతజ్ఞతలన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో నేటినుండి వినాయకచవితి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 26, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం వినాయకచవితి ఉత్సవాలను వేడుకగా నిర్వహిస్తామని ఇఒ వికె శీనానాయక్ తెలిపారు. శ్రీ నటరాజస్వామి వారి ఆలయ ప్రాంగణంలో వున్న శ్రీ గణపతి స్వామి వారి ఆలయం నందు, కొండపైన చిన్న రాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ మహాగణపతి స్వామివారికి (మృత్తికా గణపతిని ఇక్కడ ఏర్పాటు), చేసి ఉత్సవాలు చేస్తామన్నారు. 27న ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, శ్రీ గణపతి హోమం, కథా శ్రవణం కార్యక్రమాలను చిన్నరాజగోపురం వద్ద నిర్వహిస్తామని సాయంత్రం 4 గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరుగుతాయన్నారు. 28 ఉదయం 8 గంటలకు శ్రీ గణపతి హోమం సాయంత్రం 4 గంటలకు ఆవాహన దేవతా హోమాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం జరుగుతాయన్నారు. 29 ఉదయం 9.30 గంటలకు పూర్ణాహుతి, సాయంత్రం 5 గంటలకు మృత్తిగా గణపతి స్వామివార్లను నిమజ్జనం నిర్వహిస్తామని భక్తులు పాల్గొని శ్రీ స్వామివార్ల కృపకు పాత్రులవ్వాలన్నారు. దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులు తమ ఫోన్లను మొబైల్ కౌంటర్లలో భద్రపరుచుకోవాలని ఆలయంలోకి తీసుకురాకూడదని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు.


మొబైల్స్‌ను దర్శనంలోకి తీసుకొస్తే అక్కడ దేవస్థానంలోని భద్రతా సిబ్బంది వద్ద వున్న భాక్స్‌లో వేస్తారన్నారు. అలాగే సంప్రదాయబద్ధమైన వస్త్రధారణతోనే దుర్గమ్మ దర్శనానికి రావాలన్నారు. అసభ్యకర దుస్తులతో దర్శనానికి రాకూడదని తెలిపారు.

# బార్ లైసెన్స్ దరఖాస్తుల గడువు 29 సాయంత్రం 6 గంటల వరకు పొడిగింపు

**విజయవాడ,ఆగస్ట26,ప్రభాతవార్తప్రతినిధి:** బార్ లైసెన్స్ దరఖాస్తుల గడువు ఆగస్టు 29 సాయంత్రం 6 గంటల వరకు పొడిగించినట్లు ఎక్సైజ్ కమీషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు.ఇందుకు సంబంధించిన లాటరీ డ్రా ఆగస్టు 30 ఉదయం 8 గంటలకు నిర్వహిస్తామని నిశాంత్ కుమార్ తెలిపారు. వినాయక చవితి, బ్యాంకు సెలవుల దృష్ట్యా గడువు పొడిగించినట్లు కమీషనర్ తెలిపారు. నిరంతర వర్షాలు, వరదల కారణంగా దరఖాస్తుల సమర్పణలో ఇబ్బందులు ఎదురైనట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి సవరణ షెడ్యూల్ విడుదల చేసినట్లు ఎక్సైజ్ శాఖ కమీషనర్ వివరించారు. కొత్త గడువులపై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలను నిషాంత్‌కుమార్ తెలిపారు.

# కురుబ,కురుమ,కురువ జాతి అభివృద్ధేలక్ష్యం

## - రాష్ట్ర కురుబ,కురుమ,కురువ సంఘం అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు



**తిరుపతి హెల్త్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఏపీ రాష్ట్రంలోని 12 కోట్ల మంది కురుబ,కురుమ, కురువ జాతి సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధే లక్ష్యం ఏపీ కురుబ, కురుమ, కురవ సంఘం పనిచేస్తోందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు తెలియజేశారు.తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జబ్బల శ్రీనివాసులు మాట్లాడారు. రాష్ట్రంలో 12 కోట్ల మంది మా జాతి బిడ్డలు ఉన్నారని,గత వైసీపీ ప్రభుత్వం, నేటి కూటమి ప్రభుత్వం మా జాతిని గుర్తించిన విషయాన్ని గుర్తు చేశారు. సంఘ బలోపేతంలో భాగంగా అన్ని జిల్లాల్లో సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా ఆగష్టు 28న అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం అజయ్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంతో పాటు అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతోందన్నారు. సంఘాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అవుతోందని, అక్టోబరు 12న విజయవాడలో సంఘం 10వ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామన్నారు. ముందుగా అన్నమయ్య జిల్లాలో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని, ఆ జిల్లా నూతన కార్యవర్గాన్ని అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజక వర్గాలైన కోడూరు, రాజంపేట, రాయచోటి,తంబళ్ళపల్లి, మదనపల్లి, పీలేరు ప్రాంతాలు, రాష్ట్రంలోని కురుబ కుల బంధువుల పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు రెడ్డికుమార్, రాజన్న, రామాంజనేయులు, సంఘం నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

# గణపయ్య బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

**కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం సర్వం సన్నద్ధమైంది. కాణిపాకం దేవస్థానంలో బుధవారం నుండి సెప్టెంబర్ 16 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈమేరకు ఉత్సవాలను గతంలో వలె సంప్రదాయరీతిలో వైభవంగా నిర్వహించడానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా ఆస్వేటి మండపం, సుపథమండపంలలో రంగవల్లికలను అందంగా తీర్చిదిద్దారు. ఉత్సవాల సందర్భంగా భక్తులందరికి త్వరితగతిన దర్శనం కల్పించేందుకు వీలుగా సామాన్య భక్తులతో పాటు విఐపీలకు, చంటిబిడ్డల తల్లులకు, వికలాంగులకు, ఉభయదారులకు ఆలయం వద్ద వేర్వేరుగా ప్రత్యేక క్యూలైన్లను సిద్ధం చేశారు. ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులందరికి స్వామివారి ప్రసాదాలు అందించేందుకు వీలుగా సుమారు 70 వేల లడ్డూ, ప్రసాదాలను సిద్ధం చేసి వుంచారు. వినాయక చవితి సందర్భంగా ఉభయదారులచే బుధవారం వేకువజామున స్వామివారికి ప్రత్యేక అభిషేకం అనంతరం 3గంటల నుండి భక్తులకు ఆలయంలో స్వామివారి దర్శనం కల్పించనున్నారు.

# జనవరి నాటికి అందుబాటులోకి విజయవాడ పశ్చిమ బైపాస్ !

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరానికి సునాయాసంగా చేరుకోవడానికి వీలుగా నిర్మిస్తున్న పశ్చిమ బైపాస్‌పై రోడ్డుపై వచ్చే ఏడాది జనవరి నాటిరి పూర్తిస్థాయిలో వాహనాలను అనుమతించనున్నారు. ఇప్పటికే ఈ రహదారిపై కొంత మేరకు అవసర సమయాల్లో వాహనాలను అనుమతిస్తున్నారు.ఈ రహదారిని పూర్తిగా వినియోగంలోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా మిగిలిన చిన్న పాటి పనులు ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. మొత్తంగా విజయవాడ పశ్చిమ బైపాస్ లో ప్యాకేజీ1లో భాగంగా గుండుగొలను కలపర్రు, ప్యాకేజీ2లో కలపర్రుచినఆవుటపల్లి వరకూ బైపా నిర్మాణ పనులను ఇప్పటికే పూర్తి చేశారు. ప్యాకేజీ3లో చినఆవుటపల్లి గొల్లపూడి, ప్యాకేజీ4లో గొల్లపూడికాజ వరకు జరగాల్సిన నిర్మాణ పనులకు సంబంధించిన అడ్డంకులు దాదాపు పూర్తి చేశారు. దీంతో జనవరి నాటికి విజయవాడ పశ్చిమ బైపాస్ రోడ్డుపై ప్రయాణం మొదలవుతుందనే ధీమాతో అధికార యంత్రాంగం ఉంది.ప్యాకేజీ3లో హైటెన్షన్ టవర్ల మార్పిడి అంశంపై వారం రోజుల్లో స్పష్టత వస్తుందటున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్16పై కాజ దగ్గర వెస్ట్ బైపాస్ ల్యాండింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.కీలకంగా ప్యాకేజీ ల్యాండింగ్ పనులు సాగుతున్నాయి. విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే వారు అనుసంధాన ప్రాంతానికి రాకుండా నేరుగా సర్వీస్ రోడ్డు నుంచి మళ్లించి 100 మీటర్ల దూరం తర్వాత హైవే ఎక్కించారు. ఈ పనులు పూర్తి చేసిన తర్వాత గుంటూరు నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా ఇదే విధంగా డైవర్ట్ చేయనున్నారు. అనుసంధానం చేస్తున్న ప్రాంతంలో సర్వీస్ రోడ్డులను వేరు చేస్తుంది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు భారీగా కోత!

## త్వరలో కొత్త మార్గదర్శకాలు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు అమలు చేస్తున్న ఫీ రియింబర్స్‌ మెంట్‌కు భారీగా కోత పడనుంది. దీనికి సంబంధించి మార్గదర్శకాలను మరింత కఠిన తరం చేయాలని సంక్షేమ శాఖలు నిర్ణయించాయి. రాష్ట్రం మొత్తం మీద ప్రతి ఏటా 12.51 లక్షల మంది ఫీజు రియింబర్స్‌మెంట్‌ను పొందుతున్నారు. ఇందులో 5 లక్షల మంది కొత్త వారు ఉండగా, అన్ని కోర్సులకు కలిపి సంవత్సరానికి 2,350 కోట్ల రూపాయలు చొప్పున ప్రభుత్వానికి ఖర్చవుతోంది. ఇప్పటి వరకూ సాంఘిక, గిరిజన సంక్షేమ విద్యార్థులకు ఎంత ర్యాంకు వచ్చినా పూర్తి ఫీజు రియింబర్స్‌మెంట్ చేస్తున్నారు. వెనుకబడిన తరగతులకు మాత్రం 10 వేల లోపు ర్యాంకు వస్తేనే ఇంజనీరింగ్‌లో మొత్తం చెల్లిస్తు, ఆపై ర్యాంకులకు 35 వేల రూపాయలను మాత్రమే ఇస్తున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఫీ రియింబర్స్‌మెంట్ భారం భారీగా పెరిగి వాటి నిమిత్తం బకాయిలు ఇప్పటికే దాదాపు 8.10 కోట్ల రూపాయల మేరకు పెరుగు పోయాయి. ఈ నేపథ్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హతల్లో మార్పులు చేసేందుకు సర్కార్ సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం దాదాపు 35 శాతం మంది విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్‌కు అర్హత కోల్పోయే అవకాశం ఉన్నట్లు అంచనా. ప్రధానంగా డిగ్రీ, ఇంజనీరింగ్ తదితర సాధారణ, సాంకేతిక కోర్సులకు గాను ఫీజు రియింబర్స్‌మెంట్ అర్హత విషయంలో కొత్తగా మార్గదర్శకాలను రూపొందించే పనిలో అధికారులు ఉన్నారు. ముఖ్యంగా ఒక సంవత్సరంలో 50 శాతం సబ్జెక్టులు పాస్ కావడంతో పాటు, 75 శాతం హాజరు ఉండాలనే నిబంధనలను కొత్తగా అమలు చేయనున్నట్లు సమాచారం. అంతేకాకుండా వివిధ సబ్జెక్టుల నిర్దిష్ట మార్పులను ప్రామాణికంగా తీసుకోనున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. డిగ్రీ కోర్సుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ లోపం ఎక్కువగా ఉన్న దృష్ట్యా అటువంటి విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ అమలు చేయకుండా అనర్హులుగా చేసే ఆలోచన చేస్తున్నారు. సాంకేతిక కోర్సులకు సంబంధించిన ప్రధాన సబ్జెక్టుల్లో కనీసం 60 శాతం మార్కులు తెచ్చుకున్న వారికే ఈ పథకాని వర్తింప చేయనున్నారు.

# ఈర్లపల్లి తండా రవినాయక్ మృతిపై విచారణ జరిపి నివేదికను ఇవ్వాలి

## మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా ఈర్లపల్లి తండాకు చెందిన రవినాయక్ మృతిపై విచారణకు ఆదేశించారు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. రవి నాయక్‌కి సకాలంలో చికిత్స అందకపోవడం వల్లనే మరణించారని పత్రికల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో మంత్రి విచారణకు ఆదేశించారు. ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, విచారణ జరిపించాలని అధికారులను మంత్రి మంగళవారం ఆదేశించారు. మృతికి కారణాలు ఏమిటో తేల్చి, ఎవరిదైనా నిర్లక్ష్యం ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మెడికల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్లు,, డాక్టర్ రాజారావు, డాక్టర్ నాగేందర్‌లతో కమిటీ ఏర్పాటు చేస్తూ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్రకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా నిర్లక్ష్యం జరిగి ఉంటే వైద్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.



ఆచార్య రాంరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆచార్య సంజీవ్ సోనావాణే, ఆచార్య వర్సిటీ విసి ఘంటా చక్రపాణి తదితరులు.

# విశ్వవిద్యాలయాల్లో డిజిటల్ ఆవిష్కరణలదే భవిష్యత్తు

## ఘనంగా అంబేద్కర్ వర్సిటీ 44వ వ్యవస్థాపక వేడుకలు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), అగస్టు 26, ప్రభాతవార్త:** మారుతున్న ఆధునిక సవాళ్లను అధిగమిస్తూ సరికొత్త డిజిటల్ ఆవిష్కరణలతో దూరవిద్యావిధానం అభివృద్ధిలో పయనిస్తుందని యశ్వంతరావు చవాన్ మహారాష్ట్ర విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య సంజీవ్ సోనావాణే అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ 44వ వ్యవస్థాపక వేడుకలను మంగళ వారం విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. 'సార్వత్రిక దూర విద్యలో కృత్రిమ మేధ ఆధారిత పరివర్తన పేరుతో నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సార్వత్రిక దూరవిద్య విధానం ఒక కొత్త యుగంలోకి ప్రవేశించిందని, దీనిలో ఆర్టిఫిషియల్ ఇంటి లిజెన్స్ ఎంతో ఆవశ్యకత సంతరించుకొందన్నారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఇం టికి దూరవిద్యను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. త్వరలో విశ్వవిద్యాలయంలో డిజిటల్ రిసోర్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ మైక్రో క్రెడెన్షియల్ కోర్సులను ప్రారంభించారు. జాతీయ సెమినార్ పరిశోధన పత్రాలను ఆవిష్కరించారు. ఘంటా చక్రపాణి సేకరించిన 1,100ల పుస్తకాలను వర్సిటీ లైబ్రరీకి అందించారు. కేంద్ర ప్రభు త్వం ఆధీనంలో పనిచేసే అనువాదిని సంస్థతో జరిగిన అవగాహన ఒప్పం దం మేరకు ఆయా ఒప్పందపత్రాలను సంస్థ సిఇఒ చంద్రశేఖర్ చేతుల మీదుగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ విజయకృష్ణారెడ్డి మార్చుకున్నారు. కార్య క్రమంలో పలువురు అధ్యాపకులు, డీన్లు, బోధన, బోధ నేతర సిబ్బంది, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు ఆచార్య జి.రాంరెడ్డి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# రాష్ట్రంలో పాలన పక్కకుపెట్టి ఢిల్లీ టూర్లు, విదేశాలకు వెళ్లిన ఘనత రేవంత్‌రెడ్డిదే

## బిజెపి అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జి ఎన్.వి.సుభాష్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత 20 నెలల పాలనలో ప్రజాసమస్యలను పట్టించుకోకుండా 50సార్లు ఢిల్లీతోపాటు బీహార్, కలకత్తా, విదేశాల టూర్లకు వెళ్లిన ఘనత కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని బిజెపి అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1978-83 మధ్య ఐదు సంవత్సరాల్లో నలుగురు ముఖ్యమంత్రులు మారినా, ఒక ముఖ్యమంత్రి మాత్రమే 75 సార్లు ఢిల్లీకి వెళ్లాడు. కానీ రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల్లోనే దాదాపు ఆ రికార్డుకు దగ్గరయ్యారన్నారు. ప్రజలు అడుగుతున్నారు... మేము ఎన్నుకున్న ముఖ్యమంత్రి ఎక్కడ? ఎప్పుడూ ఢిల్లీలోనా, బీహార్‌లోనా, లేదంటే విదేశాల్లోనా? అంటూ ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఎప్పుడైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవాలనుకుంటే - వారు హైదరాబాద్‌లో ఉండరు, సెక్రటేరియట్‌కి రావడం లేదు, ప్రజలకు అసలు అందుబాటులో ఉండడం లేదు,

ఎప్పుడూ ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి తిరుగుతూనే ఉన్నారు అన్నారు. అందుకే ఆయనకు సరిపోయే బిరుదు ఒకటే -ది బెస్ట్ హాపింగ్ చీఫ్ మినిస్టర్ ఆఫ్ ది కంట్రీ, ఇటీవల సోనియా గాంధీ రేవంత్ రెడ్డికి బాస్కర్ అవార్డు ఇచ్చినట్లే, ఇకపై ఈ హాపింగ్ చీఫ్ మినిస్టర్ అవార్డు కూడా ఆయనకే దక్కుతుందన్నారు. గ్యారెంటీలు అని చెప్పి, హామీలు అని చెప్పి, కొత్త కొత్త స్కీమ్స్ తెస్తామని పదే పదే చెబుతూ ప్రజలను మోసం చేశారన్నారు. ఇటీవల మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు వివిధ జిల్లాల పర్యటనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రజలు పెద్ద సంఖ్యలో ఆయన వద్దకు వచ్చి పిటిషన్లు, మెమోరాండాలు ఇచ్చారని, ముఖ్యమంత్రికి కనీసం ఒకసారి చెప్పండి.. మా సమస్యలు విని పరిష్కరించేలా హితవు పలకండి అని ప్రజలు వేడుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. సిఎం రేవంత్ రెడ్డి హోం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నా, గత 20 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అనేక ఘోరాలు జరిగాయి. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు పెరిగాయని, మహిళలపై అత్యాచారాలు భయంకరంగా పెరిగాయన్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టి, కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులను సక్రమంగా వినియోగించి ఉంటే, తెలంగాణ రాష్ట్రం ఈ రోజుకి మరింత అభివృద్ధి చెంది ఉండేదన్నారు. పక్క రాష్ట్రాలతో పోటీపడే స్థాయిలో నిలిచేది. కానీ ఆ అవకాశాన్ని వినియోగించుకోలేక, ప్రజలను మోసం చేశారన్నారు.

# 29 నుంచి ఎడ్‌సెట్ సెకండ్‌ఫేజ్ కౌన్సెలింగ్

## సెప్టెంబరు 11న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ ఈ నెల 29 నుంచి ప్రారంభించనున్నారు. ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 2 వరకు ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకొని, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండు రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థుల లిస్టును సెప్టెంబర్ 4న ప్రకటించనున్నారు. అర్హులైన వారు సెప్టెంబర్ 5, 6 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 7న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు.

వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 11న సీట్ల కేటాయింపు చేస్తారు. సీట్లు పొందిన వారు సెప్టెంబర్ 12 నుంచి 16 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని కన్వీనర్ సూచించారు. రాష్ట్రంలో 14,295 కన్వీనర్ కోటా సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటి కోసం మొదటి విడతలో 17,151 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 9955 మందికి సీట్ల కేటాయింపు చేశారు.

# పెండింగ్‌లోని ఎస్టీ ప్రత్యేక నిధుల వినియోగానికి చర్యలు

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం హయాం నుంచి పెండింగ్‌లో ఉన్న ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని గిరిజన సంక్షేమ శాఖలో మంగళవారం జరిగిన సమా వేశంలో మాట్లాడుతూ ఎస్టీల సంక్షేమం కోసం ఆయా సంవత్సరాలలోనే ఖర్చు కాకుండా మిగిలిపోతున్నాయని చెప్పారు. వాటిని అదే యేడాది సకాలంలో ఖర్చు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామ న్నారు. అలాగే ఎస్టీ ఉద్యోగులకు ఉద్యోగాలలో ప్రమోషన్లు సకాలంలో వచ్చేలా రోస్టర్ విధానాన్ని పటిష్టం చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ ఆశించిన విధంగా జరిగేలా చూడాలన్నారు. విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలు వెంటనే విడుదలయ్యేలా చర్యలు తీసుకోవడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ దేశంలో అన్ని కార్పొరేషన్లూకొంత నిర్వీర్యమైనాయని, ఈ విషయంలో ప్రభుత్వ సహకారం ఆయా కార్పొరేషన్లకు అవసరమన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో చర్చించిఇప్పటికే కొన్ని విధాన పరమైన నిర్ణయాలను తీసుకోగలి గామన్నారు. ఇక మీదట ఎస్సీ ఎస్టీ కమీషన్ ఇచ్చే సలహాలు, సూచనలు పాటిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు నీలాదేవి, రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, శంకర్, రేణికుంట్ల ప్రవీణ్‌తో పాటు, గిరిజన సంక్షేమ కార్యదర్శి వర్షిణి, అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్‌రెడ్డి, ఎస్టీ గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాలి

## ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యూరియా కొరత లేదని, రైతులు ఎటు వంటి ఆందోళన చెందవద్దని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. యూరియా విక్రయించే పి. ఏ.సి.ఎస్., ప్రైవేట్ ఎరువుల డీలర్ షాపుల వద్ద ప్రభుత్వ అధికారిని నియమించి పర్యవేక్షణ చేసేలా బాధ్యతలు అప్ప గించాలని ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎం.ఎల్.సి.లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ లు, ఎస్.పి.లు, వ్యవసాయ అధికారులు, సహకార శాఖ అధికారులతో యూరియా సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ సీజన్ పూర్తి అయ్యే వరకు యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి .లు ప్రత్యేక దృష్టి సారించి నిశితంగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యూరియా సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరిగినా, దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించిన అటువంటి ఎరువుల డీలర్ లపై, నకిలీ విత్తనాలు విక్రయించిన, అధిక రేటుకు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్‌లు, ఎస్.పి.లను ఆయన ఆదేశించారు. యూరియా పంపిణీ జరగడం లేదని ఆరోపణలు వస్తున్నా యని వాస్తవంగా కేంద్రం నుండి రావాల్సిన 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా ఇప్పటివరకు 5.72 లక్షల మెట్రిక్‌టన్నుల యూరియా వచ్చిందని ఇంకా సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని తెలిపారు. పూర్తిగా యూరియా వస్తే రైతులకు ఎటువంటి ఇబ్బంది రాదని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్రంతో, కేంద్ర మంత్రులతో మాట్లాడి వెంటనే యూరియా రాష్ట్రానికి వచ్చేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. సమావేశంలో ఎం.ఎల్.సి కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, చిక్కుడు వంశీ కృష్ణ, కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డి, చిట్టెం పర్ణికా రెడ్డి, తూడి మేఘా రెడ్డి, డి.సి.సి. బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# సాంకేతిక సమస్యల్లో రామగుండం ఎరువుల ప్లాంట్

## యూరియా ఉత్పత్తికి బ్రేక్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రానికి అత్యధికంగా యూరియాను సరఫరా చేసే రామ గుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సీఎల్) ప్లాంట్ సాంకేతిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతోంది. తరచూ ప్లాంట్‌లో సాంకేతిక సమస్యలు ఏర్పడి యూరియా ఉత్పత్తికి తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి, దీని ఫలితంగా రాష్ట్రానికి సకాలంలో, వాటా ప్రకారం రావాల్సిన యూరియా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ ప్లాంట్ 2021 మార్చి 22న యూరియా ఉత్పత్తిని ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు 20 సార్లు సాంకేతిక సమస్యలు ఏర్పడి నిలిచిపోయింది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రెండు సార్లు ప్లాంట్ షట్డౌన్ కాగా, తాజాగా హెచ్టీఆర్ మెషినరీలో సాంకేతిక లోపం కారణంగా ఉత్పత్తి మళ్లీ నిలిచిపోయింది. దీని ప్రభావం యూరియా ఉత్పత్తిపై చూపుతోంది. రామగుండం యూరియా ప్లాంట్లో సాంకేతిక సమస్యలు తలెత్తిన సందర్భం లో పైప్లైన్లలో అమోనియా లీక్ అవుతోంది. దీంతో ప్లాంట్ మొత్తాన్ని రోజుల తరబడి షట్ డౌన్ చేయాల్సి వస్తోంది. మే 8న ప్లాంట్లో ఏర్పడిన లీకేజీ సమస్య కారణంగా జూన్ 15 వరకు 39 రోజులు ప్లాంట్ను షట్డౌన్ చేశారు. మళ్లీ జులై 16న సమస్య ఏర్పడడంతో ఆ రోజు నుంచి ఆగస్ట్ 4 వరకు 20 రోజులు ప్లాంట్ షట్డౌన్ అయింది. అలాగే హీట్ ట్రాన్స్ఫర్మింగ్ రీఫార్మర్ (హెచ్టీఆర్) లో ఈ నెల 14న టెక్నికల్ ఇష్యూతో లీకేజీ ఏర్ప డడంతో ప్లాంట్ మరోసారి షట్ డౌన్ అయింది. ఈ మెషీన్లో సాంకేతిక లోపం ఏర్పడితే దానికదే ఆటోమేటిక్గా ట్రిప్ అవుతుంది. ఈ సమస్య ప్లాంట్‌లో నిత్యకృత్యంగా మారింది. ప్రస్తుత 2025-26 సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 4 లక్షల టన్నుల యూరియా ఉత్ప త్తిని లక్ష్యంగా పెట్టుకోగా, 2.71 లక్షల టన్నుల ఉ త్పత్తి మాత్రమే చేయగలిగారు. ఈ నెలలో 65 వేల టన్నుల యూరియా ఉత్పత్తిచేసి రవాణా చే యాలని నిర్ణయించుకున్నా, కేవలం 24వేల టన్నుల యూరియాను మాత్రమే సరఫరా చేసింది.

# పెన్షనర్లను మోసం చేసిన ముఖ్యమంత్రి

## ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచాలి

## 9న హైదరాబాద్‌లో పెన్షన్‌దారుల మహాగర్జన

## ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



మంగళవారం జడ్చర్లలో నియోజకవర్గ సన్నాహక సదస్సు మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త:** వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వకుండా మోసం చేశాడని ఎంఆర్‌పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆరోపిం చారు. దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలకు, వృద్ధు లు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ.4 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్‌దారుల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో నియోజకవర్గ సన్నాహక సదస్సు నిర్వ హించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ నెల ఓటు వేయండి, వచ్చే నెల నుండే పెన్షన్ తీసుకోండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఓటు వేశాక ముఖ్యమంత్రి అయి పెన్షన్ దారులం దర్నీ ఘోరంగా మోసం చేశాడని విమర్శించాడు. రేవంత్‌రెడ్డి చేసిన మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్‌దారు లకు అన్యాయం చేస్తున్నాయన్నారు. 50లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మాదిగ రిజర్వే షన్ పోరాట సమితి పోరాటం చేస్తుందన్నారు. పెన్షన్లు పెంచకపోతే చలో హైదరాబాద్ సెప్టెంబర్ 9న పెరేడ్‌గ్రౌండ్‌లో లక్ష లాది మందితో మహాగర్జన నిర్వహిస్తు న్నామన్నారు. కార్యక్రమం లో వికలాంగ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు బి.కె నరసింహం, ప్రధాన కార్యదర్శి నరేందర్ పాల్గొన్నారు.

# మిగిలిపోయిన భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

## ఎస్‌ఎలుగా పదోన్నతులు కల్పించినందుకు

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు: ఆర్‌యుపిపి రాష్ట్ర కార్యవర్గం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిగిలిపోయిన భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్‌గా పదోన్నతులు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలం గాణ (ఆర్‌యుపిపి టిజి) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. భాషా పండితులకు ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్(ఎస్‌ఏ) లాంగ్వేజెస్‌గా పదోన్న తులు కల్పించిన ప్రజాప్రభుత్వానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ కృతజ్ఞ తలు తెలిపారు. తమ సంఘం చేసిన ప్రాతినిధ్యం మేరకు అనతి కాలం లోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగు, హిందీ, ఉర్దూ తదితర భాషాపండి తులకు స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్న తులు కల్పించి నందుకు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నా మన్నారు. రాష్ట్రంలో ఉన్నతీకరించవలసిన 1000 భాషా పండితుల పోస్టులను కూడా ఉన్నతీ కరించి.. పదోన్నతులు లభించని భాషాపండి తులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ముఖ్య మంత్రిని కోరుతున్నామన్నారు. పదోన్న తుల ప్రక్రియలో సహాయసహకారాలు అందించిన రాష్ట్ర విద్యాశాఖ అధికారులందరికీ పండిత పరిషత్ పక్షాన ధన్యవాదములు తెలియజేస్తున్నా మన్నారు. స్కూల్ అసిస్టెంట్ భాషలుగా పదోన్నతులు పొందిన

వారికి శుభాకాంక్షలు తెలుపుతూ.. తెలంగాణ రాష్ట్రంలో భాషల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గతంలో భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించగా.. ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల్లోనూ భాషా పండితులకు 500 మందికిపైగా పదో న్నతులు లభించినట్టు వారు తెలిపారు.

# జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని జీర్ణించుకోలేని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** సెప్టెంబర్‌లో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికలో భాగంగా ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉండడం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జీర్ణించుకోలేకపోతున్నారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి విమర్శించారు. అమిత్ షా గుజరాత్ రాష్ట్ర హోమ్ మంత్రిగా ఉన్నప్పుడు సౌరబ్ ఎన్‌కౌంటర్‌కి సంబంధించి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పుతో .. అమిత్‌షా రెండు సంవత్సరాల పాటు గుజరాత్ రాష్ట్రం వెలుపల ఉండవలసి వచ్చిందని గుర్తు చేశారు. అప్పటి తీర్పుపై అమిత్‌షా ఇప్పుడు తన అక్కసు వెళ్లగక్కుతున్నాడని చాడా మండిపడ్డారు. కేంద్ర హోంశాఖ మంత్రిగా ఉండి న్యాయ వ్యవస్థ మీద మచ్చ తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలిస్తే మావోయిస్టులు 20 సంవత్సరాలు ముందుకెళ్తారని అమిత్ షా అనడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మోడీ, అమిత్‌షా మావోయిస్టుల అవ శేషాలు లేకుండా చేయాలని చూస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య మూల సూత్రాలకు విరుద్ధమన్నారు. దేశంలో ప్రశ్నించే గొంతుకలను నొక్కుతు న్నారని, 100 శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబాపై నిందారోపణలు చేసి 9 సంవత్సరాలు జైలులో పెట్టడంతో చనిపోయారని, చివరికి సుప్రీంకోర్టు కూడా సాయిబాబా నిర్దోషి అని తీర్పు ఇవ్వడం పట్ల అమిత్‌షాకు చెంపపెట్టు లాంటిన్నారు చాడ వెంకట్‌రెడ్డి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వం పట్ల దేశంలోని జడ్జీలు స్పందిస్తున్నారని.. ఎన్డీఏ కూటంలో కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆలోచించి మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్య రక్షణ వైపు ఉండాలని చాడ వెంకట్‌రెడ్డి సూచించారు.

# రూ.2 వేల కోట్ల రుణం తీసుకున్న సర్కార్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రిజర్వ్ బ్యాంక్ నిర్వహించిన బహిరంగ వేలంలో తెలంగాణ రాష్ట్ర సర్కారు రూ.2 వేల కోట్లు రుణం సేకరించింది. అందుకు గాను ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను మంగళవారం ఈ వేలం వేయడం ద్వారా సమీకరించింది. ఈ రూ.2 వేల కోట్ల మొత్తానికి గాను మూడు భాగాలుగా సెక్యూరిటీ బాండ్లను సమర్పించింది. ఇందులో 26 ఏండ్ల కాలానికి రూ.500 కోట్లు, 28 ఏండ్ల కాలానికి రూ.1,000 కోట్లు, 30 ఏండ్ల కాలపరిమితితో మరో రూ.500 కోట్లు చొప్పున రుణాన్ని సమీక రించింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల కింద రూ.54,009 కోట్లు సమీకరించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం 2025-26 వార్షిక అంచనా బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ఇందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ రూ. 33,900 కోట్లు మేర రుణం తీసుకుంది. దీంతో వార్షిక అంచనా బడ్జెట్‌లో ప్రతి పాదించిన రుణ సమీకరణలో 60 శాతం దాటింది.

# యూరియా కొరతపై బిజెపి తప్పుడు ప్రచారం తగదు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్,ఆగస్టు 26, ప్రభాతవార్త:** యూరియా కొరతపై బిజెపి తప్పుడు ప్రచారం తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ, రైతు లకు కావాల్సిన యూరియాను అందించడంలో కేంద్రప్రభుత్వం నిరక్ష్యధ్లోరణితో వ్యవహరిస్తుందన్నారు. రైతులు యూరియా కొరకు నెల రోజులుగా రోడ్లపైకి వస్తున్నప్పటికీ బిజెపి నాయకులు కుంటి సాకులు చెబుతూ "కృత్రిమ కొరత" సృష్టించారనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ఈ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా కేంద్రం నుండి రాష్ట్రానికి కావాల్సి నంత యూరియాను తెప్పించడానికి రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నులు యూరియా కావాల్సి ఉండగా.. 1.5 లక్షల టన్నులను కేంద్రం తగ్గించిందన్నారు. ఇవ్వాల్సిన కోటాను కూడా ఇంత వరకు సకాలంలో సరఫరా చేయకపోవడంతో యూరియా కొరత ఏర్పడిందన్నారు. రైతులంతా సహకార సంఘాలు, షాపుల ముందు పడిగాపులు కాస్తున్నారని..ప్రభుత్వ కార్యాలయాల ముందు, రహదారుల మీద నిరసనలు తెలియజేస్తున్నారని చెప్పారు. నిరసనలు జరుగుతున్న చాలా చోట్ల తొక్కిసలాటలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ఠంలోని రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ నుండైనా రాష్ట్ర అవసరాలకు యూరియాను సరఫరా చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనేకసార్లు కోరినప్పటికీ.. ఉద్దేశ్యపూర్వకంగానే కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం యూరియా కొరతను తీర్చడానికి, బ్లాక్ మార్కెట్‌ను నిరోధించడానికి ప్రభుత్వ సంస్థలైన హాకా, సహకార సంఘాల ద్వారా సరిపడా ఎరువులను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రానికి అవసరమైన యూరియాను కేంద్ర ప్రభుత్వం నుండి తెప్పించడానికి అన్ని రకాల చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డ్యూయల్ డిగ్రీ కోర్సులకు కౌన్సెలింగ్

**హైదరాబాద్ (అత్తాపూర్), ఆగస్టు 26, ప్రభాతవార్త :** ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా బి.ఎస్సీ. (ఆనర్స్) అగ్రికల్చర్, బిఎస్సీ (ఆనర్స్) కమ్యూనిటీ సైన్స్, బి.టెక్ (ఫుడ్ టెక్నాలజీ), బి.టెక్( అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) కోర్సులలో సీట్ల భర్తీకి వాక్ ఇన్ కౌన్సిలింగ్ ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ. సీహెచ్ విద్యాసాగర్ ప్రకటించారు. అదేరోజు అనగా 30వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ కోర్సు బి.ఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల కోసం వాక్ ఇన్ కౌన్సిలింగ్ జరగ నుందని రిజిస్ట్రార్ తెలిపారు. రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ రెండు కౌన్సెలింగ్‌లు నిర్వహించనున్నట్లు వివ రించారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, వెబ్ సైట్‌లో సూచించిన రుసుమును తీసుకొని కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ఆయన సూచించారు.



రిజిస్ట్రార్ డా.విద్యాసాగర్

# ఈ సినిమా చేసినందుకు గర్వపడుతున్నాను

అనుపమ పరమేశ్వరన్ లేటెస్ట్ సూపర్ హిట్ 'పరదా'. సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించారు. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇచ్చారు. దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆగస్ట్ 22న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని థియేటర్స్‌లో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ నిర్వహించారు. ఇందులో



హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. తెలుగు సినిమాలో పరదా ఒక డేరింగ్ స్టెప్. ఇలాంటి కథని బిలీవ్ చేసి ప్రొడ్యూస్ చేసిన మా నిర్మాత విజయ్‌కి ముందుగా ధన్యవాదాలు. ఇలాంటి సినిమాని చేసినందుకు గర్వపడుతున్నాను.పరదా నా కెరీర్‌లో మోస్ట్‌ఫేవరెట్ ఫిలిం. కెరీర్‌లో బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చానని రివ్యూస్ రావడం చాలా ఆనందంగా ఉంది. నేషనల్ మీడియా సినిమా గురించి చాలా అద్భుతంగా రాస్తున్నారు. ఈ సినిమా విషయంలో నేను ఎప్పటికీ గర్వపడుతూనే ఉంటాను. మంచి సినిమాని ప్రోత్సహించాలి అనుకునే వారు తప్పకుండా పరదా సినిమా చూడండి. డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ,ఈ సినిమాకి నేషనల్ వైడ్‌గా చాలా మంచి రివ్యూస్ వచ్చాయి. సినిమాకి సపోర్ట్ చేసిన రివ్యూ రైటర్స్ అందరికీ థాంక్యూ. ఇందులో కొన్ని తప్పులు గురించి కూడా రాశారు. వాటిని కూడా నేను యాక్సెప్ట్ చేస్తున్నాను. అయితే ఇందులో చాలా అద్భుతమైన కంటెంట్ ఉంది. సినిమా చూసిన వాళ్ళు చాలామంది అప్రిషియేట్ చేశారు. తప్పకుండా ఈ సినిమాకి తనకి నేషనల్ అవార్డు వస్తుందని నమ్మకంగా ఉన్నాను. తన కెరీర్ లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చింది. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నిర్మాత విజయ్ మాట్లాడుతూ,ఈ సినిమా మొదలైనప్పుడు ఎలాగున్నామో, ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత కూడా అంతే హ్యాపీగా ఉన్నాం. అది నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆడియన్స్ ఈ సినిమా చూసి వాళ్ళు ఇచ్చిన రివ్యూస్ చాలా జెన్యూన్‌గా అనిపించాయి. ఈ సందర్భంగా ఆడియన్స్‌కి అందరికీ థాంక్యూ. ఈ సినిమా చాలా మంది అమ్మాయిల్ని అమ్మాయిల జీవితాన్ని గుర్తు చేసిందని ఒక పెద్దావిడ చెప్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. ఈ సినిమాకి చాలా మంచి అప్రిషియేషన్స్ వచ్చాయి. ఈ సినిమా గురించి అందరూ హానెస్ట్ గా రాయడం చాలా ఆనందంగా ఉంది. అందరూ ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. అందరు కూడా ఈ సినిమాతో కనెక్ట్ అవుతారని నమ్మకం ఉంది.ఎడిటర్ ధర్మేంద్ర మాట్లాడుతూ, ఇలాంటి సినిమా చేయాలంటే నిర్మాతకి చాలా ధైర్యం కావాలి. అందుకు ముందుగా నిర్మాత విజయ్‌ని అభినందిస్తున్నాను. అనుపమ, సంగీత, దర్శన ఈ ప్రాజెక్టులో చేరడం వల్ల ఈ సినిమాకి చాలా ప్లస్ అయింది. రాయ్ మయూర్ సపోర్ట్‌కి కృతజ్ఞతలు. ప్రవీణ్ ఏ సినిమా చేసిన ఒక మంచి విజన్ తో చేస్తాడు. ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చాలా అద్భుతంగా ఉంది. ఈ సినిమాకి ఇంత మంచి రెస్పాన్స్ ఇచ్చిన అందరికీ ధన్యవాదాలు. థాంక్‌యూ మీట్ లో పరదా యూనిట్ అందరూ పాల్గొన్నారు.

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు.వృతి వాఘాని, శ్రీదేవి విజయ్ కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.




టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో నారా రోహిత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**సుందరకాండ భైరవం కంటే ముందే స్టార్ట్ అయిందా?**

## చూస్తున్నంతసేపు ఆడియన్స్ నవ్వుతూ ఉంటారు

నిజానికి కం బ్యాక్ సుందరకాండతోనే చేయాలి. 2022 లోనే ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ స్టార్ట్ చేశాము. ఈ సినిమా చూస్తున్నంత సేపు ఆడియన్స్ ఫేస్ లో ఒక స్మైల్ ఉంటుంది. లైటర్ వెన్ లో చాలా లైవ్లీగా మంచి ఫన్ తో ఉంటుంది.

**సీరియస్ పాత్రలు చేశారు..మళ్లీ నవ్వించే క్యారెక్టర్ చేస్తున్నారు ఎలా అనిపిస్తోంది?**

ఈ క్యారెక్టర్‌ని చాలా ఎంజాయ్ చేశాను. సుందరకాండ చాలా క్లీన్ ఫిలిం. సీన్స్ ట్రీట్మెంట్ చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. అందరికీ కనెక్ట్ అయ్యేసినిమా.

**ఇది ఏజ్ గ్యాప్ లవ్ స్టోరీ నా?**

ఈ ప్రేమ కథలో ఉన్న కాన్ఫ్లిక్ట్ ఇప్పుడే చెప్పలేను. **డైరెక్టర్ వెంకటేష్ గురించి ?** వెంకటేష్ ఏ కథ అనుకున్నాడో ఆ కథని అద్భుతంగా స్క్రీన్ మీద ట్రాన్స్లేట్ చేశాడు. తను చాలా సెన్సిబుల్ డైరెక్టర్.

**నరేష్ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

ఆయన చాలా అనుభవంఉన్ననటుడు. ఏ పాత్రనైనా చాలా అద్భుతంగాచేయగలరు.

# 'బ్రహ్మాండ' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్...

మొట్ట మొదటిసారిగా ఒగ్గు కళాకారుల నేపథ్యం లో తెరకెక్కిన సినిమా ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఆధ్యాత్మిక కథలకు కూడా మంచి ఆదరణ లభిస్తుంది. ఒకవైపు పెద్ద సినిమాలు ఎలా అయితే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొస్తున్నాయో, మరోవైపు చిన్న సినిమాలు చాలామంది హృదయాలను తాకుతున్నాయి. ఇక ప్రస్తుతం రాబోతున్న సినిమాలలో బ్రహ్మాండ సినిమా ఒకటి. ఈ సినిమా శుక్రవారం రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సినిమాలో నటి ఆమని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.




నటి ఆమని మాట్లాడుతూ,బ్రహ్మాండ మూవీ తెలుగు ప్రేక్షకులకి ఓ కొత్త అనుభూతి అనుభూతిని ఇస్తుంది అని తెలిపారు. అలానే ఈ సినిమా గురించి మరిన్ని విషయాలను చెప్పారు నటి ఆమని. ఇంత మంచి సినిమా సినిమా డైరెక్ట్ చేసిన రాంబాబు మన మధ్య లేకపోవడం బాధకారం.

హీరో బన్నీ రాజు మాట్లాడుతూ,ఈ సినిమాలో నాది అద్భుతమైన పాత్ర. సినిమా నా కెరీర్‌లో గుర్తుండిపోతుంది. ఈ సినిమాను శుక్రవారం రిలీజ్ చేయబోతున్నాం. అందరూ చూసి ఆదరించండి. ముఖ్యంగా క్లైమాక్స్ ని మిస్ చేయకండి. అందమైన అనుభూతిని పొందుతారు. నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ, స్క్రిప్ట్ దశలో మేము అనుకున్నది అనుకున్నట్టుగా .. అంతకుమించి చిత్రీకరించా చిత్రీకరించాం. మా డైరెక్టర్ ఇప్పుడు మా మధ్య లేకపోవడం బాధకరం. ముఖ్యంగా ఆమనిబలగం జయరాం గారు కొమురక్క గార్ల సహకారం మేము మరవలేము అని చెప్పారు. నటీనటులు : ఆమని బలగం జయరాం కొమరక్క బన్నీ రాజు, కనీకావాధ్వ చత్రపతి శేఖర్ అమిత్, దిల్ రమేష్ ప్రసన్నకుమార్ దేవిశ్రీ కర్తానందం తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు నిర్మాత : దాసరి సురేష్ సహ నిర్మాత: దాసరి మమత , కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం :రాంబాబు, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ : కాసుల కార్తీక్ ఎడిటింగ్ : ఎమ్మార్ వర్మ ,సంగీతం : వరికుప్పల .

# 'మిరాయ్' ట్రైలర్ ఆగస్టు 28న విడుదల



సూపర్ హీరో తేజ సజ్జా, మనోజ్ మంచు, కార్తీక్ ఘట్టమనేని, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియా ఫిల్మ్ 'మిరాయ్' ట్రైలర్ ఆగస్టు 28న రిలీజ్ సినిమా సెప్టెంబర్ 12న రిలీజ్. సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా సూపర్ హీరో విజువల్ వండర్ 'మిరాయ్'లో సూపర్ యోధ పాత్రలో అలరించబోతున్నారు.

ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, బిటిఎస్ వీడియో వైబ్ ఉంది సాంగ్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ట్రైలర్ ఆగస్టు 28న లాంచ్ చేయనున్నారు. హీరో, విలన్ పవర్ ఫుల్ గా కనిపించిన ట్రైలర్ పోస్టర్ అదిరిపోయింది. తేజ సూపర్ యోధాగా ఎనర్జీతో మెరుస్తున్న మ్యాజికల్ స్టిక్ తో కనిపించగా, మనోజ్ ఫెరోషియస్ బ్లాక్ స్వోర్డ్‌గా, భారీ ఖడ్గాన్ని పట్టుకుని ఎదురు నిలబడ్డాడు. ఈ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళాయి.ఈ చిత్రంలో తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, శ్రీయా శరణ్, జయరామ్, జగపతిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు.

ట్రైలర్ పోస్టర్ ద్వారా మేకర్స్ సినిమాను సెప్టెంబర్ 12న ఎనిమిది భాషల్లో 2డి, 3డి ఫార్మాట్లలో విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు.

# బ్యూటీఫుల్ ఎంటర్‌టైనర్ 'కన్యా కుమారి'



ఇంత మంచి సినిమాకి ఖచ్చితంగా సపోర్ట్ చేయాలనిపించింది. ఆడియన్స్ తప్పకుండా కనెక్ట్ అవుతారు: నిర్మాత బన్నీవాసు ప్రముఖ నటి మధుశాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ 'కనా కుమారి' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ,అందరికీ నమస్కారం. డైరెక్టర్ సృజన్ ఈ సినిమా చూడమని చాలా రోజులుగా అడిగారు.

తర్వాత మధు శాలిని ఈ సినిమా గురించి చెప్పారు. మధు శాలిని సినిమాలో సంపాదించి మళ్లీ సినిమాల్లోనే ఇన్వెస్ట్ చేయడం అనేది చాలా గొప్ప విషయం. కచ్చితంగా ఇలాంటి ఒక మంచి టీం కి సపోర్ట్ చేయాలని అనిపించింది. ఈ సినిమా చూశాను. చాలా హానెస్ట్ సినిమా. మంచి స్క్రీన్ ప్లే తో లైటర్ వెయిన్ ట్రీట్మెంట్ తో డైరెక్టర్ చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పంట పొలాలతో ఒక ప్రేమ కథని ముడి పెడుతూ చెప్పడం అనేది నాకు చాలా నచ్చింది. సినిమా స్క్రీన్ ప్లే చాలా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. గీత్ సైని చాలా అద్భుతంగా నటించింది. తన క్యారెక్టర్ గుర్తుండిపోతుంది. గీత్ సైని, శ్రీచరణ్ చాలా క్యూట్ గా కనిపించారు.

ఈ మధ్యకాలంలో నేను చూసిన బెస్ట్ పెయిర్ ఇది. ఈ సినిమాని సపోర్ట్ చేయడానికి థియేటర్లో రిలీజ్ చేస్తానని చెప్పడానికి మెయిన్ రీజన్ ఈ సినిమా నాకు చాలా నచ్చింది. చాలా హార్డ్ వర్క్ తో చేసిన సినిమా. సృజన్ ఈ సినిమా కోసం చాలా ఇన్వెస్ట్ చేశారు. ఇలాంటి సినిమాని సపోర్ట్ చేస్తున్న మధుకి ధన్యవాదములు. చాలా ఈ సినిమా నాకు నచ్చింది. ఇంత మంచి సినిమాకి హెల్ప్ చేయాలని సపోర్ట్ చేయాలని ముందుకు వచ్చాను. గత నాలుగు రోజులుగా ఈ సినిమాకి ఈ సినిమాని చూసి నాకు చాలా మంది ఫిలిం మేకర్స్ చాలా బాగుందని చెప్తున్నారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ,ఈ సినిమా మొదలైనప్పుడే బన్నీ వాసు కి చూపిస్తే బాగుంటుందని అనుకున్నాను. కచ్చితంగా కథలోని కొత్తదనానికి ఆయన ప్రోత్సహిస్తారు అని నమ్మకం ఉండింది చాలాసార్లు ప్రయత్నించాను కానీ కుదరలేదు. లక్కీగా ఆ ప్రాసెస్ లో మధు వచ్చారు. మధు ద్వారా ఈ సినిమాని బన్నీ వాసుకి చూపించగలిగాము. ఆగస్టు 27న రిలీజ్ అవుతుంది అంటే కారణం బన్నీ వాస్ . ఆయన సపోర్ట్ వల్లే మేము రిలీజ్ చేయగలుగుతున్నాము. కంటెంట్ నమ్మి సినిమా తీశాము.

బన్నీ వాసుకి ఈ సినిమా నచ్చడం ఆయన రిలీజ్ చేయడం మా మొదటి సక్సెస్ గా భావిస్తున్నాం. ఫ్రెష్ కంటెంట్ ఉంటుంది.ఆడియన్స్ అందరికి కచ్చితంగా నచ్చుతుందని భావిస్తున్నాం. మూవీ ప్రజెంటర్ మధుశాలిని మాట్లాడుతూ, ఈ సినిమా మీద నాకు చాలా నమ్మకం ఉంది. ఈ సినిమా చూసినప్పుడే నాకు కచ్చితంగా ఈ సినిమాని ప్రమోట్ చేయాలనిపించింది. డైరెక్టర్ ప్యాషన్ డెడికేషన్ ఆ జర్నీ అంత విన్న తర్వాత నేను ఈ మాత్రమైనా చేయకపోతే ఇండస్ట్రీలో ఉండి వృధా అనిపించింది. ఇంత మంచి సినిమాతో అసోసియేట్ కావడం, బన్నీ వాసు మాకు సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుంది.

# ఘనంగా 'మిస్టర్ రాము' మూవీ ఆడియో విడుదల



బొంత రాము హీరోగా నటిస్తున్న సినిమా "మిస్టర్ రాము". ఈ చిత్రంలో అజయ్ ఘోష్ విలన్ గా నటిస్తున్నారు. జబర్దస్త్ అప్పారావు మరో కీ రోల్ పోషించారు. ఈ చిత్రాన్ని రేణుక దేవి ఫిలింస్ బ్యానర్ పై బొంత రాము నిర్మించారు. అజయ్ కౌండిన్య దర్శకత్వం వహించారు. త్వరలో 'మిస్టర్ రాము' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనటుడు జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ, మిస్టర్ రాము సినిమా ఆడియో ఫంక్షన్ కు వచ్చిన మీ అందరికీ థాంక్స్. ఆడియో రిలీజ్ ఈవెంట్ కి ఇంతమంది వచ్చారంటే మీరంతా సినిమాను తప్పకుండా సక్సెస్ చేస్తారని తెలుస్తోంది. డైరెక్టర్ అజయ్ కౌండిన్య నాకు బాగా పరిచయం. ఈ చిత్రంలో మంచి రోల్ చేసే అవకాశం ఇచ్చారు. మిస్టర్ రాము చిత్రంలో అజయ్ ఘోష్ ఇంపార్టెంట్ క్యారెక్టర్ లో నటించారు. ఈ సినిమాకు హృదయ్ ముగ్దల్ సూపర్ హిట్ మ్యూజిక్ అందించారు. చరణ్ కెమెరా పనితనం కూడా హైలైట్ అవుతుంది. మిస్టర్ రాము చిత్రాన్ని మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రొడ్యూసర్, హీరో బొంత రాము మాట్లాడుతూ, నాకు హీరోగా నటించాలని కల ఉండేది. దర్శకుడు అజయ్ కౌండిన్య నాకు ఈ సబ్జెక్ట్ చెప్పినప్పుడు కథ నచ్చి తప్పకుండా చేద్దామని ముందుకు వచ్చాను. ఈ చిత్రంలో ఆటో డ్రైవర్ రోల్ లో నటించాను. మిస్టర్ రాము తో పాటు నేను, డైరెక్టర్ అజయ్ కౌండిన్య కాంబినేషన్ లో మరో 9 చిత్రాలు చేయబోతున్నాం. మొత్తం మా కాంబినేషన్ లో 10 సినిమాలు రాబోతున్నాయి. మిస్టర్ రాము సినిమా రిలీజైన వెంటనే మా కొత్త సినిమాను ప్రకటిస్తాం..దర్శకుడు అజయ్ కౌండిన్య మాట్లాడుతూ, మిస్టర్ రాము సినిమాను మెసేజ్, ఎంటర్ టైన్ మెంట్ అంశాలు కలిపి రూపొందించాం. మా ప్రొడ్యూసర్ రాము ఈ చిత్రంలో హీరోగానూ నటించారు. ఆటో డ్రైవర్ క్యారెక్టర్ లో ఆయన నటన ఆకట్టుకుంటుంది. పుష్ప సినిమా విలన్ అజయ్ ఘోష్ మా మీద అభిమానంతో ఈ చిత్రంలో విలన్‌గా నటించారు. అలాగే జబర్దస్త్ అప్పారావు అడిగిన వెంటనే నటించేందుకు ఒప్పుకున్నారు. ఆస్పత్రిలో చిన్నపిల్లల కిడ్నాప్స్ నేపథ్యంగా ఈ చిత్రాన్ని రూపొందించాం. ఈ సినిమా రూపకల్పన సమయంలో హీరో, ప్రొడ్యూసర్ రాము దగ్గర నుంచి ఎంతో సపోర్ట్ లభించింది.

# ప్రెసిడెంట్ వీరశంకర్ మీదుగా ఘనంగా 1990'ఎస్ మూవీ ట్రైలర్



..డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ చేతుల మీదుగా ఘనంగా 1990'ఎస్ మూవీ ట్రైలర్, సాంగ్స్ లాంఛ్, సెప్టెంబర్‌లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న సినిమా.. అరుణ్ రాయదుర్గం, రాణివరదా హీరో హీరోయిన్లు గా నటిస్తున్న సినిమా "1990'ఎస్". ఈ చిత్రాన్ని మనసు మల్లిగే బ్యానర్ పై చంద్రశేఖర్.బి.ఎస్. నిర్మిస్తున్నారు. నందకుమార్. సి.ఎం. దర్శకత్వం వహిస్తున్నారు. 11990'ఎస్ సినిమా త్వరలో కన్నడ, తెలుగు, తమిళ, మలయాళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్, సాంగ్స్ లాంఛ్ ఈవెంట్ ను డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ చేతుల మీదుగా హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సినీ జర్నలిస్ట్ వినాయకరావు మాట్లాడుతూ 1990'ఎస్ సినిమా ట్రైలర్, సాంగ్స్ చాలా బాగున్నాయి. నూతన దర్శకుడైనా మూవీని బాగా రూపొందించాడు. కన్నడ నుంచి తెలుగులోకి వస్తున్న ఈ చిత్రానికి మన తెలుగు ఆడియెన్స్ ఆదరణ తప్పకుండా దక్కాలని కోరుకుంటున్నా. 1990'ఎస్ చిత్ర యూనిట్ కు నా బెస్ట్ విశెస్ చెబుతున్నా. అన్నారు.

ఈ మూవీ టీమ్ అందరికీ ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాని అన్నారు. డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ, ఈ రోజు నా బర్త్ డే అని తెలుసుకుని కేక్ కట్ చేయించి బర్త్ డే సెలబ్రేషన్స్ చేయడం హ్యాపీగా ఉంది. సినిమా మాత్రం మాస్ గా చేస్తూ చివరలో పొయెటిక్ టచ్ ఇవ్వడం ట్రైలర్‌లో ఆకట్టుకుంది.1990'ఎస్ టీమ్ డైరెక్టర్ నందు, హీరో వరుణ్, హీరోయిన్ రాణి వరదా, ప్రొడ్యూసర్ చంద్రశేఖర్,అందరికీ నా ఆల్ ది బెస్ట్ చెబుతున్నానని అన్నారు.పొడ్యూసర్ చంద్రశేఖర్ బి.ఎస్. మాట్లాడుతూ, సినిమా అంటే లెక్కలు వేసుకుని చేస్తారు. కానీ మేము 1990'ఎస్ చిత్రాన్ని లెక్కలు వేసుకుని చేయలేదు. ఒక ప్యాషన్ తో చేశాం. ప్యాషనేట్ టీమ్ ఈ సినిమాకు పనిచేసింది. నేను తెలుగువాడినే. కంటెంట్ ఉన్న మూవీస్ కు ఆదరణ దక్కుతున్న ట్రెండ్ చూస్తున్నాం. మేమూ 1990'ఎస్ చిత్రంలో అలాంటి మంచి కంటెంట్ తో వస్తున్నాం. మీ అందరి ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నామని అన్నారు. డైరెక్టర్ నందకుమార్ సి.ఎం. మాట్లాడుతూ మా మూవీ ట్రైలర్, సాంగ్స్ లాంఛ్ ఈవెంట్ కు వచ్చిన పెద్దలు అందరికీ ధన్యవాదములు.

సినిమా బాగుంటే తప్పకుండా తెలుగు ఆడియెన్స్ ఆదరిస్తారనే నమ్మకంతోనే 1990'ఎస్ చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తున్నాం. మీరు సపోర్ట్ చేస్తేనే కొత్త వాళ్లమైన మేము ఇండస్ట్రీలో నిలబడగలం. మా మూవీ ట్రైలర్, సాంగ్స్ మిమ్మల్ని ఆకట్టుకున్నాయని ఆశిస్తున్నామని అన్నారు. హీరో అరుణ్ రాయదుర్గం మాట్లాడుతూ, మా మూవీని సపోర్ట్ చేస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. 1990'ఎస్ సినిమా మిగతా వెర్షన్స్ కంటే తెలుగు బాగా వస్తుందని మా నమ్మకం. తెలుగులో మా మూవీ మిగతా అన్ని భాషల కంటే బాగా రీచ్ అవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.హీరోయిన్ రాణి వరదా మాట్లాడుతూ , 1990'ఎస్ సినిమాతో మీ ముందుకు వస్తున్నాం. తెలుగు ఆడియెన్స్ మా టీమ్ ను సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం.

# యాక్షన్ సీక్వెన్స్ తీయబోతున్న హాలీవుడ్ కొరియోగ్రాఫర్ జె.జె. పెర్రీ..



రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్' : ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 'టాక్సిక్' మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని హాలీవుడ్ స్థాయికి ధీటుగా తెరకెక్కిస్తున్నారు. అందుకే 'టాక్సిక్' టీం ఈ చిత్రంలోని యాక్షన్ సీక్వెన్స్ కోసం జాన్ విక్,ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్, షిఫ్ట్ వంటి హాలీవుడ్ చిత్రాలకు వర్క్ చేసిన టాప్ హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌నుజె.జె. పెర్రీని రంగంలోకి దించారు. హాలీవుడ్ టీంతో ఇప్పటి వరకు 'టాక్సిక్' లో అబ్బుర పరిచే యాక్షన్ సీక్వెన్స్‌లను జె.జె. పెర్రీ చిత్రీకరించారు. ఇప్పుడు జె.జె. పెర్రీ ఇండియన్ స్టంట్ టీంని తీసుకుని ముంబైలో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ షెడ్యూల్‌ని ప్లాన్ చేశారు. 45 రోజుల పాటు సాగే ఈ సుదీర్ఘమైన షెడ్యూల్‌లో కేవలం ఇండియన్ స్టంట్ టీం మాత్రమే పని చేయనుంది. ఇండియన్ స్టంట్ టీం టాలెంట్ చూసి అబ్బురపడిన జె.జె. పెర్రీ తన టీంను పక్కన పెట్టారట. ఇంత వరకు హాలీవుడ్ టీంతోనే జె.జె. పెర్రీ పని చేయగా.. ఇప్పుడు 'టాక్సిక్' కోసం ఇండియన్ స్టంట్ టీంను తీసుకున్నారు. ఈ మేరకు జె.జె. పెర్రీ మాట్లాడుతూ,ఈ ఇండియన్ స్టంట్ టీం వర్ల్డ్ క్లాస్‌గా ఉంది. అందుకే నేను వారితో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాను. మేము ప్రస్తుతం ఒక కీలక సన్నివేశాన్ని చిత్రీకరించబోతోన్నాం. ఈ షెడ్యూల్ కోసం నేను చాలా ఉత్సాహంగా ఎదురుచూశాను. ఇది ఒక సవాల్‌లాంటిది. నాకు ఇలాంటి ఛాలెంజ్‌లు అంటే చాలా ఇష్టం. ఈ టీంతో కలిసి షెడ్యూల్‌ను పూర్తి చేయనున్నాను.

# 'మాస్ జాతర' చిత్రం వాయిదా



కాస్త ఆలస్యమైనా అసలుసిసలైన మాస్ పండుగను థియేటర్లలో తీసుకొస్తామని నిర్మాతలు హామీ

మాస్ మహారాజా రవితేజ అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మాస్ జాతర' చిత్రం ఆగస్టు 27వ తేదీన థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది.ఇటీవల పరిశ్రమ వ్యాప్తంగా జరిగిన సమ్మెలు, కీలకమైన కంటెంట్ పూర్తి చేయడంలో ఊహించని జాప్యం కారణంగా.. సినిమాను అనుకున్న తేదీకి సకాలంలో సిద్ధం చేయలేకపోయామని నిర్మాతలు అధికారికంగా తెలిపారు. కంగారుగా సినిమాని విడుదల చేయడం కంటే.. కాస్త సమయం తీసుకొని అత్యుత్తమ చిత్రంగా మలిచి, ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు.మాస్ జాతర చిత్రాన్ని అసలైన పండుగ సినిమాగా తీర్చిదిద్దడానికి ప్రతి విభాగం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని నిర్మాతలు తెలిపారు. కొత్త విడుదల తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ, త్వరలోనే ప్రకటన వస్తుందని పేర్కొన్నారు. అభిమానులు నిరీక్షణకు బహుమానంగా త్వరలో ఆశ్చర్యకర కంటెంట్ రాబోతుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.



శ్రావణ భాద్రపద మాసాలు కురిపించిన వర్షంతో పుడమి తల్లి పలకరించి పురుడు పోసుకుంటుంది. అనేక వృక్ష జాతులు, పచ్చని ఆకులు పచ్చని చీర కట్టి ప్రకృతికి ప్రత్యేక సౌందర్యాన్ని సమకూర్చి అనేక లక్షల జీవరాశికి ఆహారం చేకూర్చే ఆషాఢ కాలం భాద్రపదం. ఔషధాలు అందించే చక్కని సమయం. వేదకాలం మొదలుకొని, ఆధునిక సమకాలీన సాహితీవేత్త వరకు భూగోళం మొదలు, ఖగోళం వరకు విస్తరించిన నిత్య స్ఫూర్తి మూర్తి వినాయకుడు. చంద్రమాన భాద్రపద నిజానికి సృష్టికి భాద్రపదం.

**తొండమునేక దంతమును తోరపు బొజ్జయు, వామహస్తమూన్ మెండగు మ్రోయు గజ్జలును మెల్లని చూపులు మంద హాసమున్ కొండొక గుజ్జు రూపమున కోరిన విద్యల కెల్లా ఒజ్జయై యుండెడి పార్వతీ తనయ ! ఓయి గణాధిపా!నీకు మ్రొక్కెదన్!**


ఇదంత తెలుగులో వినాయకుని సుగుణో పాసన. వినాయకుని కథ తెలియని వారు చాలా వరకు లేరనే చెప్పవచ్చు. కానీ కావలసింది కథ మాత్రమే కాకుండా అందులోని అంతర్గారం కూడా తెలిసి ఉండాలి. బ్రతుకంటే మంచి, చెడులు, కష్ట సుఖాలు,ఆనంద విచారాలు అన్నింటిని స్థిత ప్రజ్ఞతతో జీర్ణించుకొని

విధంగా మనం వినాయకుని స్వరూపాన్ని అనేక రకాలుగా చెప్పుకోవచ్చు. గణపతి ఆవిర్భావం, రూపురేఖ విలాసాల గురించి అనేక పురాణేతిహాసాలు అనేక విధాలుగా వర్ణించినప్పటికి సకల శాస్త్రాలు ఆయనని పరబ్రహ్మ స్వరూపుడిగా భవిష్యత్తు బ్రహ్మగాను పేర్కొన్నాయి. సామాన్యులకు మాత్రం గణపతి విఘ్ననాశకుడు. ఆయనను స్తుతిస్తే సర్వ విఘ్నాలు ఉపశమిస్తాయి. అంతేకాదు ఆయన భక్త సులభుడు కూడా. ఐంక మట్టిని తెచ్చి దానికి గణపతి రూపకల్పించి ప్రాణప్రతిష్ఠ చేసిన అనంతరం గరికతోటి రకరకాల ఆకులతో పూజించి, ఉండ్రాళ్ళను వండ్లను పానకం, వడపప్పు, కుడుములు నివేదించి అపరాధ క్షమాపణగా ఐదు గుంజిల్లు తీస్తే చాలు మన కోర్కెల స్నింటిని తీర్చే మహామూర్తి ఆ గణపతి. ఎవరు ఏ దేవతను ఆరాధించిన

# "శరణు శరణు గణాధిపతి"

ప్రతీకాత్మకంగా జీవించడమే సరైన జీవితం. వినాయకుని పుట్టుక చాలా చిత్రమైనది అనుకుంటే ఆకృతి అంతకన్నా విచిత్రమైంది. అయితేనేం ఎవరిని పూజించాలన్న ,ఈ కార్యం చేయాలన్న అగ్ర పూజ ఆయనదే. తల్లిదండ్రులను మించిన దైవం లేదని నిరూపించి విఘ్నాధిపత్యాన్ని చేజిక్కించుకున్న సూక్ష్మగ్రాహి గణేశ్వరుడు. తండ్రి లాగే ఈయన కూడా ఆయన ఆకారాన్ని కల్పించడం, పూజించడం ప్రసన్నన్న చేసుకోవడం ఎంతో సులువు .దోసెడు మట్టి లేదా చిటికెడు పసుపు ఉంటే చాలు ప్రశాంతంగా పూజించుకొని నిండుగా నైవేద్యం పెట్టేయవచ్చు. సర్వ విఘ్నాలను ఉపశమింపజేసి వరాల వర్షం కురిపించే మహా ఉదార స్వభావం ఆ గణనాధుడిది. విగ్నేశ్వరుని ఓంకార స్వరూపుడని పిలుస్తారు.ఓంకారుడు ప్రణవ స్వరూపి,మానస పుత్రుడు, లంబోధరుడు.ప్రణ్నవ అనగా ఓంకారం,ఇది పుట్టిన పిదపే ప్రపంచం జీవరాశులు ఉద్భవించాయి. అందుకే సృష్టికి శ్రీకారం ఓంకారం.అతని గజముఖము వక్రతుండము ప్రణవాన్ని స్మరింపజేస్తుంది. విగ్నేశ్వరుడు ,విజ్ఞానానికి ప్రతినిధి.వివేకానికి ప్రతీక. విగ్నేశ్వరునికి పెద్ద చెవులు,గొడ్డలి,చిన్ననోరు, అభయ హస్తం,నాలుగు చేతులు ,పెద్ద ఉదరం,పెద్ద తల,చిన్న కళ్ళు,సర్పంతో కూడి న యజ్ఞోపవీతం కలవు.మనిషి ఏ ఏ స్వభావాలు కలిగి ఎలా ఉండాలి,అన్న విషయమును విగ్నేశ్వరుని లో ఒక్కొక్క అంగము స్పష్టంగా తెలియ జేస్తుంది. విగ్నేశ్వరుడు,విజ్ఞానానికి ప్రతినిధి. వివేకానికి ప్రతీక.విగ్నేశ్వరునికి పెద్ద చెవులు,గొడ్డలి,చిన్ననోరు,





అభయ హస్తం,నాలుగు చేతులు ,పెద్ద ఉదరం,పెద్ద తల,చిన్న కళ్ళు,సర్పంతో కూడిన యజ్ఞో పవీతం కలవు.మనిషి ఏ ఏ స్వభావాలు కలిగి ఎలా ఉండాలి, అన్న విషయమును విగ్నేశ్వరుని లో ఒక్కొక్క అంగము స్పష్టంగా తెలియజేస్తుంది. నాలుగు చేతులు,పై రెండు చేతులతో పాశం, అంకుశం కింద ఎడమ చేతిలో ఉండ్రాళ్ల పాత్ర,కుడి చేతిలో అభయ ముద్ర ఉంటాయి. చెవులు అంత పెద్దగా ఉండడానికి కారణం వ్యాస భారతాన్ని చెవులతో ఆలకించి తనదంతము పీకి చకచకా వ్రాసిన ఘనత వినాయకుడికి దక్కినది.అందుకే ఏ విషయమైనా చెవులతో పెద్దగా వినాలని పెద్దలు పిల్లలకు చెబుతారు.వినాయకుడి పెద్ద బొజ్జ ప్రపంచంలో మనిషి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని వానిని స్వీకరించి, జీర్ణించుకోవాలని అన్నదానికి తార్కాణం. వినాయ కుని తొండం నేలమీద చిన్న సుధీని సైతం అందుకోగలదు. అలాగే మహా వృక్షాన్ని కూడా పెకిలించగలదు.అందుచేత మనిషిలోని సామర్థ్యాన్ని పెంపొం దించుకోవాలని సూచిస్తుంది వినాయకుని తొండం. మనిషి తనలోని ఇష్టాఇష్టాలను సర్దుకొని పోయి సంతోషంగా ఉండాలని తెలియజేస్తుంది వినాయకుని దంతం. ఎలుక పై విహారం అనేది అజ్ఞానం పై విజయ విహారం చేయడం అని అర్థం.ఈ

ముందుగా కొలిచెది మాత్రం గణపతినే. అందుకే ఆయనను తొలి దైవం అన్నారు. గణపతిని విఘ్నాలు తొలగి పోయేందుకు ఆరాధించడం వేధకాలం నుండి వస్తున్న సంప్రదాయం. సమస్త కార్యాలకు ప్రారంభంలో వినాయక పూజ చేసినట్లయితే ఫలం చేకూరుతుందని మన విశ్వాసం."విగతోనాయకః వినాయకః", అంటే నాయకుడు లేని సర్వ స్వతంత్రుడు, ప్రథమ ఘనాలకే కాదు మానవ శరీరంలో ములాధార స్థానానికి అధిపతి గణపతే. 21 సంఖ్య గణపతికి ఇష్టమైన సంఖ్య. "ఏకవింశతి" పాత్రములతో అనగా 21 పత్రములన్ని ఆయుర్వేద ఔషద గుణాలు కలిగి ఉండటం విశేషం. ఆ 21 పత్రాలు తులసీ పత్రం,విష్ణుక్రాంత పత్రం, దేవదారు పత్రం,బిల్వ పత్రం, దుర్వారాయుగ్మమ్,శమి పత్రం ,అశ్వత్థ పత్రం, అర్జున(మద్ది) పత్రం,అర్నా పత్రం, సింధువార పత్రం,మరువక పత్రం,బృహతి పత్రం, అపామార్గ పత్రం,కర వీర పత్రం,చుర పత్రం,బదరి పత్రం, దాడిమి పత్రం,జాజి పత్రం,గండంకి పత్రం,మాచి పత్రం,దుత్తురా (ఉమ్మెత్త) పత్రం. ఈ విధంగా పృధ్వి నుండి వచ్చిన అనేక ఔషధాలతో ఆరాధించి సకల రోగాలను నయం చెలుకోవ డానికే. ఈ విధంగా సంపూర్ణమైన జాగ్రతకు సంకేతం పాత్రులు. మేధాసంపత్తి కి చిహ్నం గజాణనుడు.నిశిత పరిశీలకుడు గణపతి. ఇలా అనేక రకాలుగా చెప్పుకోవచ్చు.వినాయక చతుర్థి రోజున చేరువునుండి తెచ్చిన మట్టితో వినాయకుని ప్రతిమను చేసి తిరిగి అక్కడే నిమజ్జనం చేయడం విశేషం. వీలైనంత వరకు మట్టితో చేసిన చిన్న విగ్రహాన్ని పూజించాలి. దేవుడిని మనసారా కొలవాలి, అంతేగాని ఆడంబరంగా కాదు.మట్టి విగ్రహాన్ని ఇంట్లోనే ఓ బకెట్ నీళ్లలో నిమజ్జనం చేసి కరిగాక చెట్టుకి పోయాలి కళా హృదయం ఉన్న వాళ్ళైతే చేతులతోనే చేసేస్తుంటారు. మనస్సుంటూ ఉండాలేగాని ,ఇలా ఎన్నో మార్గాలు ఉంటాయి. పద్ధతి ఏదైనా పండగను పర్యవరణానికి హాని లేకుండా జరువుకోవడమే ముఖ్యం.ఎన్నో ఆధునిక సంప్రదాయ విశేషాలు కల్గిన ఈ భాద్రపద శుద్ధ చతుర్ధి రోజున ఆ మహాగణపతిని ప్రతీ వారు తమకు నచ్చిన విధంగా బుద్ధి కుశలతతో, శ్రద్ధ,భక్తులను, విద్యా, వివేకాలను ప్రసాదిం చాల్సిందిగా వి నాయకుని వేడుకుంటే అన్ని శుభాలే ప్రసాదిస్తాడు ఆ భక్త సులభుడు.ఈ వినాయక చవితి రోజున ఆ భక్త సులబుని స్మరించు కుంటు...ఆ లంబోధరుని ఆశీస్సులు పొందుదాం.

**- టి.సంయుక్తాకృష్ణమూర్తి**

# ఆధునిక బోధనలో అభ్యాస దీపికలు

జీవశాస్త్రంలో ఏ పాఠ్యాంశాన్నైనా విద్యార్థుల కళ్లకు కట్టినట్టుగా వివరించడంలో ఆమె దిట్ట. అలాగే విద్యార్థుల్లో ఆసక్తి కలుగచేయడంలో ఆమెకు ఆమెయే సాటి. వారితో ప్రయోగాలు చేయిస్తారు. ఇందుకోసం సాంకేతికతను వినియోగిస్తారు. విద్యారుల్లో ఆసక్తి కలిగి పాఠ్యాంశాలలో లీనమయ్యేలా చేస్తారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా మారం పవిత్ర అనుసరిస్తున్న బోధనా పద్ధతులు విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు ఆమెకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చాయి. జాతీయ స్థాయిలో ఏటా ప్రతిష్ఠాత్మకంగా అందించే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి మారం పవిత్రను ఎంపిక చేసింది. దేశవ్యాప్తంగా 44 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఈ అవార్డు కోసం ఎంపిక చేశారు. శ్రీదేవి విశాఖ జిల్లా భీమిలిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీదేవి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. సెప్టెంబరు5న ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి ఈ అవార్డు స్వీకరిస్తారు.





నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన మారంగ పవిత్ర పదో తరగతి వరకు వేములపల్లి తడకమళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదివారు. ఇంటర్, డిగ్రీ మిర్యాలగూడలోని ప్రైవేట్ కళాశాలలో చదివారు. కాగా చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరికి చెందిన టీచర్ నాతాల మన్మథరెడ్డితో ఆమెకు వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో బిఇడి, డిఇడి పూర్తిచేసి 2008 డిఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. 2009లో మొదటగా ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం యూపిఎస్‌లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలిగా విధులు చేపట్టారు. 2012 నుంచి 2015 వరకు గోరెంట్ల జెడ్పిహెచ్‌లో, ఆ తర్వాత గడ్డిపల్లి జెడ్పిహెచ్ఎస్‌లో ప్రస్తుతం పెన్‌పహాడ్‌లో పనిచేస్తున్నారు. విద్యార్థులను శాస్త్రజులుగా చేయాలన్న ఆకాంక్షలే ఆమెలో సజీవ పాఠ్యబోధనా శక్తిని పెంపొందించాయి .తన ఉద్యోగ జీవితంలో కనీసం ఒకరిద్దరు విద్యార్థుల నైనా శాస్త్రవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థులు సిద్ధాంత పరంగా నేర్చుకున్న విషయాలు ప్రయోగపూర్వకంగా నిర్ధారణ చేసుకునే అవకాశం, పరిస్థితులను ఉపాధ్యాయులు కల్పించాలి. సైన్స్ అభ్యసనంలో ప్రయోగాత్మక అంశాలకు అధిక ప్రాధాన్యమిస్తే విద్యార్థులకు నేర్చుకోవడం సులువు అవుతుంది. జాతీయ స్థాయిలో సిఐఇటి, ఎన్‌సిఇఆర్‌టి, యూట్యూబ్ చానల్ ద్వారా 2020-21లో ఉపాధ్యాయు లకు ఉపయోగపడే ఐసిటి టూల్స్‌పై పవిత్ర అవగాహన తరగతులు అందించారు. 2019లో విద్యా విధానంపై జాతీయ స్థాయి సెమినార్‌లో 'సైన్స్ టీచింగ్ త్రూ హ్యాండ్స్' అనే అంశంపై ప్రసంగించారు. 2017 నుంచి ఇప్పటివరకు స్టేట్ ఇని డిగ్రీ ఆఫ్ టెక్నాలజీ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (ఎస్ఐఇటీ) ద్వారా జీవశాస్త్రంలో 14 డిజిటల్ పాఠాలను బోధించారు. తెలంగాణ పాఠ్యపుస్తకాల్లో 6, 7 తరగతులు, సామాన్య శాస్త్రం 8, 9, 10 తరగతుల జీవశాస్త్రం పాఠ్య పుస్తకాలలోని క్యూ ఆర్ కోడ్‌లలో కంటెంట్ తయారీకి ఎస్‌సిఇఆర్‌టి దీక్ష ఆధ్వర్యంలో 60 వీడియోలు, 16 క్వశ్చన్ సెట్‌లను తయారు చేశారు. వాటిని ఎస్‌సిఇఆర్‌టి క్యూ ఆర్ కోడ్ పబ్లిష్ చేశారు. ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థుల వర్క్ షీట్ల తయారీ, పదోతరగతి విద్యార్థుల పరీక్షలపై ఒత్తిడి తగ్గించడానికి ఎస్‌సిఇఆర్‌టి రూపొందించిన జీవశాస్త్ర అభ్యసన దీపికల్లో పాల్గొన్నారు. జీవశాస్త్ర శిక్షణ, అభ్యసన, ఫలితాలకు సంబంధించి 2016-19, 2020-21 సంవత్సరాల్లో రాష్ట్రస్థాయి సెమినార్లలో పాల్గొన్నారు. కోవిడ్ సమయంలో యూట్యూబ్ ఛానల్ ద్వారా 50 వీడియో లను రూపొందించి వాట్సాప్ ద్వారా విద్యార్థులకు అందించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ యూట్యూబ్ ఛానల్ ద్వారా పదో తరగతి విద్యార్థుల కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ, హోమ్ సైన్స్ పాఠాలు బోధించారు. 2019లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ టీచర్ అవార్డు, 2021లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు, టెక్ మహీం సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయ పోటీల్లో ట్రాన్స్ ఫార్మింగ్ అవార్డు, 2023లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా సారాబాయి టీచర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డును జమ్మూ కాశ్మీర్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రవిశంకర్ నుండి అందుకున్నారు. 2023'24లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు పొందారు. 2025 జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికయ్యారు.

### తెలుసుకోండి : జాతి సేవలో తరించండి' ! -జాతీయ ఉపాధ్యాయినిగా

శ్రీదేవి విశాఖ జిల్లా భీమిలిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని తిరుమల శ్రీదేవి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. 24 సంవత్సరాలుగా బోధనా వృత్తిలో ఉన్న ఆమె నాలుగేళ్లుగా ఇక్కడ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. 'కం టు లెర్న్ అండ్ గో టు సర్విస్ నేషన్' అనే విధానంతో ఆమె విద్యార్థుల పాఠ్యాంశా లను బోధిస్తున్నారు. ఆధునిక బోధన విధానంలో డిజిటల్ బోర్డు విని యోగంతోపాటు ఆయా పాఠ్యాంశా లను ప్రాక్టికల్‌గా వివరిస్తూ, వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులతో పలు అంశాలకు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల పాఠ్యాంశాలు బాగా అర్థమై విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తున్నారు. 2015లో 8వ తరగతి విద్యార్థుల వర్షం నీటితో భూగర్భ జలాలను ఎలా పెంచాలనే అంశంపై రూపొందించిన ప్రాజెక్టుకు జాతీయ స్థాయిలో ఐదో స్థానం లభించింది. అలాగే గూగుల్ ఫర్ విద్యాకేషన్‌లో ప్రత్యేక గుర్తింపు లభించింది. వినూత్న బోధన: ఫలితాల విశ్లేషణపై గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమెను గత ఏడాది రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపిక చేసింది. ఆమె బోధనా నేపధ్యమే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికకు దారితీసింది . ఈ అవార్డును సెప్టెంబరు 5వ తేదీ ఢిల్లీలో రాష్ట్రపతి ప్రదానం చేయనున్నారు. మారుతున్న విద్యావిధానాలు, సాంకేతిక పద్ధతులకు అనుగుణంగా విద్యార్థులకు బోధించడం, తద్వారా వారిలో మంచి ఆలోచనను రేకెత్తించడం వలన వారిలో ద్విగుణీకృతమైన సశాస్త్రీయ ప్రతిబను బయటకు తీయవచ్చు. ఇదే ప్రతి విద్యార్థిమంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా భవిష్యత్తులో మంచి ఫలితాలు పొందుతారని ఆమె నమ్మకం, ఆ నమ్మకంతోనే విద్యాబోధన చేస్తుండడంతో ఆమె ఉత్తమ ఉపాధ్యాయిని కాగలిగింది.







# నిమిషంలో మండపం అలంకరణ..



చిన్నా, పెద్దా మెచ్చే వినాయకచవితి పండగలో గణేశుడి ఆసనం.. అలంకరణది ప్రత్యేక స్థానం. ఇతరుల కంటే వైవిధ్యంగా మండపాన్ని తీర్చిదిద్దడానికి పోటీలు పడుతుంటారు. అయితే ఈ సారి మీకంత శ్రమ అక్కర్లేకుండా రెడీమేడ్‌గా దొరుకుతున్నాయివి. కోరుకున్నట్లు కస్టమైజ్ చేసే ఈ డెకార్ స్టాండులనీ, అలంకరణ సామగ్రిని అందిస్తున్నారు వెండార్లు. వీటితో క్షణాల్లో విఘ్నేశ్వరుడి కోసం వేదికను తీర్చిదిద్దొచ్చు. అంతేకాదు, తర్వాత వాటిని జాగ్రత్తగా వాడుకోవచ్చు. వాటినోసారి మీరూ చూసేయండి.











ఆరోగ్యానికి చాలా మంచిది.

**తాలికలు :**

**కావలసినవి :** గోధుమపిండి : 1/4 కప్పు, నీళ్లు: సరిపడినన్ని, యాలకులపొడి: చిటికెడు, బియ్యపిండి : ఒక కప్పు.

**తయారు చేసే విధానం :** గోధుమ పిండి, చపాతీ పిండిలా కలుపుకొని సేమియాలా సన్నగా పాలికలు తయారు చేసుకొని వెడల్పాటి పళ్లెంలో వేసుకొని ఆరనివ్వాలి. ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్లు పోసి తాలికలు ఉడికించాలి. తరువాత పొడిగా చేసిన బెల్లం వేసి మరికొంతసేపు ఉడికించి, తర్వాత బియ్యప్పిండి నీళ్లల్లో కలిపి మరిగే నీళ్లల్లో ఉండలు కట్టకుండా వేసుకోవాలి. కొద్దిగా ఉడికిన తరువాత యాలకుల పొడి వేయాలి. ఇష్టమైనవారు ఇందులో పాలు కూడా పోసుకోవచ్చు.



## తీపిఉండ్రాళ్లు...

**కావలిసినవి :** బియ్యప్పిండి: 1 కప్పు, నెయ్యి: కొద్దిగా ఉప్పు, చిటికెడు నీళ్లు : 1 కప్పు. ఉండ్రాళ్లలో నింపడానికి... పచ్చికొబ్బరి కోరు: 1 కప్పు కొబ్బరి పొడి: 1/2 కప్పు, వేయించిన గసాలు, కొద్దిగా యాలకుల పొడి: 1/2 స్పూను.

**తయారు చేసే విధానం :** కొబ్బరి, బెల్లం, యాలకుల పొడి, గసాలు కలిపి ఒక పాన్‌లో వేడి చేయ్యాలి. ఈ మిశ్రమం కాస్త ఉండకట్టే మాదిరి అయ్యేవరకు ఉంచి దించాలి. ఒక గిన్నెల్లో నీళ్లు తీసుకుని వేడి చెయ్యాలి. కప్పు నెయ్యివేసి మరిగిన తరవాత బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. తక్కువ మంట పైన పిండిని ఉడికించి గట్టిపడిన తరువాత దీన్ని ఒక వెడల్పాటి పళ్లెంలోకి తీసుకుని చల్లార్చాలి. పిండిని నెయ్యి రాసుకున్న చేత్తో కలిపి చిన్న ఉండను తీసుకుని బాల్‌లాగా తయారుచేసి అందులో కొబ్బరి పాకాన్నికొద్దిగా ఉంచి మూసివేసి గుండ్రంగా ఉండ్రాళ్లలా చుట్టాలి. వీటిని వేడిగా/చల్లారాక నేతితో కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

# వినాయక ప్రసాదాలు

## కుడుములు

**కావలసిన పదార్థాలు :** నానబెట్టిన మినపప్పు:1 కప్పు ఇడ్లీరవ్వ: 2 కప్పులు, తగినంత పనస అకులు : కొన్ని

**తయారు చేసే విధానం :** మినపప్పును ఇడ్లీ పిండిలా తయారు చేసుకోవాలి. పనస ఆకులనుపై పిండిని కొద్ది వేసి ఆకులతో సహా ఆవిరి మీద ఉడికించాలి. ఈ కుడుములను కొబ్బరిచట్నీ లేదా నువ్వుల చట్నీతో తినవచ్చు. పనస ఆకులతో ఉడికించిన ఈ కుడుములు




## పెంకులూ ప్రయోజనమే!

ఆరోగ్యమని కోడిగుడ్లను తింటాం... వాటి పెంకుల్ని మాత్రం వ్యర్థాలుగా భావించి పారేస్తాం.. కానీ, వీటితో బోలెడు ఉపయోగాలున్నాయి. అవేంటంటారా? కోడిగుడ్డు పెంకుల్ని మట్టిలో కలిపితే.. దానికి తగిన కాల్షియం చేకూరి సారవంతమవుతుంది. అలానే ఈ గుల్లల్ని నారు పోయడానికి ఉపయోగించొచ్చు. మొలక దాన్ని నేరుగా మట్టిలో పెట్టేస్తే అందులో అక్కడ కలిసి పోతుంది. మొక్క ఆరోగ్యంగానూ ఎదుగుతుంది. అంతేకాదు, ఈ పెంకుల్ని మెత్తగా నూరి మట్టిలో వేస్తే నత్తలు, ఆకుతొలుచు పురుగులను నివారించ వచ్చు. గుడ్డు పెంకులను... పొడి చేసి సబ్బు లేదా బేకింగ్ సోడాతో కలిపి లోహపు పాత్రలు, మట్టి కుండల్ని రుద్దితే గీతలు పడకుండా త్వరగా శుభ్రపడతాయి. ఈ మిశ్రమం తో బాత్రూమ్ టైల్స్‌ని కూడా సులువుగా క్లీన్ చేయొచ్చు. అంతేకాదు. అప్పుడప్పుడూ సింక్ గొట్టాలు మూసుకుపోతుంటాయి. ఇలాంటప్పుడు వీటిని పొడిచేసి వేస్తే నీళ్లు సాఫీగా వెళ్తాయి. చేతులకు దుస్తులు మరకలు అంటినప్పుడు ఓ పట్టాన వదలవు. ఇలాంటప్పుడు సబ్బులో కాస్త గుడ్డు పెంకుల పొడిని కలిపి రుద్దితే సరి... వదిలిపోతాయి.



# ఆరోగ్యకరమైన హద్దులు పెట్టుకోండి

నాయకత్వ స్థానాల్లో ఉన్న చాలామంది మహిళలు ఈ లైకబిలిటీ అనే ఉచ్చులో పడుతుంటారు. అందరిలో మంచివాళ్లుగా పేరొందాలనుకునే తాపత్రయమే ఇది. అయితే, నాయకత్వం అంటే అదొక్కటే కాదు కదా! అవసరమైనప్పుడు కచ్చితత్వంతోనూ, డిమాండింగ్‌గానూ ఉండాలి. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. కచ్చితత్వంతో ఉండడానికీ, అందరూ ఇష్టపడేలా ఉండడానికీ మధ్య సన్నని వ్యత్యాసం ఉంటుంది. మహిళా నాయకురాలిగా ఈ రెండింటినీ సమన్వయం చేసుకోవడం సవాలే. ఎందుకంటే ఎక్కడ మన గురించి చెడుగా అనుకుంటారో అనే భయం. దాంతో బృంద సభ్యులే ఇలా ఇబ్బందికర కామెంట్లు చేస్తున్నా ఏమీ అనలేక పోతారు. ముందు మీరు ఎలాంటి సంశయాలు లేకుండా వాళ్లతో నేరుగా మాట్లాడండి. టీమ్ సభ్యులు ఎలా ప్రవర్తించాలనే విషయాన్ని వాళ్లకు అంమయ్యేలా చెప్పండి. మీ మధ్య ఆరోగ్యకరమైన హద్దులూ పెట్టుకోండి. వాటిని వాళ్లు దాటకుండా చూడండి. అప్పుడే మీరు పనిచేయగలుగుతారు. వాళ్లతోనూ పనిచేయించ గలుగుతారు. ఎన్ని చెప్పినా వాటిని పాటించని వాళ్లూ ఉంటారు. అటువంటి వాళ్లను ఎలా డీల్ చేయాలన్నదీ ముందే ఆలోచించు కోవాలి. దానివల్ల ఇలాంటివి మరెప్పుడైనా ఎదురైతే తేలిగ్గా ఎదుర్కో గలుగు తారు. దాన్ని చూసైనా మిగతా వారు జాగ్రత్తగా, హుందాగా మసలుకుంటారు.





# సింక్‌ఫీల్డ్ కప్‌లో గుకేష్ ఓటమి

## ఫిరోజ్జాను ఓడించి ఆధిక్యంలో ప్రజ్ఞా

**న్యూఢిల్లీ:** సింక్‌ఫీల్డ్ కప్-2025లో ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ వెస్లీ సో చేతిలో ఓడిపోయాడు. మరో టోర్నీలో ఫిరోజ్జాను ఓడించి ప్రజ్ఞానంద ఆధిక్యంలో ఉన్నాడు. సింక్‌ఫీల్డ్ కప్‌లో భాగంగా మంగళవారం జరిగిన టోర్నీలో గుకేష్ రూయ్ లోపెజ్‌లో అమెరికన్ చేతిలో పరాభవం చెందాడు. గుకేష్ బ్లాక్ పావులతో ఆడి వెస్లీ సో చేతిలో సంచలన ఓటమితో టోర్నమెంట్‌లో అతని కష్టాలు మరింత పెరిగాయి. మ్యాచ్‌లో 39 ఎత్తుగడల తర్వాత చివరికి రాజీనామా చేశాడు. గుకేష్ ఇప్పుడు ఏడు రౌండ్లలో కేవలం 3 పాయింట్లతో స్టాండింగ్స్‌లో ఎనిమిదో స్థానంలో ఉన్నాడు. అతను టోర్నమెంట్‌లో 4 డ్రాలు, ఒక విజయం, 2 ఓటములతో ఉన్నాడు. ఇక మరో మ్యాచ్‌లో భారత ఆటగాడు ప్రజ్ఞానంద రమేష్‌బాబు అలిరేజా ఫిరోజ్జాను ఓడించాడు. ఏడో రౌండ్‌లో ఫ్రెంచ్ గ్రాండ్‌మాస్టర్‌పై, నల్లటి పావులతో ఆడుతున్న ప్రజ్ఞానంద సిసిలియన్ రక్షణను ఉపయోగించాడు. ప్రజ్ఞానంద ఓపెనింగ్ నుంచే కొంచెం మెరుగైన స్థానాన్ని పొందాడు. తదుపరి 19వ ఎత్తుగడతో డిఫైల్‌పై ఫిరోజ్జా నుండి అకాల పాన్ పుష్ అవకాశాన్ని 20 ఏళ్ల ప్రజ్ఞానంద అందిపుచ్చుకున్నాడు. చివరకు 12 ఎత్తుగడల తర్వాత ఫిరోజ్జా రాజీనామా చేయవలసి వచ్చింది. ఈ విజయంతో 2025 సింక్‌ఫీల్డ్ కప్‌లో అజేయంగా నిలిచిన ప్రజ్ఞా 7 పాయింట్లలో 4.5 పాయింట్లు సాధించాడు. రెండు రౌండ్ల ఆట మిగిలి ఉండగా, అతను ఇప్పుడు ఫాబియానో కరువానాతో కలిసి సంయుక్తంగా ఆధిక్యంలో ఉన్నాడు.

# కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లు.. కోయెల్ వరల్డ్ రికార్డ్



**న్యూఢిల్లీ:** కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో కోయెల్ బార్ యూత్ వరల్డ్ రికార్డ్ సృష్టించింది. అహ్మదాబాద్‌లో మంగళవారం జరిగిన యూత్ ఈవెంట్‌లో పోటీ పడుతున్న కోయెల్ మొత్తం 192 కిలోల బరువును ఎత్తి ప్రపంచ రికార్డు సృష్టించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. మహిళల 53 కిలోల యువతకు ప్రపంచ ప్రమాణం 188 కిలోలు కాగా,ఈ మార్కును కోయెల్ సులభంగా అధిగమించింది. కోయెల్ క్లీన్ అండ్ జెర్క్‌లో 107 కిలోలు విజయవంతంగా ఎత్తి ప్రపంచ రికార్డును కూడా సృష్టించాడు. దీనికి ప్రపంచ ప్రమాణం 105 కిలోలుగా నిర్ణయించబడింది.




# టి20 క్రికెట్ కెరీర్‌లో నో సెంచరీ

## పరుగుల్లో మాత్రం హీరోస్.. టాప్ 5లో ధోనీ, గంభీర్

**న్యూఢిల్లీ:** టీ20 క్రికెట్ 2003 లో ప్రారంభమై తక్కువ సమయంలోనే ప్రజాదరణ పొందింది. ప్రస్తుతం, ఈ లీగ్‌లు ప్రపంచవ్యాప్తంగా ఆడుతున్నారు. ఒక ఆటగాడు అనేక లీగ్‌లలో ఆడవచ్చు. అందుకే వారికి పరుగులు సాధించడానికి మరియు వికెట్లు తీయడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. అయినప్పటికీ, టీ20 లో చాలా మంది గొప్ప ఆటగాళ్ళు తమ మొత్తం కెరీర్‌లో సెంచరీ మాత్రం సాధించలేకపోయారు. అలాంటి టాప్ 5 మంది గొప్ప ఆటగాళ్లలో భారత్ నుండి ఎంఎస్ ధోనీ, గౌతమ్ గంభీర్ ఉన్నారు. పాకిస్తాన్ స్టార్ ఆల్ రౌండర్ షోయబ్ మాలిక్ టీ20 క్రికెట్‌లో గొప్ప ఆటగాళ్లలో ఒకరిగా పరిగణించబడ్డాడు. అతను 557 మ్యాచ్‌ల్లో దాదాపు 36 సగటుతో 13571 పరుగులు చేశాడు. ఇందులో 83 అర్ధ సెంచరీలు ఉన్నాయి కానీ అతను ఒక్క సెంచరీ కూడా చేయలేకపోయాడు. అతని అతిపెద్ద ఇన్నింగ్స్ 95 పరుగులు. ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ విధ్వంసక బ్యాటింగ్‌కు పేరుగాంచాడు. వన్డే మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డును అతను కలిగి ఉన్నాడు. అయినప్పటికీ, మోర్గాన్ టీ20లో సెంచరీ చేయలేకపోయాడు. అతను 371 మ్యాచ్‌ల్లో 7780 పరుగులు చేశాడు. ఇక భారత జట్టు మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ మహేంద్ర సింగ్ ధోని కూడా టీ20లో సెంచరీ చేయలేకపోయాడు. 405 మ్యాచ్‌లు ఆడిన ధోని దాదాపు 38 సగటుతో 7628 పరుగులు చేశాడు. ధోని అతిపెద్ద ఇన్నింగ్స్ 84 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.



శ్రీలంక దిగ్గజ బ్యాట్స్‌మన్ కుమార్ సంగక్కర కూడా టీ20 క్రికెట్‌లో సెంచరీ చేయలేకపోయాడు. 2004 మరియు 2020 మధ్య ఈ ఫార్మాట్‌లో అతను 267 మ్యాచ్‌లు ఆడాడు. 43 అర్ధ సెంచరీలతో 6937 పరుగులు చేశాడు. అతని అత్యధిక స్కోరు 94 పరుగులు. చివరిగా ప్రస్తుత టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తన కెరీర్‌లో ఎప్పుడూ టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. అతను తన టీ20 కెరీర్‌లో 251 మ్యాచ్‌లు ఆడి 6402 పరుగులు చేశాడు. అతను 53 హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్‌లు చేశాడు కానీ ఒక్క మూడంకెల స్కోరు కూడా చేరుకోలేకపోయాడు.



# యూఎస్ ఓపెన్‌లో.. అల్కరాజ్ శుభారంభం..


**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో రెండో సీడ్, స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ శుభారంభం చేశాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో అల్కరాజ్ 6-4, 7-5, 6-4 తేడాతో అమెరికా ప్లేయర్ రేల్లీ ఒపెల్కాను ఓడించి రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. రెండు గంటల ఐదు నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 14 ఏస్‌లు కొట్టడంతో పాటు 6 డబుల్ ఫాల్ట్స్ చేశాడు. 32 అనవసర తప్పిదాలు చేసినప్పటికీ తను అనుభవాన్ని ఉపయోగించి అల్కరాజ్ విజయం సాధించాడు. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో అల్కరాజ్.. ఇటాలియన్ టెన్నిస్ ప్లేయర్ మట్టియా బెల్లుసితో తలపడనున్నాడు. ఇతర మ్యాచ్‌ల్లో బ్రిటన్‌కు చెందిన ఐదో సీడ్ జాక్ డ్రేపర్ 6-4, 7-5, 6-7(7), 6-2తో అర్జెంటీనా క్వాలిఫైయర్ ఫెడెరికో అగస్టిన్ గోమెజ్‌పై విజయం సాధించాడు. నార్వేకు చెందిన 12వ సీడ్ కాస్పర్ రూడ్ 6-1, 6-2, 7-6(5) తేడాతో ఆస్ట్రియాకు చెందిన సెబాస్టియన్ ఆఫ్నర్‌ను ఓడించాడు. ఇక మహిళ సింగిల్స్‌లో సంచలన ఫలితం నమోదైంది. స్టార్ ప్లేయర్ వీనస్ విలియమ్స్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన కరోలినా ముచోవా చేతిలో 6-3, 2-6, 6-1 తేడాతో ఓటమిపాలైంది. కజకిస్తాన్‌కు చెందిన తొమ్మిదో సీడ్ ఎలెనా రిబాకినా 6-3, 6-0 తేడాతో అమెరికా ప్లేయర్ జులియెటా పరేజాను ఓడించి రెండో రౌండ్‌లోకి సులువుగా ప్రవేశించింది. రెండుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ బార్బోరా క్రెజిసికోవా 6-3, 6-2 తేడాతో కెనడియన్ ఓపెన్ విజేత విక్టోరియా ఎంబోకోను ఓడించింది.

# గ్లోబల్ ఇవి గేమ్‌లోకి భారత్ ఎంట్రీ

## మోడీ చేతుల మీదుగా మారుతీ సుజుకీ ఇవి ప్రారంభం

వాణిజ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు26:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం గుజరాత్‌లోని హన్సల్‌పూర్‌లో రెండు కీలక ప్రాజెక్టులకు అంకురార్పణ చేశారు. మారుతీ సుజుకీ మోటార్ ప్లాంట్‌లో మొట్టమొదటి గ్లోబల్ స్ట్రాటజిక్ బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం (బిఈవి) ఇ-విటారాతో పాటు కొత్త హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్ ఉత్పత్తి చేసే ప్లాంటును ప్రధాని జెండా ఊపి ఆరంభించారు. ఇవిటారా భారతదేశంలో పూర్తి స్థాయిలో తయారుచేసిన తొలి ఎలక్ట్రిక్ కారు.100 కంటే ఎక్కువ దేశాలకు రవాణా చేయాలనే లక్ష్యంతో ఈ ప్లాంట్ మొదలైంది. క్లీన్ ఎనర్జీ తయారీ, గ్రీన్ మొబిలిటీకి ప్రపంచ కేంద్రంగా మారాలనే భారతదేశం ఆశయంలో ఇదొక కీలక ముందడుగు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనో కూడా హాజరయ్యారు.




అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో సుజుకీ మోటార్ ప్లాంట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుజుకీ తయారుచేసిన మొట్టమొదటి బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనం అయిన(బిఈవి) అయిన ఇ-విటారాజును ప్రారంభించారు. భారతదేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ జనవరి 2025లో జరిగిన ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ఇవిటారాను ప్రదర్శించింది. పూర్తి స్థాయిలో ఇండియాలో తయారైన ఈ ఈవీ కారును జపాన్, యూరోపియన్ మార్కెట్లతో సహా 100 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతి చేసే దిశగా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఎలక్ట్రిక్ వాహనాల ఎగుమతి ప్రారంభంతో పాటు డెన్సో, తోషిబా, సుజుకీల జాయింట్ వెంచర్ అయిన టిడిఎస్ లిథియం-అయాన్ బ్యాటరీ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని ప్రధాని మోదీ ఆరంభించారు. ఇందువల్ల 80 శాతం హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్ భాగాలు స్వదేశంలోనే ఉత్పత్తి అవుతాయి. ఇది దేశంలో నిజు బ్యాటరీ ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతుంది. తద్వారా భారత్ దిగుమతి కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. మారుతీ సుజుకీ తన తొలి ఎలక్ట్రిక్ కారును 2025 జనవరిలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ కారు రెండు బ్యాటరీ వేరియంట్లలో లభ్యం అవుతుంది. 49 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీ 144 హెచ్‌పి శక్తిని,189 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. అలాగే 61 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీ 174బిహెచ్‌పి శక్తిని, 189 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ భారీ బ్యాటరీ వేరియంట్ సుమారు 500 కి.మీ. పైగా రేంజ్ కలిగి ఉందని కంపెనీ వెల్లడించింది. మారుతీ సుజుకీ ఇ-విటారా ఉత్పత్తికి రూ. 2,100 కోట్లు ఖర్చు చేసింది. ఈ కారును 100 దేశాలకు ఎగుమతి చేయడం ద్వారా భారతదేశాన్ని గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని సుజుకీ మోటార్ కార్పొరేషన్ అధ్యక్షుడు తోషిహిరో సుజుకీ గతంలో పేర్కొన్నారు.

ఈవీ వినియోగాన్ని మెరుగుపరిచే దిశగా, మారుతీ సుజుకీ మొదటి దశలో 100 నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనుంది. అదేవిధంగా, ఈ కార్లు కొనుగోలు చేసే వినియోగదారులకు స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టాలేషన్ సపోర్ట్ కూడా అందించనున్నారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు ఛార్జింగ్ స్టేషన్ ఉండేలా మారుతీ సుజుకీ ప్రణాళికలు సిద్ధం చేసింది

# ట్రంప్ టారిఫ్ ఆందోళనలు.. భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు26:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. భారత్ ఎగుమతి చేసే వస్తువులపై అమెరికా అదనపు సుంకాలు బుధవారం నుంచి అమలు కానున్నాయి. ఇప్పటికే 25శాతం సుంకాలు అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అదనంగా 25శాతం సుంకాలు విధించగా.. బుధవారం (ఆగస్టు 27 నుంచి ) 50శాతానికి చేరనున్నాయి. ఈ క్రమంలో సుంకాల ఆందోళనల నేపథ్యంలో మార్కెట్లు ఒక శాతానికిపైగా పడిపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,377.39 వద్ద నష్టాల్లో మొదలైంది. సుంకాల ఆందోళన నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇంట్రాడేలో 81,450.28 పాయింట్ల గరిష్టాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,685.98 పాయింట్లకు పడిపోయింది. చివరకు 849.37 పాయింట్ల నష్టంతో 80,786.54 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 255.70 పాయింట్లు తగ్గి 24,712.05 వద్ద స్థిరపడింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి 13 పైసలు తగ్గి 87.69 వద్ద ముగిసింది. మార్కెట్లు దాదాపు 1,167 షేర్లు లాభపడగా.. 2,751 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్ నష్టపోగా.. ఐషర్ మోటార్స్, హెచ్‌యూఎల్, మారుతి సుజుకి, నెస్లే ఇండియా, ఐటీసీ లాభాల్లో ముగిశాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్నిరంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ, టెలికాం ఒకటి నుంచి రెండుశాతం వరకు తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.3శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.7 శాతం తగ్గాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.